PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 56 | విజయవాడ, శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 | 8+8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 26 September 2025 | Rs

ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక కేసుల్లో రాజకీయ జోక్యం వద్దు

- జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి
- కెవిపిఎస్ డిమాండ్

3

టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్

- కరుణ్ నాయర్‌పై వేటు..
- పడిక్కల్‌కు చోటు
- వెస్టిండీస్‌తో సిరీస్‌కు జట్టు ప్రకటన

8

ప్రతి ఏటా డిఎస్‌సి

నియామక పత్రాల అందజేతలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ఉపాధ్యాయ నియామకాలకు ఎంపికైన అభ్యర్థులకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి లోకేష్. వీరితో పాటు వేదికపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రప్రభుత్వం అత్యంత పారదర్శకంగా మెగా డిఎస్‌సి నియామకాన్ని పూర్తి చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అవినీతి లేకుండా 150 రోజుల్లో ఈ ప్రక్రియను సమర్థవంతంగా చేశామన్నారు. మెగా డిఎస్సి-2025 ద్వారా ఎంపికైన 15,941 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను సచివాలయ ప్రాంగణంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది డిఎస్సిలో అర్హత సాధించని వారంతా శిక్షణ తీసుకోవాలని సూచించారు. ఇకపై ప్రతి ఏటా డిఎస్సి నిర్వహిస్తామని, ప్రత్యేకంగా అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు సూచించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలి సంతకం డిఎస్‌సి ఫైల్‌పైనే పెట్టానని చెప్పారు. ఎన్నికల్లో బాబు ష్యూరిటీ జాబ్ గ్యారెంటీ అని చెప్పి ఇప్పుడు నిజం చేశామని, మెగా డిఎస్‌సిని సూపర్ హిట్ చేశామన్నారు. 15 ఏళ్లల్లో 14 సార్లు డిఎస్‌సిని నిర్వహించి 1,96,619 మందికి ఉద్యోగాలిచ్చామన్నారు. తొలిసారిగా ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి విద్యరంగంపైనే తాను ఎక్కువ శ్రద్ధ పెట్టానని చెప్పారు. ఇతర శాఖలను నిర్లక్ష్యం చేసినా విద్యాశాఖను మాత్రం ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదన్నారు. విద్యారంగంలో సంస్కరణలు తెస్తున్నామన్నారు. ఉపాధ్యాయులంతా బాధ్యతగా పనిచేయాలని, మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేలా అందరూ కలిసి పనిచేయాలని కోరారు. తాను నిత్య విద్యార్థిని అని, కొత్త విషయాలు నేర్చుకుంటానని తెలిపారు. ప్రాథమిక విద్య బాగుంటేనే ఉన్నత చదువులు అద్భుతంగా ఉంటాయని, తద్వారా రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుందన్నారు. సూపర్ సిక్స్‌తో ఒక పక్క సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, మరోపక్క ఉద్యోగాలు ఇస్తున్నామని, మరోపక్క ప్రధాన మంత్రి సూపర్ జిఎస్టి తెచ్చి ధరలు తగ్గించారని తెలిపారు. వీటి ద్వారా ప్రజలు దసరా, దీపావళి పండుగలను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. రాష్ట్రంలో చేతకాని పక్షం ఉందని, మంచి చేయదని, మంచి జరుగుతుంటే ఓర్వలేదని విమర్శించారు. డిఎస్‌సిని అడ్డుకునేందుకు 106 కేసులు వేసినా ఇబ్బందులు అధిగమించామని తెలిపారు. రాజకీయాల కోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారని అన్నారు. అంతకుముందు అభ్యర్థులతో చంద్రబాబు ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పాల్గొన్నారు.

దేశానికే దిక్సూచిగా విద్యావ్యవస్థ: మంత్రి లోకేష్

సమిష్టి కృషితో ప్రభుత్వ విద్యావ్యవస్థను దేశానికే దిక్సూచిగా మారుద్దామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. ఎపి మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం అంతా కలిసికట్టుగా కృషిచేద్దామన్నారు. ప్రతిపక్షంలో తాను చేపట్టిన యువగళం పాదయాత్ర నుంచి మెగా డిఎస్‌సి ఆలోచన పుట్టిందన్నారు. ఈ డిఎస్సి నిర్వహణలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ విజయరామరాజు, సమగ్ర డైరెక్టర్ బి శ్రీనివాసరావు, ఓఎస్డి ఆకుల వెంకట రమణ కీలక పాత్ర పోషించారని అభినందించారు. ప్రతి ఏటా డిఎస్‌సి నిర్వహిస్తామని చెప్పిన లోకేష్ వచ్చే నవంబర్‌లో టెట్ నిర్వహిస్తామని వెల్లడించారు. నూతన ఉపాధ్యాయులంతా పట్టుదల, కమిట్‌మెంట్‌తో పనిచేసి విద్యావ్యవస్థలో మార్పు తీసుకురావాలని కోరారు. ఈ వ్యవస్థలో మార్పు తెస్తానని ఈ శాఖను కోరి మరీ తీసుకున్నానని చెప్పారు. తన తండ్రి చంద్రబాబు జీవిత గురువు అని అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ ప్రపంచలో అత్యుత్తమ స్థానం గురువులదే అని చెప్పారు.

భిన్నంగా వేదిక ఏర్పాటు

డిఎస్‌సి నియామక పత్రాల అందించే కార్యక్రమం వేదికను రాష్ట్రప్రభుత్వం భిన్నంగా ఏర్పాటు చేసింది.

ప్రతిసారి వేదిక, వేదిక ముందు ప్రజలు ఉండే విధంగా ఏర్పాటు చేస్తోంది. అయితే ఈ సారి వేదికను ప్రజల మధ్యలో ఏర్పాటు చేసి నాలుగు వైపుల ర్యాంపులను ఏర్పాటు చేసింది. అభ్యర్థులకు జిల్లాల వారీగా గ్యాలరీలు ఏర్పాటు చేసి అక్కడ కూర్చొబెట్టారు. సభ వేదికపైకి చేరుకున్న చంద్రబాబు, లోకేష్, మాధవ్ నాలుగు వైపుల ఉన్న ర్యాంపులపై నడుచుకుంటూ అభ్యర్థులకు అభివాదం చేశారు. వేదికపై కేవలం చంద్రబాబు నాయుడు, లోకేష్, మాధవ్ మాత్రమే ఆశీనులయ్యారు.

'బ్యాంకు' సంస్కరణలతో

విద్యారంగం అధోగతి

బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలి

- యుటిఎఫ్ రణభేరి సభలో నేతలు
- అక్టోబర్ 11 నుండి దశలవారీ ఉద్యమం

ప్రజాశక్తి- గుంటూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తోన్న ప్రపంచ బ్యాంకు సంస్కరణల వల్ల పాఠశాల విద్య అధోగతి పాలవుతోందని పలువురు వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడం తగదన్నారు. విద్యారంగం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించకుంటే ఉద్యమానికి సిద్ధమని హెచ్చరించారు.

అక్టోబర్ 11 నుండి దశల వారీ ఆందోళనలకు కార్యాచరణ ప్రకటించారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో పది లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని, టిడిపి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలోనే 3.5 లక్షల మంది ప్రైవేటుకు వెళ్లారని వివరించారు. ఈ నెల 15 నుండి 19 వరకూ రాష్ట్ర వ్యాప్తంగా యుటిఎఫ్ నిర్వహించిన ఐదు రణభేరి జాతాల ముగింపు బహిరంగ సభ గురువారం గుంటూరులోని వెంకటేశ్వరా విజ్ఞాన మందిరం ప్రాంగణంలో నిర్వహించారు. 26 జిల్లాల నుండి వేలాది మంది ఉపాధ్యాయులు తరలివచ్చారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సభను పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి.గోపిమూర్తి, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు డోలు వాయించి ప్రారంభించారు.

ఇక పోరాటం : ఎమ్మెల్సీ గోపిమూర్తి

ఎమ్మెల్సీ గోపిమూర్తి మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ సమస్యలపై ఉద్యమిస్తోన్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మరోవైపు అసెంబ్లీలో ప్రభుత్వ ఆస్తులను కారుచౌకగా కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తోందని విమర్శించారు. ప్రాణత్యాగాలతో సాధించుకున్న ఎనిమిది గంటల పనివిధానాన్ని తుంగలో తొక్కి 13 గంటలకు పెంచుతూ బిల్లును టిడిపి కూటమి ప్రభుత్వం ఆమోదించిందన్నారు. మండలిలో వైసిపి ఈ బిల్లును అడ్డుకునే అవకాశం ఉన్నా, వాకౌట్ చేసిందని విమర్శించారు. 15 నెలల టిడిపి కూటమి పాలనలో ఉద్యోగుల సమస్యలపై నాయకులు ప్రాతినిధ్యం చేసిచేసి విసిగెత్తిపోయారని, ఇక

మిగతా 7లో

ఆయుధ డిపోకు

భూసేకరణ ఆపాలి

- ప్రజలు వ్యతిరేకిస్తున్నా ముందుకే వెళ్తామనడం సరికాదు
- ప్రజాసంఘాల నాయకులపై పీడీ యాక్ట్ పెడితే ప్రజలు చూస్తూ ఊరుకోరు
- రాజకీయ ఒత్తిళ్లకు లొంగుతున్న కలెక్టర్ : వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి- ఏలూరు ప్రతినిధి, అర్బన్

ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తోన్నందున నేవీ ఆయుధ డిపో పేరుతో తలపెట్టిన భూ సేకరణ వెంటనే నిలిపివేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం ఏలూరు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశాలు భూసేకరణ నిర్ణయాలు తీసుకునేందుకు అన్నట్లు తయారయ్యాయన్నారు. పరిశ్రమల కోసం 6,600 ఎకరాలు ఇచ్చినా ఇప్పటికీ ఒక్కరికి కూడా ఉపాధి కల్పించడం లేదంటూ అసెంబ్లీలో పరిశ్రమల శాఖ మంత్రి చెప్పిన విషయాన్ని వి శ్రీనివాసరావు గుర్తు చేశారు. నేవీ ఆయుధ డిపో విషయంలో ఏలూరు ఎంపి పుట్టా మహేష్‌కుమార్, ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజు, నేవీ అధికారులు, జిల్లా కలెక్టర్ చేసిన ప్రకటనలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. జీలుగుమిల్లి మండలం వంకావారిగూడెంలో 1,166 ఎకరాల విస్తీర్ణంలో నేవీ ఆయుధ డిపో ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. గ్రామసభల్లో ఇప్పటికే మూడుసార్లు ఈ ఆయుధ డిపోను అక్కడి ప్రజలంతా మాకొద్దంటూ ముక్తకంఠంతో తిరస్కరించారని గుర్తు చేశారు. భూసేకరణ పూర్తయిందంటూ జిల్లా కలెక్టర్ చెబుతుండడం అన్యాయమన్నారు. ప్రజల అంగీకారం లేకుండా భూసేకరణ చేయడం తగదని తెలిపారు. పీసా చట్టం ప్రకారం గ్రామసభ తీర్మానమే ప్రధానమని, ప్రజల అంగీకారం లేకుండా గిరిజనుల భూమిని గుంజుకోవడానికి వీల్లేదని సమత జడ్జిమెంట్‌లో స్పష్టంగా ఉందని వివరించారు. ఆయుధ డిపోతో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మోసపూరిత వాగ్దానాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. విశాఖలో అదాని డేటా సెంటర్‌కు 300 ఎకరాలు, కృష్ణపట్నం వద్ద రిలయన్స్‌కు 2,500 ఎకరాలు కేటాయించారని, ఇప్పటి వరకు ఏ ఒక్కటీ ఏర్పాటు కాకపోయినా భూములను వెనక్కి తీసుకోలేదని అన్నారు. 2006లో ప్రారంభమైన పోలవరం జాతీయ ప్రాజెక్టులో నిర్వాసితులైన లక్ష కుటుంబాల్లో కేవలం 12 శాతం కుటుంబాలకు మాత్రమే పునరావాసం పూర్తి చేశారని తెలిపారు. బుట్టాయిగూడెం వద్ద మూడేళ్ల క్రితం నిర్మించిన ఇళ్లు కారిపోతుండడంతో వాటిపై టార్పాలిన్లు కట్టుకోవాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వం షెడ్యూల్ ఏరియా చట్టాలను, పీసా, గ్రామసభ

మిగతా 7లో

ఎస్‌సి వర్గీకరణ బిల్లుకు

మండలి ఆమోదం

- మార్పులు చేయాలంటూనే వైసిపి మద్దతు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో షెడ్యూలు కులాల వర్గీకరణ బిల్లుకు శాసన మండలి గురువారం ఆమోదం తెలిపింది. ప్రధాన ప్రతిపక్షం ఈ బిల్లులో కొన్ని సూచనలు, సవరణలు చేయాలని చెబుతూనే బిల్లుకు మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించింది. తొలుత సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ఎస్‌సి వర్గీకరణకు ప్రభుత్వం చట్టం రూపొందించిందన్నారు. రాష్ట్రంలోని ఎస్‌సిల్లో 59 ఉప కులాలను నాలుగు కేటగిరిలుగా విభజిస్తూ మొత్తం 15 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు వీలుగా ప్రజాభిప్రాయ సేకరణకు నియమించిన సీనియర్ ఐఎఎస్ రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ ఇచ్చిన నివేదికను అనుసరించి గతంలోనే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. తరువాత ఈ ప్రక్రియను చట్టబద్ధం చేసేందుకు బిల్లును రూపొందించామన్నారు. ఎమ్మెల్సీ పండుల రవీంద్ర నాథ్ మాట్లాడుతూ ఎస్‌సిలను కులాల వారీగా విభజించడం దురదృష్టకరమన్నారు. దగ్గరగా ఉన్న

మిగతా 7లో

సిపిఐ ప్రధాన కార్యదర్శిగా డి.రాజా

- మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నిక
- 125 మందితో జాతీయ కౌన్సిల్
- 11 మందితో జాతీయ కార్యవర్గం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సిపిఐ ప్రధాన కార్యదర్శిగా డి రాజా మూడోసారి ఎన్నికయ్యారు. చండీగఢ్‌లో జరిగిన 25వ సిపిఐ జాతీయ మహాసభ గురువారం ముగిసింది. ఈ సందర్భంగా డి.రాజాను సిపిఐ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. 125 మంది సభ్యులతో జాతీయ కౌన్సిల్ ఎన్నిక కాగా, తదనంతరం, 11 మంది సభ్యులతో జాతీయ కార్యవర్గం, 31 మంది సభ్యులతో నేషనల్ ఎగ్జిక్యూటివ్ ఎన్నికైంది. 11 మంది సభ్యుల సెక్రటేరియట్‌లో ఒక స్థానం ఖాళీ ఉంది. అమర్‌జిత్ కౌర్, డాక్టర్ బికె కాంగో, రామకృష్ణ పాండే, అన్నీ రాజా, డాక్టర్ గిరీష్ శర్మ, ప్రకాష్ బాబు, పి.సంతోష్ కుమార్, సంజయ్ కుమార్, పల్లా వెంకట్ రెడ్డి (తెలంగాణ) జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. కె.రామకృష్ణ (ఆంధ్రప్రదేశ్) జాతీయ కార్యవర్గానికి ఆహ్వానితులుగా ఎన్నికయ్యారు. మిత్ర వాషు కోశాధికారిగా ఎన్నికయ్యారు. మాజీ సెక్రటేరియట్ సభ్యుడు పల్లబ్ సేన్ గుప్తా అన్ని జాతీయస్థాయి కమిటీల్లో శాశ్వత ఆహ్వానితులుగా ఎన్నికయ్యారు. మరో మాజీ సెక్రటేరియట్ సభ్యుడు కె నారాయణ కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. 11 మందితో కంట్రోల్ కమిషన్ ఎన్నికయింది.

ఆంధ్రప్రదేశ్ నుంచి ఎనిమిది మందికి చోటు

జాతీయ కౌన్సిల్‌లో ఆంధ్రప్రదేశ్ నుంచి ఎనిమిదిమందికి, తెలంగాణ నుంచి తొమ్మిదిమందికి స్థానం లభించింది. మన రాష్ట్రం నుంచి ఎన్నికైన వారిలో కె. రామకృష్ణ, ముప్పాల నాగేశ్వరరావు, జెవి సత్యనారాయణ మూర్తి, ఎ. వనజ, టి.మధు, జి. ఈశ్వరయ్య, పి. హరనాథ రెడ్డి, ఆర్.రవీంద్రనాథ్ ఉన్నారు.

తెలంగాణ నుంచి కె. సాంబశివరావు, పి. పద్మ, పల్లా వెంకట్ రెడ్డి, టి.శ్రీనివాసరావు, ఇ.టి. నరసింహ, బి. హేమంత్ రావు, కె. శంకర్, ఎం. బాలనరసింహ, ఎస్.కె. షబీర్ పాషాకు జాతీయ కౌన్సిల్‌లో స్థానం దక్కింది.

కెజిబివిల్లో

శాశ్వత ఉద్యోగులను నియమించరా..

- విచారణకు హాజరవ్వండి
- కేంద్ర, రాష్ట్ర అధికారులకు హైకోర్టు ఆదేశం



ప్రజాశక్తి, అమరావతి

కస్తూరిబా గాంధీ బాలికా విద్యాయాలు (కెజిబివిలు) ఏర్పాటు చేసి 20 ఏళ్లు గడుస్తున్నా శాశ్వత ప్రాతిపదికన సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. కేంద్ర విధానంలో శాశ్వత ప్రాతిపదికన సిబ్బంది నియామకం గురించి ఉందని గుర్తు చేసింది. అయినప్పటికీ ఏడాది కాంట్రాక్ట్ విధానంలో సిబ్బందిని నియమించుకోవాలని రాష్ట్రానికి కేంద్రం సూచన చేసిందని ఆక్షేపించింది. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టత ఇవ్వడం లేదని తప్పుపట్టింది. సిబ్బంది నియామకం విషయంలో వివరణ ఇచ్చేందుకు తమ ఎదుట హాజరుకావాలని కేంద్ర మానవవనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ కార్యదర్శి, పాఠశాల విద్యశాఖ ముఖ్య కార్యదర్శులను ఆదేశించింది. విచారణను నవంబర్ 14కి వాయిదా వేస్తూ జస్టిస్ బి.దేవానంద్, జస్టిస్ హరిహరనాథశర్మ ధర్మాసనం గురువారం నిర్ణయం తీసుకుంది. ఇదే కేసులో పిటిషనర్లు వేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను సింగిల్ జడ్జి విచారణ చేయవచ్చునని వెల్లడించింది. కెజిబివిల్లో పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్లు(పిజిటిలు)గా చేస్తున్న తమను చట్ట వ్యతిరేకంగా తొలగించారంటూ దాఖలైన పిటిషన్లను సింగిల్ జడ్జి అనుమతించారు. పిటిషనర్లను ఉద్యోగాలలో నుంచి తొలగించడం చెల్లదని, వాళ్లను కొనసాగించాలని ఆదేశించారు. దీనిని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వేసిన అప్పీల్‌ను డివిజన్ బెంచ్ విచారిస్తోంది. అధికారులు హాజరు కావాలని ఆదేశించింది.

వెంకట సాయి మణికంఠ (ఫైల్ ఫొటో)

తీవ్ర అస్వస్థతతో ఎయు విద్యార్థి మృతి

- 'వర్సిటీ' అంబులెన్స్‌లో ఆక్సిజన్ లేకే చనిపోయాడంటూ విద్యార్థుల ఆందోళన

3

తిరుమలలో 'వెంకటాద్రి' వసతి నిలయం

3

సులభతర 'వ్యవసాయ' వాణిజ్యం!

- అంతర్రాష్ట్ర వ్యాపారం కోసం 'ఇ-నామ్ 2.0'
- దొడ్డిదారిలో నల్ల వ్యవసాయ చట్టాల అమలుకు మోడీ సర్కార్ బరితెగింపు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

రైతులు పండించిన పంట ఉత్పత్తుల అమ్మకాల కోసం తొమ్మిదేళ్ల కింద ప్రవేశపెట్టిన ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (ఇ-నామ్) వ్యవస్థలో కీలక 'సంస్కరణ'ల కోసం మోడీ ప్రభుత్వం వేగంగా అడుగులేస్తోంది. ఈ ప్రక్రియను 'ఇ-నామ్.20'గా పిలుస్తోంది. వచ్చే రెండు మాసాల్లో దేశ వ్యాప్తంగా కార్యాచరణలోకి తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. 'ఇ-నామ్ 2.0' ప్రధాన లక్ష్యం వ్యవసాయోత్పత్తుల అంతర్రాష్ట్ర వాణిజ్యాన్ని సులభతరం చేయడంగా మోడీ సర్కార్ పేర్కొంటోంది. దానితో అంతర్ మండీ మధ్య వ్యాపారాన్ని సైతం పెంచుతామంటోంది. కొత్త సంస్కరణలు అమల్లోకొస్తే వ్యవసాయోత్పత్తుల రవాణా, మార్కెట్ విస్తరించడానికి వీలవుతుందని, తద్వారా రైతులకు మంచి ధరలు లభిస్తాయని చెబుతోంది.

కాగా 2016లో మోడీ ప్రభుత్వం ఇ-నామ్‌ను తొలిసారి ప్రవేశపెట్టింది. తొమ్మిదేళ్ల సమీక్ష అనంతరం అంతర్రాష్ట్ర, అంతర్ మండీల మధ్య వాణిజ్యం ఆశించినంతగా లేదని గుర్తించి, వాణిజ్యాన్ని గరిష్ట స్థాయికి తీసుకెళ్లేందుకు 'ఇ-నామ్ 2.0'ను ప్రతిపాదించినట్లు వెల్లడించింది. ఈ రెండవ తరం 'సంస్కరణల'కు ఆధారం.. రైతుల వీరోచిత పోరాటం ఫలితంగా మోడీ ప్రభుత్వం రద్దు చేసిన నల్ల వ్యవసాయ చట్టాలేనని అర్థమవుతుంది. రద్దయిన నల్ల వ్యవసాయ చట్టాలను దొడ్డిదారిలో అమలు చేసేందుకు కొత్త సంస్కరణలను ముందుకు తెచ్చింది. అందులో భాగంగా ఇప్పటికే జాతీయ ఏకీకృత మార్కెట్ విధానం ఫ్రేమ్ వర్క్‌ను రూపొందించింది. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ (ఎపిఎంసి) యాక్ట్‌లకు 12 కీలక మార్పులు రాష్ట్రాలు చేయాలని ఆ ఫ్రేమ్ వర్క్‌లో నిర్దేశించింది. సదరు ఫ్రేమ్‌వర్క్‌లోనే ఇ-నామ్ సంస్కరణలను ప్రతిపాదించింది. ఇప్పుడు 'ఇ-నామ్ 2.0' పేరిట ప్రతిపాదిస్తోంది. ఇవి అమల్లోకి వస్తే కార్పొరేట్ల గుప్పెట్లోకి రైతులు, వ్యవసాయ మార్కెట్లు వెళ్లడం ఖాయం. వినియోగదారులకు ధరలూ పెరుగుతాయి.

అంతా ఆన్‌లైన్

'ఇ-నామ్ 2.0' లో గతంలో లేని సౌకర్యాలు ప్రతిపాదించారు. ఆటోమెటెడ్ బిడ్డింగ్, డిమాండ్-సరఫరా డేటా సౌకర్యం. డిజిటల్ కామర్స్‌తో అనుసంధానించబడిన ఓపెన్ నెట్‌వర్క్, నాణ్యతా పరీక్షలు, ఆటంకాల్లేని రవాణా, అధునాతన టెక్నాలజీ అందుబాటులోకి వస్తాయంటున్నారు. ప్రస్తుతం భౌతికంగా మార్కెట్ కమిటీలలో నాణ్యతా ప్రమాణాల పరీక్షలు, సులభతర రవాణా సదుపాయాల్లేవు. వాటిని ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలో కల్పిస్తారు. ఇ-నామ్ వచ్చిన 2016 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు రూ.4.47 లక్షల కోట్ల విలువైన వ్యాపారం జరగ్గా, దీనిలో అంతర్రాష్ట్ర వ్యాపారం వాటా రూ.776.8 కోట్లు మాత్రమేనని మోడీ ప్రభుత్వం బాధ పడుతోంది. 2024-25 ఒక్క సంవత్సరంలో రూ.21 కోట్లేనని

మిగతా 7లో

ఉద్యమంలా డ్రగ్స్ నియంత్రణ

- శాంతిభద్రతలపై చర్చలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- కక్ష సాధింపు చర్యలకు దిగడం లేదని వెల్లడి



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణను ఒక ఉద్యమంలా చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. రాష్ట్రంలో గంజాయి సాగు లేకుండా చేశామని, పొరుగు రాష్ట్రాల నుండి అక్రమంగా వస్తోందని ఆయన చెప్పారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా గురువారం శాంతిభద్రతలపై లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా హోమ్‌శాఖ మంత్రి వంగలపూడి అనిత, సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, బొలిశెట్టి శ్రీనివాస్, వరదరాజులరెడ్డి, ఆదినారాయణరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కామినేని శ్రీనివాస్, నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. అనంతరం సభాపక్షనేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ గత వైసిపి పాలకులు తనతో సహా పలువురు నేతలపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. అయ్యన్నపాత్రుడు, జెసి ప్రభాకరరెడ్డి, రఘురామకృష్ణంరాజు ఇలా అనేక మందిని ఇబ్బందులకు గురి చేశారని పేర్కొన్నారు. అరాచకంగా వ్యవహరించారని ఆక్షేపించారు. అయినా తాము కక్షసాధింపు చర్యలకు దిగడం లేదని తెలిపారు. రాష్ట్రంలో సైబర్ క్రైమ్స్ పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఫేక్ న్యూస్ నియంత్రణకు చర్యలు చేపట్టాల్సివుందన్నారు. వివేకా హత్య జరిగిన సమయంలో క్రైంసీన్లో ఉన్న సిఐ శంకరయ్య ఇప్పుడు తనకు నోటీసు పంపించేంత ధైర్యం చేశాడని అన్నారు. ముఖ్యమంత్రిగా తననే ఏమార్చారని పేర్కొన్నారు. కాగా రాష్ట్రంలో మహిళలపై నేరాలు తగ్గాయని, వరకట్న మరణాలు 43 శాతం, మహిళల హత్యలు 15 శాతం, ఆత్మహత్యలు 59 శాతం తగ్గాయని తెలిపారు. సెక్సువల్ అఫెండర్ల పైనా రౌడీషీట్లు ఓపెన్ చేస్తామని చెప్పారు. తోట చంద్రయ్య హత్యపై విచారణకు సిఐడిని ఆదేశించామని, బాపట్లలో అమర్నాథ్‌గౌడ్‌ను కాల్చేసిన ఘటనపైనా దర్యాప్తు జరుగుతోందని పేర్కొన్నారు. పౌరులు భద్రంగా ఉండాలంటే శాంతిభద్రతలు ఉండాలని, ఈ విషయంలో తాను ఎప్పుడూ రాజీపడే ప్రసక్తే లేదని తెలిపారు.

ఎమ్మెల్యేలపై సిఎం ఆగ్రహం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యేల హాజరుపై సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సభ ప్రారంభ సమయానికి మొత్తం 30 మంది సభ్యులు మాత్రమే సభలో ఉన్నారు. దీనిపై స్పీకర్ కూడా అసహనం వ్యక్తం చేశారు. కొద్దిమంది వచ్చి బయటకు వెళ్లిపోయారు. వారందరినీ పిలిపించాలని, స్పీకర్ చీఫ్ విప్ జి.వి.ఆంజనేయులుకు సూచించారు. అనంతరం కొద్దిమంది సభ్యులు సభకు హాజరయ్యారు. దీనిపై సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో ఏమి చర్చిస్తున్నారో తెలుసుకోకుండా బయటకు వెళ్లిపోవడం ఏమిటని ప్రశ్నించారు. సభ్యులంతా సభ పూర్తయ్యే వరకూ ఉండాలని ఆదేశించారు.

అసెంబ్లీలో నూతన భవనం ప్రారంభం

- చీఫ్ విప్‌లకు కేటాయింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అసెంబ్లీ ఆవరణలో ఇప్పటి వరకూ మీడియా పాయింట్ నిర్వహించిన భవనంపై మరో అంతస్తును నిర్మించారు. 14074 చదరపు అడుగుల విస్తీర్ణంతో నిర్మించిన ఈ భవనాన్ని గురువారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రారంభించి మాట్లాడారు. ఇందులో చీఫ్ విప్, విప్‌లకు రూములు కేటాయించినట్లు తెలిపారు. 3.57 కోట్లతో 16 క్యాబిన్లతో నిర్మించిన ఈ భవనంలో మీడియా సిట్టింగ్‌కు అదనపు సౌకర్యాలు కేటాయించామని తెలిపారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ ఐదుకోట్ల అంచనాతో ప్రారంభించిన భవనాన్ని అంతకంటే తక్కువకే నిర్మించామని పేర్కొన్నారు. ఇందులో డైనింగ్ పాయింట్ కూడా ఉందని వివరించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఎక్కడా దుబారా ఉండకూడదనే ఉద్దేశంతోనే తక్కువ ఖర్చుతో భవనాన్ని నిర్మించామని పేర్కొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

వైసిపిలో చేరిన బిజెపి, టిడిపి నాయకులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో గురువారం పలువురు వైసిపిలో చేరారు. వారికి పార్టీ కండువాకప్పి జగన్ ఆహ్వానించారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కర్నూలు కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రాంపులయ్యయాదవ్, టిడిపి కార్పొరేటర్ మోనికారెడ్డి, నరసింహులు యాదవ్, లోక్‌నాథ్‌యాదవ్, రైల్వేబోర్డు మాజీ మెంబర్ ప్రదీప్ వెంకటేష్ యాదవ్, షబ్బీర్ అహ్మద్ ఫైరోజ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎస్‌వి మోహన్‌రెడ్డి, గంగుల ప్రభాకరరెడ్డి, అహ్మద్ ఆలీఖాన్ పాల్గొన్నారు.

గోదావరికి మళ్లీ వరద

- ఏలూరు జిల్లాలో 12 గ్రామాలకు నిలిచిన రాకపోకలు

ప్రజాశక్తి - యంత్రాంగం

నిన్నటి వరకూ తగ్గుముఖం పట్టిన గోదావరి వరద గురువారం నుంచి మళ్లీ పెరుగుతోంది. బుధవారం భద్రాచలంలో 30 అడుగులు ఉన్న గోదావరి నీటిమట్టం గురువారం 37 అడుగులు దాటింది. ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం కుక్కునూరు-దాచారం మధ్య గుండేటి వాగు కాజే వేపైకి వరద నీరు చేరడంతో వాగు అవతల ఉన్న 12 గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. వేలేరుపాడు మండలంలో యడవల్లి వద్ద ఉన్న ఎద్దువాగుపై కాజ్‌వే నీట మునగడంతో కట్కూరు, కోయిదా, కాకిసినూరు, తాళ్లగొంది, పూచిగొంది తదితర సుమారు 15 గ్రామాలకు రహదారి సౌకర్యం లేక రాకపోకలు స్తంభించాయి. పోలవరం ప్రాజెక్ట్ స్పిల్‌వే నుంచి 6,13,014 క్యూసెక్కుల జలాలను దిగువకు విడుదల చేసినట్లు జలవనరుల శాఖాధికారులు తెలిపారు. స్పిల్‌వే ఎగువన 30.740 మీటర్లు, స్పిల్‌వే దిగువన 21.600 మీటర్లు, ఎగువ కాఫర్ డ్యామ్ ఎగువన 31.200 మీటర్లు, దిగువ కాఫర్ డ్యామ్ దిగువన 21.250 మీటర్లు, ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌ల మధ్య 16 మీటర్లు నీటిమట్టం నమోదైంది.

ప్రకాశం బ్యారేజీ 3.30 లక్షల క్యూసెక్కుల వరద

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ప్రకాశం బ్యారేజీకి వరద ఉధృతి తగ్గుముఖం పట్టింది. గురువారం రాత్రి ఏడు గంటల సమయానికి 3,30,135 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. బ్యారేజీ 60 గేట్లను ఎత్తి 3,19,900 క్యూసెక్కుల వరదను దిగువకు విడుదల చేస్తున్నారు. నది పరీవాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి ప్రఖర్ జైన్ సూచించారు. దసరా ఉత్సవాల వేళ నది ఘాట్ల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఘాట్ల వైపుకు సందర్శకులు వెళ్లకుండా ప్రమాద హెచ్చరిక బోర్డులతోపాటు బారికేడ్లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

బలవంతపు భూసేకరణ తిప్పికొడతాం

- రైతు సంఘాల నేతల హెచ్చరిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ పేరుతో కార్పొరేట్ సంస్థలకు లక్షలాది ఎకరాలను కట్టబెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, బలవంతపు భూ సేకరణ విధానాలను ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల భూములను, ప్రభుత్వ భూములను పెట్టుబడిదారులకు కారుచౌకగా అమ్మే విధానాలకు స్వస్థి పలకాలని కోరారు.

విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సోలార్, విండ్ పవర్, గ్రీన్ పవర్ తదితర విద్యుత్ సంస్థలకు, రైతులకు చెందిన 20 లక్షల ఎకరాలకుపైగా భూములు కట్టబెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడ సహించరాని విషయమని పేర్కొన్నారు. కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను విశాఖ, విజయవాడ తదితర ప్రాంతాల్లో కారు చౌకగా ఎకరం 99 పైసలు చొప్పున ప్రైవేటు సంస్థలకు అమ్మే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములకు సంరక్షుడుగా ఉండాల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థగా మార్చడం సిగ్గు చేటన్నారు. రెండు, మూడు పంటలు పండే రైతుల భూములను వారి ఆమోదంతో సంబంధం లేకుండా 30 ఏళ్ల ప్రైవేటు సంస్థలకు కట్టబెటేందుకు అధికారాన్ని ఉపయోగించి బలవంతంగా భూసేకరణ చేయడం దుర్మార్గమన్నారు. ఈ బలవంతపు భూసేకరణను వ్యతిరేకిస్తున్నామని, రైతుల పక్షాన నిలిచి పోరాడతామని హెచ్చరించారు. రైతు సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు వై.కేశవరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పడించిన ఏ పంటకు మద్దతు ధర దక్కడం లేదని, రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. అన్ని పంటలకు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించడం బాధాకరమని చెప్పారు. గత ఏడాది మిర్చి పంట నుంచి మొదలై కోకో, మామిడి, బర్లీ పొగాకు, ధాన్యం, అపరాలు, టమాటా, బొప్పాయి, ఉల్లి, బత్తాయి, ఆయిల్‌ఫామ్ తదితర పంటలను అతి తక్కువ ధరలకు అమ్ముకుని రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం ఎత్తివేయడం వల్ల ఈ పరిస్థితి నెలకొందని తెలిపారు. ఎపి కౌలు రైతు సంఘం నాయకులు పి.జమలయ్య మాట్లాడుతూ.. పంటలకు అవసరమైన ఎరువులు అందుబాటులోకి తీసుకురావడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎరువుల వాడకాన్ని 20 శాతం తగ్గించుకుంటామని కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని, ఆ మేరకు ఎరువుల సరఫరా తగ్గిందన్నారు. రాష్ట్రంలో ఉన్న 970 ఎత్తిపోతల పథకాల నిర్వహణ కోసం పిపిపి మోడల్‌లో ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగించడానికి ఆలోచన చేయడం సరైంది కాదన్నారు.

మున్సిపల్ శాఖలో ఐదు బిల్లులకు ఆమోదం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పట్టణాభివృద్ధిశాఖకు సంబంధించి ఐదు బిల్లులను ప్రభుత్వం గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. దీనిలో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్‌చట్ట సవరణ 2025తోపాటు మరో నాలుగు సవరణలను మంత్రి నారాయణ అసెంబ్లీలో ప్రతిపాదించారు. వీటన్నిటికీ సభ ఆమోదం తెలిపింది. వీటిల్లో నాలా చట్టం రద్దుతో మున్సిపాలిటీలు అదనపు అభివృద్ధి ఛార్జీల వసూలుకు సంబంధించిన అంశాన్ని ఆమోదించారు. అలాగే బహుళ అంతస్తుల భవనాలను ఇప్పటి వరకూ 18 మీటర్ల ఎత్తుకు నిర్మిస్తుండగా దాన్ని 24 మీటర్ల ఎత్తుకు పెంచుతూ పెట్టిన బిల్లు ఆమోదం పొందింది. అలాగే నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణకు సంబంధించి బిపిఎస్ బిల్లునూ ఆమోదించారు. ఎపిలో పట్టణాల్లో ఓటరుగా నమోదు చేసుకునేందుకు గతంలో జనవరి ఒకటోతేదీ గడువుగా ఉండేది. ఒకపై ఏప్రిల్ జులై, అక్టోబర్లోనూ నమోదు చేసుకునేలా అవకాశం కల్పించారు. వైఎస్‌ఆర్ తాడిగడప మున్సిపాలిటీ పేరును తాడిగడప మున్సిపాలిటీగా మార్చారు. దీనిపై జరిగిన చర్చలో పలువురు సభ్యులు మాట్లాడారు. ప్రభుత్వ భూములను రెగ్యులరైజ్ చేయాలని విశాఖ వెస్ట్ ఎమ్మెల్యే గణబాబు కోరారు. బిపిఎస్ వల్ల భవనాలకు చాలా వరకూ న్యాయం జరుగుతుందని అన్నారు. అలాగే లిఫ్టుఫ్లోర్, వాటర్ ట్యాంకు, సూర్యఘర్‌కు మినహాయింపు ఇవ్వాలని కోరారు. జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇష్టం వచ్చినట్లు భవనాలు నిర్మించారని దానివల్ల యజమానులు ఇబ్బందుల పడుతున్నారని, ఇప్పటి వరకూ ఉన్న చిక్కుముడలన్నీ ఎత్తేసి భవనాలకు రెగ్యులరైజ్ చేయాలని కోరారు. బోడే ప్రసాదు మాట్లాడుతూ తాడిగడపలో ప్రతి నెలా రెండు కోట్ల రూపాయలు ఖర్చువుతోందని అన్నారు. ఏడాది కాలం నుండి మున్సిపాలిటీలో ఉన్న శానిటేషన్ వాహనాలకు పెట్రోలు బిల్లులు కూడా ఇవ్వడం లేదని తెలిపారు.

దక్షిణ కొరియాలో ఎల్‌జి పాలిమర్స్ బాధితులు

- వెంటాడుతున్న గ్యాస్ లీకేజీ గాయం
- సియోల్ నేషనల్ యూనివర్సిటీలో సెమినార్‌కు హాజరు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, గోపాలపట్నం

సింపోజియంలో మాట్లాడుతున్న చో యెయాంగ్

విశాఖలోని ఎల్‌జి పాలిమర్స్ బాధితులు తమ నిరసన తెలిపేందుకు దక్షిణ కొరియాకు తరలివెళ్లారు. 2020 మే 7న విశాఖలోని ఎల్‌జి పాలిమర్స్ స్టైరెన్ గ్యాస్ లీకేజీ ఘటనలో 12 మంది మృతి చెందగా అనేక మంది అనారోగ్యాలతో నేటికీ బాధపడుతున్నారు. ఇప్పటికీ ఆర్‌ఆర్ వెంకటాపురం గ్రామ ప్రజలు తీవ్ర వేదనకు గురవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎల్‌జి పాలిమర్స్ గ్యాస్ లీకేజీ బాధితులు ఇటీవల దక్షిణ కొరియాలో గల ఆ సంస్థ ప్రధాన కార్యాలయం ఎల్‌జి కెమ్ వద్ద నిరసన తెలిపేందుకు వెళ్లారు. ఈ నెల 24న దీనికి సంబంధించిన సింపోజియం అక్కడి సియోల్ నేషనల్ యూనివర్శిటీలో జరగ్గా బాధితులు పలువురు పాల్గొని తమకు న్యాయం కావాలంటూ గళం వినిపించారు. రెండేళ్ల క్రితం కొరియన్ ఎంబసీ వద్ద, బ్యాంకాక్‌లోనూ వెంకటాద్రి గార్డెన్ నుంచి ఎల్‌జి పాలిమర్స్ బాధితులు నిరసనలు తెలిపారు. ఐదేళ్లుగా ఎల్‌జి పాలిమర్స్ బాధితుల పక్షాన నిలబడి ప్రపంచంలోని 11 దేశాలను ఏకం చేసిన కొరియన్ ఎన్‌జిఒ సంస్థ ఎన్‌రో గ్రూప్ ఈ చొరవ తీసుకుని ప్రతి ఏటా సౌత్ కొరియా హెడ్‌క్వార్టర్స్‌లో ఆందోళనలు చేపడుతోంది. ఈ ఏడాది వెంకటాద్రి గార్డెన్స్ నుంచి దక్షిణ కొరియా సింపోజియంలో పాల్గొనేందుకు బాధితుల తరుపున ఆహ్వానం అందుకున్న వారిలో బిటివి.సత్యనారాయణ, గేదెల శ్రీనివాసరావు, సాయి సుష్మిత, కన్నాజీ, కిరణ్, చంద్ర, లావ్య తదితరులున్నారు. ఎల్‌జి పాలిమర్స్ బాధితుల తరపున పోరాడుతున్న, గతంలో భోపాల్ విపత్తులోనూ బాధితులకు అండగా నిలిచి వివిధ కార్యక్రమాలను అంతర్జాతీయ స్థాయిలో చేపడుతున్న చో యెయాంగ్ నాయకత్వంలో కొరియాలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలో కొరియన్ ఎల్‌జి కెమ్ వద్ద ఈ బృందం ఆందోళన కూడా చేపట్టనుందని తెలుస్తోంది. పరిశ్రమల ప్రమాదాల బాధితుల హక్కుల కోసం నెట్‌వర్క్ ఏర్పాటు చేసి వారి ఆరోగ్య సమస్యలు, పర్యావరణ హితంగా జీవించే హక్కుల కోసం చో యెయాంగ్ పోరాడుతున్నారు. విశాఖలో వాటర్ ప్యూరిఫై ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు కృషి చేశారు. ఎల్‌జి బాధితుల పక్షాన ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి ప్రతి బాధిత కుటుంబానికి రూ.3.50 లక్షలు కనీసంగా అందేలా చూశారు. వెంకటాపురంలో ఆసుపత్రి, వైద్య సదుపాయాల కోసం కృషి చేస్తున్నారు.

పరిశీలనలో పిఆర్‌సి

- మండలిలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన 12వ పిఆర్‌సి ప్రభుత్వ పరిశీలనలో ఉందని ఆర్థిక శాఖమంత్రి పయ్యావులకేశవ్ తెలిపారు. ఉద్యోగుల పిఆర్‌సి, పెండింగ్ డిఎలు ఎప్పుడు విడుదల చేస్తారో చెప్పాలని వైసిపి సభ్యులు బి ఇజ్రాయిల్, టి కల్పలత శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో గురువారం కోరారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చి 15 నెలలు దాటినా ఉద్యోగులకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదన్నారు. వీటిని ఎప్పుడు ఇస్తారో చెప్పాలని కోరారు. కల్పలతా మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే ఐఆర్,డిఎ, పిఆర్‌సి ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. రూ.30వేల కోట్ల బకాయిలు ఉన్నాయని పేర్కొన్నారు.పిఆర్‌సి కమిటీ వేసేందుకు పరిశీలన ఎందుకని ప్రశ్నించారు. ఉద్యోగ సంఘాలతో చర్చించి బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ బకాయిల వారసత్వం గత ప్రభుత్వం నుంచి వచ్చిందన్నారు. ఉద్యోగుల సొమ్ము రూ.21వేల కోట్లు గత ప్రభుత్వం ఉపయోగించిందని విమర్శించారు. రాష్ట్ర పరిస్థితులను ఉద్యోగులు అర్థం చేసుకుంటున్నారని చెప్పారు. 2024-25 సంవత్సరంలో ఉద్యోగులకు రూ.11,496 కోట్లు చెల్లించామని, ప్రస్తుత సంవత్సరంలో రూ.3549కోట్లు చెల్లించామని తెలిపారు. ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన అడిగిన ప్రశ్నపై మంత్రి రాజకీయాలు మాట్లాడుతున్నారని అన్నారు. తాము 27శాతం ఫిట్‌మెంట్ ఇచ్చామని తెలిపారు. తమ ప్రభుత్వం నియమించిన 12వ పిఆర్‌సి కమిషన్ రాజీనామా చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో పిఆర్‌సి కమిటీ వేస్తారా? ఫిట్‌మెంట్ ఇస్తారో లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. పరిశీలన అనే మాట సాధారణమని, అలా కాకుండా నిర్దిష్టమైన తేదీ ప్రకటించాలని కోరారు. మంత్రి పయ్యావుల మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగానికి సంబంధించిన పిఆర్‌సి కీలక నిర్ణయమని చెప్పారు. ఇది చాలా పెద్ద నిర్ణయమని, ఇందులో ముఖ్యమంత్రి జోక్యం అవసరమని చెప్పారు. ప్రభుత్వం చాలా దీర్ఘంగా ఆలోచన చేస్తోందని సరైన సమయంలో ఆలోచన తీసుకుంటామన్నారు. బొత్స మాట్లాడుతూ మోసపూరితమైన ప్రలోభాలు, మాటలకు ప్రజలు కూటమికి ఓట్లు వేశారని తెలిపారు. అడిగిన ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పడం లేదన్నారు. ఇప్పటికే 15 నెలలు గడిచిందని, కొత్త పిఆర్ సి కోసం ఉద్యోగులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఇది ఎప్పుడు ఇస్తారు చెప్పడం లేదని ఇందుకు నిరసనగా, ఉద్యోగుల ఆవేదనకు మద్దతు తెలుపుతూ ఈ ప్రశ్న సమయంలో తాము వాకౌట్ చేస్తున్నట్లు చెప్పి సభ నుంచి బయటకువెళ్లారు. వక్ఫ్ బోర్డులో ఉర్దూ టైపిస్టు, ఉర్దూ స్టెనో-టైపిస్టు కేటగిరిలో ఖాళీలు లేవని మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ వైసిపి సభ్యులు కాంట్రాక్టర్ ఇసాక్ బాషా, పాలవలస విక్రాంత్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు.

సూపర్ సిక్స్‌పై మండలిలో దుమారం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల ముందు టిడిపి ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుపై శాసన మండలిలో గురువారం తీవ్ర రభస జరిగింది. సూపర్ సిక్స్ హామీల అమలుపై లఘు చర్చ ప్రారంభించిన వైసిపి సభ్యులు రమేష్ యాదవ్ బాబూ ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పేరుతో ఇచ్చిన హామీలు చాలా వరకు అమలు కాలేదన్నారు. దీంతో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ అనే అంశం స్పష్టమైందన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు లేదా నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారని ఈ రెండింటిలో ఏదీ అమలు కాలేదన్నారు. గత ప్రభుత్వంలో ఒకే సారి లక్షా 32 వేల మందికి గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 ఇస్తామన్నారు. ఇంత వరకు అమలు కాలేదన్నారు. 50 ఏళ్లు దాటిన ఎస్.సి.ఎస్‌టి,. బిసి, మైనార్టీలకు పింఛన్లు ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. తల్లికి వందనం అందరికీ రాలేదన్నారు. ఈ హామీల అమలుకు ఇంటింటి తిరిగి ఒటిపి ద్వారా బాండ్లు కూడా ఇచ్చిన ఘనత 'కుప్పం ఎమ్మెల్యే చంద్రబాబు నాయుడి'కి దక్కిందన్నారు. ఈ దశలో రమేష్ యాదవ్ ప్రసంగాన్ని టిడిపి సభ్యులు అడ్డుకున్నారు. సిఎం చంద్రబాబును కుప్పం ఎమ్మెల్యే అని సంబోధించడంపై మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్, సవిత, డోలా బాల వీరాంజనేయస్వామి తదితరులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ చైర్మన్ పోడియం ముట్టడించారు. చంద్రబాబు నాయుడికి వైసిపి సభ్యులు క్షమాపణ చెపాల్సిందేనని డిమాండ్ చేశారు. దీంతో టిడిపి, వైసిపి సభ్యుల మధ్య తీవ్ర వాగ్వావాదం జరిగింది. వైసిపి సభ్యులు తూమాటి మాధవరావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను టిడిపి సభ్యులు, మంత్రులు పులివెందుల ఎమ్మెల్యే అని సంబోధించడం మానుకోవాలని హితవు పలికారు. ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిని ఏకవచనంతో సంబోధిస్తున్నారని ఇలా అయితే తాము కూడా చంద్రబాబును కుప్పం ఎమ్మెల్యే అని సంబోధిస్తామన్నారు. ఇందుకు టిడిపి, బిజెపి సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. రమేష్ యాదవ్ మాటలను రికార్డుల నుంచి తొలగించాలన్నారు. మంత్రులు పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సభా గౌరవాన్ని, సంప్రదాయాలను కించపర్చడం సరికాదన్నారు. మంత్రి రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జగన్ తాము పులివెందుల మాఫియా డాన్ అని అనగలమని, గౌరవంగా పులివెందుల ఎమ్మెల్యే అంటే తప్పేమిటన్నారు. ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలపై సభ్యులు ప్రస్తావిస్తున్నారని అందువల్ల ఆనాటి కుప్పం ఎమ్మెల్యే అని సంబోధించారని చెప్పారు. అయితే ఆనాటి అనే పదం వాడలేదని మంత్రి కొల్లు రవీంద్ర తదితరులు అభ్యంతరం వ్యక్తం చేశారు. చైర్మన్ కొయ్యే మోషన్ రాజు రూలింగ్ ఇచ్చి రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. దీంతో చైర్మన్ మోషన్ రాజు రికార్డులను పరిశీలించేందుకు సభను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. సభ తిరిగి ప్రారంభం అయిన తరువాత చైర్మన్ మోషన్ రాజు మాట్లాడుతూ సభ్యుడు రమేష్ యాదవ్, మంత్రి రాంప్రసాద్ రెడ్డి చేసిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలను పరిశీలించి రికార్డుల నుంచి తొలగిస్తామన్నారు. పార్టీలకు అతీతంగా వ్యక్తులను, వ్యవస్థలను గౌరవించాలని, కించపరిచి మాట్లాడే సంప్రదాయం సరికాదన్నారు. డిఎస్‌సి సభ ఉన్నందున సూపర్ సిక్స్‌పై చర్చను మరో రోజుకు వాయిదా వేయాలని మంత్రులు కోరగా అందుకు చైర్మన్ అంగీకరించి సభను శుక్రవారానికి వాయిదా వేశారు. ప్రజా ప్రతినిధులకు త్వరలో అవగాహన సదస్సును భీమవరంలో నిర్వహిస్తామని ఇందుకు త్వరలో మంత్రులు, అన్ని పార్టీల సీనియర్లు రావాలని ఆహ్వానించారు. వివిధ హోదాల్లో పనిచేసిన మాజీమంత్రులు, మాజీ స్పీకర్లను ఆహ్వానిస్తానని తెలిపారు.

మాటల్లోనే మహిళా సాధికారత

- కుట్టు శిక్షణ ఇస్తున్నా ఉపాధి లేదు
- ప్రశ్నోత్తరాల్లో పలువురు సభ్యులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో గురువారం పలు అంశాలపై పలువురు సభ్యులు అసహనం, ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నోత్తరాలు ప్రారంభమైన అనంతరం రోడ్లు, మహిళా సాధికారిత, ఉపాధి కల్పన, పరిశ్రమలు తదితర అంశాలపై ప్రశ్నలు సంధించారు. ఘంటసాల గ్రామంలో ఉన్న వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను అభివృద్ధి చేయాలని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాదు కోరారు. రాజమండ్రి అర్బన్ శాసనసభ్యులు బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల భవనాలు అభివృద్ధి చేయాలని కోరారు. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ విద్యాసంస్థలను ప్రభుత్వాలు మారగానే నిలిపేయడం అన్యాయమని అన్నారు. తుని నియోజవకర్గంలో చాలాచోట్ల కల్వర్టులు దెబ్బతిన్నాయని వాటికి రిపేర్లు చేయడం లేదా మరలా నిర్మించడం చేయాలని శాసనసభ్యులు యనమల దివ్య కోరారు. అయితే నెల్లూరు జిల్లా ప్రశ్నకు తుని నియోజవకర్గం నుండి మాట్లాడటం ఏమిటని స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రశ్నించారు. దీనిపై ఆర్‌అండ్‌బి మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి స్పందిస్తూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ కుట్టు శిక్షణ నేర్చుకున్న తరువాత మహిళలకు ఉపాధి ఉండటం లేదని, అటువంటి వారికి స్కూల్ యూనిఫామ్స్ కట్టే పని అప్పగించాలని కోరారు. సిఎం నిరంతరం టెక్నాలజీ గురించి మాట్లాడుతున్నారని, మహిళా సాధికారత మాటల వద్దే నిలిచిపోయిందని తెలిపారు. టైలరింగ్ నేర్చుకునే వారికి ఎంబ్రాయిడరీ శిక్షణకు అవకాశం ఉందా లేదా ప్రభుత్వం సమాధానం చెప్పాలని తెలిపారు. అలాగే చాలా శిక్షణా కేంద్రాల్లో టాయిలెట్లు కూడా ఉండటం లేదని వివరించారు. డ్వాక్రా సంఘాలు కూడా దోపిడీకి గురవుతున్నాయని, బిజినెస్ కరస్పాండెంట్లు కోటి రూపాయలు దోచుకున్న చరిత్ర ఉందని తెలిపారు. అలాగే చేనేత వృత్తుల ద్వారా శిక్షణ ఇప్పించాలని కోరారు. దీనికి మంత్రి సవిత సమాధానం ఇస్తూ గార్మెంట్ సంస్థలతో మాట్లాడి ఉపాధి కల్పిస్తామని అన్నారు. బొబ్బిలి ఎమెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు మాట్లాడుతూ పరిశ్రమలకు పవర్ సబ్సిడీ ఇవ్వాలని కోరారు. గ్రోత్ సెంటర్‌కు అవసరమైన భూమిని రైతులు ఇచ్చారని, అయితే వేరే రాష్ట్రాలకు చెందిన వారికి పనులు ఇస్తుండటంతో స్థానికులకు ఉపాధి దొరకడం లేదని అన్నారు. అక్కడ నైపుణ్యశిక్షణా కేంద్రం ఏర్పాటు చేసి గ్రోత్ సెంటర్‌కు వీలుగా శిక్షణ ఇవ్వాలని అన్నారు. పరిశ్రమల ఏర్పాటు సమయంలో ప్రజాభిప్రాయం అనేది లేకుండా చూడాలని ఆయన కోరారు. ఇటువంటి వాటివల్ల ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, కనుక ఎస్‌ఈజెడ్‌లో ఆ సమస్య ఉండదని, అందువల్ల సెజ్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. బిజెపి సభ్యులు నడకుదిటి ఈశ్వరరావు మాట్లాడుతూ కేంద్రం ఇచ్చిన షిప్ బిల్డింగ్ యూనిట్‌ను రాష్ట్రం అందిపుచ్చుకోవాలని అన్నారు.

ప్రోటోకాల్ ఉల్లంఘన !

- కూటమి కార్యక్రమంలా డిఎస్సి సర్టిఫికెట్ల అందజేత సభ

ప్రజాశక్తి -అమరావతి బ్యూరో

మెగా డిఎస్సీ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగింది. రాష్ట్రమంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ఉన్నతాధికారులను వేదికపైకి పిలవలేదు. కానీ ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడిని మాత్రం వేదికపైకి కూర్చోవడం చర్చనీయాంశంగా మారింది. దీంతో డిఎస్సి నియామక పత్రాల అందజేత సభ కూటమి పార్టీల ఆధ్వర్యంలో జరిగిందా? ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిందా అనే అనుమానం కలిగింది. సాధారణంగా ఏ ప్రభుత్వం కార్యక్రమం జరిగినా ఆ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రితో పాటు ఆ జిల్లా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో పాటు సంబంధిత శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ కూడా వేదికపైకి ఆహ్వానిస్తారు. అయితే గురువారం జరిగిన డిఎస్సి సభలో వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖమంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మాత్రమే ఉన్నారు. మిగిలిన మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు జిల్లాల వారీగా అభ్యర్థులకు ఏర్పాటు చేసిన గ్యాలరీల్లో కూర్చున్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ కూడా వేదిక కింద కూర్చొన్నారు. స్థానిక తాడికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్‌ను సైతం వేదికపై ఆహ్వానించలేదు. బిజెపి అధ్యక్షులు వేదికపైకి కూర్చోవడంతో సభ కూటమి పార్టీల ఆధ్వర్యంలో జరిగిందా? ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిందా అనే అనుమానం అందరిలో కలిగింది. మాధవ్ కేవలం బిజెపి రాష్ట్ర అధ్యక్ష హెూా తప్పితే ప్రభుత్వంలో ఎలాంటి పదవి ఆయనకు లేదు. అలాంటి వ్యక్తి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వేదికపైకి ఎలా కూర్చొబెడతారనేది చర్చనీయాంశంగా ఉంది.

గతంలో కూడా 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమంలో కూడా ఇలానే ప్రోటాకాల్ ఉల్లంఘన జరిగింది. ఈ కార్యక్రమంలో కూడా కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులను వేదికపైకి పిలవకుండా అప్పటి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలుగా ఉన్న దగ్గుబాటి పురంధేశ్వరిని వేదికపై కూర్చొపెట్టారు. అప్పుడు కేంద్రమంత్రులు కె రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ హాజరైనా వేదికపైకి ఆహ్వానించలేదు. అదేవిధంగా కార్యక్రమంలో 'భారత మాత ముద్దు బిడ్డ నరేంద్ర మోడీ 'ఢిల్లీ గడ్డపై బిజెపి జెండా' అనే బిజెపి పాటను ప్రదర్శించడం చర్చనీయాంశంగా మారింది.

అంతు చూస్తాం..పీక కోస్తాం అనడం ఏమిటి?

- రాజకీయాలకు ఇది సరికాదు : స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజకీయాల్లో ఓడిపోయిన తరువాత.. అధికారంలోకి వస్తే 'అంతు చూస్తాం.. పీకకోస్తాం.. రఫా రఫా.. అంటూ సినిమా డైలాగుల్లా ఇష్టానుసారం మాట్లాడటం సరికాదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. శాంతిభద్రతలపై చర్చ ప్రారంభం సందర్భంగా స్పీకర్ మాట్లాడారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఎన్‌టిఆర్, ఇందిరాగాంధీ కూడా ఓడిపోయారని తెలిపారు. అయినా బాధ్యతగా వ్యవహరించారని చెప్పారు. అలా చేయకుండా బయట తిరుగుతూ బెదిరింపుకు దిగడం ఏం ప్రజాసామ్యం అన్నారు. సభకు వచ్చి ప్రజా సమస్యలపై నిలదీయాలని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి రాకపోగా తన పార్టీ ఎమ్మెల్యేలను కూడా రానీయడం లేదని పేర్కొన్నారు. ఇలాంటి పద్ధతులను ప్రజలు అంగీకరించరని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో గౌతు లచ్చన్న జనతా పార్టీలో ఉంటూ ఆయన పార్టీలో ఎమ్మెల్యేలు బయటకు వెళ్లిపోతే ప్రతిపక్షనేతగా తాను అర్హుడిని కాదంటూ ప్రతిపక్ష పార్టీకి రాజీనామా చేసి వెళ్లిపోయారని అన్నారు. అప్పట్లో 60 మంది ఎమ్మెల్యేలు గెలిస్తే ప్రతిపక్ష హోదా సరిపోయిందని తెలిపారు. అయినా ఆయన్ను ప్రతిపక్షనేతగా దిగిపోవాలని ఎవరూ కోరలేదని, తనను కాదని ఎమ్మెల్యేలు వెళ్లిపోతే తనకు అర్హతలేదని సభలో ప్రకటించి గౌరవం నిలబెట్టుకున్నారని అన్నారు. ప్రస్తుత జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష హోదాకు అవసరమైన సభ్యులు లేకుండా ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని కోర్టుకు వెళ్లాడని తెలిపారు. అయినా భయపడేది లేదని, అసెంబ్లీకి కొన్ని నియమ నిబంధనలు ఉన్నాయని, వాటికి అనుగుణంగా వ్యవహరిస్తానని చెప్పారు. ప్రజలు వారి పిల్లల భవిష్యత్ ముఖ్యమని, ఇలాంటి బెదిరింపులు సరికాదని సూచించారు.

చిరంజీవిని అవమానించింది నిజం

- అసెంబ్లీలో బాలకృష్ణ ఆగ్రహం
- మాజీమంత్రి కామినేనిని ఉద్దేశించి నాన్సెన్స్ అంటూ వ్యాఖ్య

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గత ప్రభుత్వ హయాంలో సిఎంను కలవడానికి వెళ్లిన సమయంలో చిరంజీవి గట్టిగా అడిగితే వచ్చాడన్నది నిజం కాదని హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ అన్నారు. లాఅండ్‌ఆర్డర్‌పై చర్చ జరుగుతున్న సమయంలో కైకలూరు బిజెపి ఎమ్మెల్యే మాజీ శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ చిరంజీవి గట్టిగా పిలిస్తే సిఎం వచ్చాడని తెలిపారు. దీనిపై బాలకృష్ణ మాట్లాడుతూ కామినేని అసత్యాలు మాట్లాడుతున్నారని, అసలు చిరంజీవి పిలిస్తే సిఎం వచ్చాడన్నది సరికాదని తెలిపారు. ఆ సమయంలో చిరంజీవిని అప్పటి ప్రభుత్వం అవమానించిందన్నది నిజమని చెప్పారు. ప్రస్తుతం ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సభ్యులను ఎంపిక చేయాలని నిర్ణయించి లిస్టు రాశారని, దానిలో తనపేరుతో తొమ్మిదోస్థానంలో పెట్టారని అన్నారు. దీనిపై తాను మంత్రి కందుల దుర్గేష్‌ను కూడా ప్రశ్నించానని మంత్రివైపు వేలు చూపుతూ మాట్లాడారు. ఎవడువాడు లిస్టు తయారు చేసిందని కూడా ప్రశ్నించానని పేర్కొన్నారు. చివరికి సారీ, క్లారిఫై చేస్తున్నా అంటూ కూర్చునే సమయంలో నాన్సెన్స్ అంటూ బిజెపి సభ్యులు కామినేనిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి సమక్షంలో ఇలా వ్యాఖ్యానించడంతో సభలో చర్చనీయాంశం అయింది.

ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక కేసుల్లో

రాజకీయ జోక్యం వద్దు

- జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి
- కెవిపిఎస్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక కేసుల్లో రాజకీయ జోక్యం నివారించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, దాడి జరిగిన వెంటనే ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి లోకనాధం డిమాండ్ చేశారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార బాధితులతో సంఘం సహాయ కార్యదర్శి ఎండి ఆనంద్‌బాబు అధ్యక్షతన విజయవాడ ధర్నా చౌక్‌లో గురువారం ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా లోకనాధం మాట్లాడుతూ.. ఎస్‌సి, ఎస్‌టిలపై దాడులు పెరుగుతున్నాయని, నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. ముద్దాయిలను కాపాడేందుకు ఉన్న ఆతృత బాధితులకు రక్షణ కల్పించడంలో లేదని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార కేసులపై రాష్ట్ర హై కోర్టు ఇచ్చిన తీర్పు సరైంది కాదని, తీర్పును వెనక్కి తీసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 16 నెలలవుతున్నా ముఖ్యమంత్రి దళిత సమస్యలపై మాట్లాడపోవడం విచారకరమన్నారు. మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనే దళితులపై దాడులు జరుగుతుంటే పట్టించుకోవడం లేదని వాపోయారు.

కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ.. ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల్లో పాలకుల జోక్యం అధికంగా ఉండటంతో బాధితులకు న్యాయం జరగడం లేదన్నారు.

విజయవాడ ధర్నా చౌక్‌లో మాట్లాడుతున్న లోకనాధం

ఈ ఘటనల్లో అసలైన నింధుతులను మినహాయించి, ఇతరులపై కేసులు నమోదు చేస్తున్నారని చెప్పారు. ఈ కేసులను డిఎస్పి స్థాయి అధికారి విచారణ చేయాల్సి ఉండగా, అలా జరగడం లేదన్నారు. ప్రతి మూడు మాసాలకు వివిధ స్థాయిల్లో మానిటరింగ్ కమిటీల సమావేశం జరగాల్సి ఉన్నా, సమావేశాలు నిర్వహించడం లేదని తెలిపారు. ఈ కేసులకు సంబంధించి అనేక సమస్యలను బాధితులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

ఎపి రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు మాట్లాడుతూ.. సమాజంలో దళిత, గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, సమస్యలపై పోరాటం చేస్తున్న బాధితులతో పాటు కలిసి పోరాడేందుకు రైతు సంఘం సిద్ధంగా ఉందన్నారు. దళిత బహుజన ఫ్రెంట్ నాయకులు కొరివి వినియ్ కుమార్ మాట్లాడుతూ..దేశంలో 100 కేసులు నమోదైతే 4 కేసుల్లో మాత్రమే నిందితులకు శిక్ష పడుతోందని, దళితులు సంఘటితమై పోరాటాలు చేయాలని కోరారు.

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర నాయకులు సంపర రమేష్ మాట్లాడుతూ.. దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా దళిత వ్యక్తి నియమితులయ్యారని, ఆయన మహారాష్ట్ర పర్యటనకు వెళితే ప్రోటోకాల్ ప్రకారం హాజరు కావాల్సిన అధికారులు హాజరు కాలేదన్నారు. ఈ సంఘటన దళితుల పట్ల వివక్ష ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. అట్రాసిటీ కేసులు ఎదుర్కోవాలంటే కెవిపిఎస్ వంటి సంస్థల అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐలు నాయకులు రాజారత్నం, దళిత హక్కుల పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, లంబాడి హక్కుల పోరాట సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వై.చంద్రనాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, టియుసిఐ నాయకులు మరీదు ప్రసాద్‌బాబులు మాట్లాడారు.

ఈ సందర్భంగా తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కర్నూలు, ప్రకాశం, అనంతపురం, నెల్లూరు, కాకినాడ, గుంటూరు, ఏలూరు, పల్నాడు జిల్లాలకు చెందిన బాధితులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను న్యాయవాదుల ముందు వెల్లడించారు. న్యాయవాదులు సంపర శ్రీనివాస్, శ్యామ్, సుధీర్, రాఘవులు సమస్యలు నమోదు చేసుకుని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శులు బి.రఘురామ్, క్రాంతిబాబు, ఆలూరు తిరుపాల్, జి.నటరాజ్, జిఆర్కే ఫౌండేషన్ నాయకులు గోళ్ల నారాయణరావు, స్మశాసన స్థల వృత్తిదారర్ల సంఘం రాష్ట్ర నాయకులు జి.అరుణ, రాజేష్, జె.రాంబాబు, సిహెచ్.శ్రీనివాసరావు, విజయ్, దేవసహాయం, చిరంజీవి, జక్రయ్య తదితరులు పాల్గొన్నారు.



వెంకటాద్రి వసతి నిలయాన్ని ప్రారంభిస్తున్న ఉపరాష్ట్రపతి

తిరుమలలో 'వెంకటాద్రి' వసతి నిలయం

- క్యూలైన్ల నిర్వహణకు కమాండ్ కంట్రోల్ సెంటర్
- ఉప రాష్ట్రపతితో కలిసి సిఎం ప్రారంభోత్సవాలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే యాత్రికులకు వసతి సముదాయం 'వెంకటాద్రి (పిఎసి-5)'ను, యాత్రికుల రద్దీ, క్యూలైన్ నిర్వహణ, తక్షణ సమస్యల నివారణా చర్యల పర్యవేక్షణకు సమీకృత కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్‌తో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం ప్రారంభించారు.

ఎలాంటి ముందస్తు బుకింగ్ లేకుండా వచ్చిన యాత్రికులకు వసతి కల్పించేందుకు రూ.102 కోట్ల వ్యయంతో పిఎసి-5 వసతి సముదాయాన్ని టిటిడి అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ భవనం ద్వారా ఒకేసారి నాలుగు వేల మంది యాత్రికులకు ఉచిత వసతి సౌకర్యం కల్పించేలా నిర్మించారు. 16 డార్మిటరీలు, 2400 లాకర్లు, 24 గంటలూ వేడినీటి సదుపాయం అందుబాటులో ఉంటుంది. ఒకేసారి 80 మంది యాత్రికులు తలనీలాలు సమర్పించేలా కల్యాణకట్టనూ ఈ ప్రాంగణంలోనే ఏర్పాటు చేశారు. తొలి వసతి బుకింగ్ టోకెన్‌ను ఓ యాత్రికురాలికి సిఎం చంద్రబాబు అందించారు. తిరుమల పోటులో ప్రసాదం తయారీ కోసం వినియోగించే సార్టింగ్ యంత్రాలను ప్రారంభించారు. వేస్ట్ కలెక్షన్ యంత్రాన్ని రాధాకృష్ణ, చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... తిరుమల కొండపైకి నిషేధిత వస్తువులు తీసుకురాకుండా అలిపిరి వద్దే నిలువరించేలా ఈ కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచే టెక్నాలజీ సాయంతో పర్యవేక్షించాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానించిన సిసి కెమెరాల సాయంతో అలిపిరి నుంచే రద్దీ హీట్ మ్యాప్‌లను గుర్తించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీవారి ఏడుకొండలు ఏడు రంగుల్లో గ్రీనరీ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు టిటిడి నిర్వహణలోని అన్ని దేవాలయాలనూ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి, ఐటి మంత్రి నారా లోకేష్, రెవెన్యూ శాఖ మంత్రి సత్యప్రసాద్, టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఉపరాష్ట్రపతి, నారా చంద్రబాబునాయుడుకు జిల్లా నేతలు వీడ్కోలు పలికారు.

బ్రహ్మోత్సవాల రెండో రోజు ఉదయం చిన్నశేషవాహనం, రాత్రి హంసవాహనంపై మలయప్పస్వామిని ఊరేగించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

శ్రీవారి వేషధారణలో కళాకారులు

కెజిహెచ్‌లో సిబిఐ సోదాలు

- రీతూ సాహూ మృతి కేసులో దూకుడు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

విశాఖ కెజిహెచ్‌లో గురువారం సిబిఐ అధికారులు సోదాలు నిర్వహించారు. పశ్చిమ బెంగాల్ విద్యార్థిని రీతూ సాహూ అనుమానాస్పద మృతి కేసు దర్యాప్తులో దూకుడు పెంచారు. విశాఖలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి ద్వారకానగర్‌లోని ఓ హాస్టల్‌లో విద్యార్థి రీతూ సాహూ రెండేళ్ల క్రితం అనుమానాస్పదంగా మరణించారు. ఈ కేసు అప్పట్లో సంచలనం సృష్టించింది. తన కుమార్తెది అనుమానాస్పద మృతి కాదని, హత్యేనని ఆమె తలిదండ్రులు ఆరోపిస్తూ ఎపితో పాటు పశ్చిమ బెంగాల్ సిఎంకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేశారు. ఈ నేపథ్యంలో కేసును సిబిఐకి అప్పగించారు. ఈ క్రమంలో గురువారం సిబిఐ అధికారులు విశాఖ కెజిహెచ్‌లో సోదాలు నిర్వహించారు. ఆరుగురు వైద్యుల బృందం ఇచ్చిన నివేదికపై ప్రశ్నించారు.

డిసిఎస్ ఆర్ఎంఒ ఇవ్వవలసిన రిపోర్టును జూనియర్ వైద్యుడు ఇవ్వడంతో అప్పట్లో నెలకొన్న వివాదంపైనా ఆరా తీశారు. అప్పటి సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్ కుమార్ పేషీలో ఉన్న జూనియర్ డాక్టర్ సంతకం ఎలా చేశారని, ప్రాథమిక వైద్యం అందించిన ఆసుపత్రిని ఎందుకు తనిఖీ చేయలేదని ప్రశ్నలు సంధించారు. విద్యార్థిని మరణ ధ్రువీకరణ పత్రం మంజూరుపైనా సిబిఐ అధికారులు ఆరా తీశారు. మరోమారు పూర్తిస్థాయిలో నివేదిక కోరినట్టు తెలిసింది. ఇంటర్ విద్యార్థిని రీతూ సాహూ పోస్టుమార్టం డేటాను కూడా సిబిఐ అధికారులు పరిశీలించినట్టు సమాచారం.

స్థానికత కింద ఎంబిబిఎస్ సీట్లు కేటాయించాలి

- కర్నూలు కలెక్టరేట్ ఎదుట నీట్ విద్యార్థుల ఆందోళన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

తెలంగాణలో ఇంటర్మీడియట్ పూర్తిచేసిన ఎపి విద్యార్థులకు స్థానికత క్యాటగిరి కింద ఎంబిబిఎస్ సీట్లను కేటాయించాలని కోరుతూ కర్నూలు కలెక్టరేట్ వద్ద గురువారం నీట్ విద్యార్థులు ఆందోళన చేశారు. ఆందోళనకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తరపున జిల్లా కార్యదర్శి రంగప్ప మద్దతు తెలిపి మాట్లాడారు. ఒకటి నుండి పది వరకు మన రాష్ట్రంలోనే చదువుకొని తెలంగాణలో ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులకు టిడిపి కూటమి ప్రభుత్వం స్థానిక కోటా కింద ఎంబిబిఎస్ సీట్లను కేటాయించడంలేదని తెలిపారు. తెలంగాణలోనూ స్థానికత కింద వారిని తీసుకోవడంలేదన్నారు. రెండు రాష్ట్రాల్లో ఈ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని తెలిపారు. వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకొని ఇలాంటి విద్యార్థులందరికీ స్థానికత కోట కింద ఎంబిబిఎస్ సీట్లను కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలకు తీవ్ర అన్యాయం జరుగుతునా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని తమ పిల్లలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాయలసీమ యూనివర్సిటీ కన్వీనర్ రామకృష్ణ, నాయకులు సందీప్ నాయక్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నీట్ విద్యార్థులు చేపట్టిన ఆందోళనలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగప్ప

మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలి

- రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్

ప్రజాశక్తి - కాకినాడ

పిపిపి విధానంలో కాకుండా ప్రభుత్వమే మెడికల్ కాలేజీలను నిర్వహించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాకినాడలోని ఎపిఎన్‌జిఒ హోమ్‌లో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సిహెచ్.గోపినాథ్ మాట్లాడుతూ.. గతంలో ఎన్ఆర్ఐ సీట్ కోటా రద్దు చేశారని, తాను చదువుతున్న రోజుల్లో యూజర్ ఛార్జీలు ప్రవేశపెడితే ప్రజలు పెద్దఎత్తున నిరసన తెలియజేశారని గుర్తు చేశారు. వైద్య వ్యవస్థ ప్రభుత్వం ఆధీనంలో ఉంటే ఒక రకంగా, ప్రయివేటు వారి చేతుల్లో ఉంటే మరోరకంగా ఉంటుందని చెప్పారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... కార్పొరేట్ శక్తులకు వైద్య విద్యను తాకట్టు పెట్టేందుకే టిడిపి కూటమి సర్కారు పిపిపి విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పిట్టా వరప్రసాద్ మాట్లాడుతూ... ఇప్పటికే రిజర్వేషన్‌లు సక్రమంగా అమలు కావడం లేదని, పిపిపితో మొత్తానికి ఎసరు పెడుతున్నారన్నారు. సిపిఐ లిబరేషన్ జిల్లా నాయకులు సిహెచ్.నాగేశ్వరరావు మాట్లాడుతూ..టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యం నుంచి తప్పుకునేందుకు ఇలాంటి పద్ధతులను వ్యవహరిస్తోందని విమర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాద్ మాట్లాడుతూ... రూ.మూడు లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో రూ.ఎనిమిది వేల కోట్లు ఖర్చు పెట్టి కాలేజీలు కట్టలేక పిపిపి విధానం తీసుకువచ్చామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు మాట్లాడుతూ... పిపిపి విధానంతో సామాన్య విద్యార్థులకు వైద్య విద్య కలగానే మిగిలిపోతుందన్నారు. జెవివి జిల్లా కార్యదర్శి వర్మ మాట్లాడుతూ.. హైవే నిర్వహణలో పిపిపి పద్ధతి వల్ల ప్రజలపై పడిన భారాలను చూశామని, ఇప్పుడు మెడికల్ కళాశాలల పరిస్థితి కూడా అలాగే ఉంటుందన్నారు. దళిత్ ఉద్యమ సీనియర్ నాయకులు అయితబత్తుల రామేశ్వరావు మాట్లాడుతూ... మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణపై ప్రజలను చైతన్య పరచడానికి కార్యాచరణకు సిద్ధం కావాలని కోరారు. ప్రభుత్వమే మెడికల్ కాలేజీలు నడపాలని, పిపిపి విధానాన్ని వెనక్కి తీసుకోవాలని సమావేశం తీర్మానించింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం, ఇతర ప్రజా, కార్మిక, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న పలువురు వక్తలు

ఎయు గేటు వద్ద ఆందోళనకు దిగిన విద్యార్థులు

తీవ్ర అస్వస్థతతో ఎయు విద్యార్థి మృతి

- 'వర్సిటీ' అంబులెన్స్‌లో ఆక్సిజన్ లేకే చనిపోయాడంటూ విద్యార్థుల ఆందోళన

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో బిఎడ్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థి శాతవాహన హాస్టల్‌లో తీవ్ర అస్వస్థతకు గురై సకాలంలో వైద్యం అందక మృతి చెందారు. ఆగ్రహించిన విద్యార్థులు వైస్‌ఛాన్సలర్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. తోటి విద్యార్థుల కథనం ప్రకారం... గురువారం ఉదయం 7.30 గంటల సమయంలో ఎయు శాతవాహన హాస్టల్‌లో విజయమూరి వెంకట సాయి మణికంఠ (25) బాత్రూంలో కుప్పకూలిపోయారు. విద్యార్థులు వెంటనే స్పందించి యూనివర్సిటీ అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. అది రాగానే ఎక్కించారు. ఆ సమయంలో మణికంఠ తనకు ఊపిరి అందడం లేదని చెప్పారని, అంబులెన్స్‌లో ఆక్సిజన్ లేదని సిబ్బంది చెప్పారని ఎయు విద్యార్థులు చెబుతున్నారు. ఎయు డిస్పెన్సరీకి తీసుకెళ్లగా, అక్కడా కనీస సౌకర్యాలు కరువయ్యాయి. ఎప్పటి నుంచో అక్కడ వైద్యుడు లేరు. చివరకు కెజిహెచ్‌కు ఆ విద్యార్థిని తరలించారు. వైద్యం అందించడంలో జరిగిన జాప్యం వల్ల కెజిహెచ్‌కు తరలించేసరికే మణికంఠ మృతి చెందారు. ఫిట్స్ రావడంతో ఆయన చనిపోయినట్లు అక్కడి వైద్యులు ధ్రువీకరించారు.

విద్యార్థుల ఆందోళన

ఎయు డిస్పెన్సరీలో వైద్య సదుపాయాలు, వైద్యులు లేకపోవడం, అంబులెన్స్‌లో ఆక్సిజన్ కొరవడడం వల్లే విద్యార్థి మృతి చెందాడంటూ తోటి విద్యార్థులు ఉదయం పది గంటల నుంచి ఎయు ప్రధాన గేటును మూసివేసి ఆందోళనకు దిగారు. వైస్‌ఛాన్సలర్ రాజశేఖర్ వచ్చి డిస్పెన్సరీని ఆధునీకరిస్తామని, వైద్యుడిని యుద్ధప్రాతిపదికన నియమిస్తామని హామీ ఇచ్చినప్పటికీ విద్యార్థులు శాంతించలేదు. విద్యార్థి మృతికి బాధ్యత వహిస్తూ విసి రాజీనామా చేయాలని పెద్దపెట్టున నినదించారు. రాత్రి వరకూ ఆందోళన కొనసాగిస్తున్నారు. మృతి చెందిన విద్యార్థికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యాన సాగిన ఈ ఆందోళన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నా రామచంద్రయ్య ఇంట్లో తీవ్ర విషాదం

- రోడ్డు ప్రమాదంలో అల్లుడు, మనవరాలు మృతి

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం)

ప్రముఖ రాజకీయ నాయకుడు, కూటమి నేత అన్నా రామచంద్రయ్య యాదవ్ ఇంట్లో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. ఆయన పెద్ద కుమార్తె, తిరుపతి నగరపాలక సంస్థ 49వ డివిజన్ కార్పొరేటర్ అన్నా సంధ్య యాదవ్, ఆమె భర్త డాక్టర్ వెంకట కిషోర్, కుమార్తె అశ్వినందిని, కుమారుడుతో కలిపి ఏడుగురు కుటుంబసభ్యులు గుంటూరులో జరిగే ఓ నిశ్చితార్థ వేడుకకు తిరుపతి నుంచి కారులో బయలుదేరారు. గుంటూరు జిల్లా చిలకలూరిపేట రూరల్ మండలం తాతపూడి గ్రామం వద్దకు రాగానే కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. కారు నడుపుతున్న వెంకటకిషోర్ (42) ఘటనాస్థలంలోనే మరణించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అశ్వినందిని (7) మృతి చెందారు. మిగిలిన వారికి స్వల్ప గాయాలయ్యాయి. మృతదేహాలను వైసిపి ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇన్చార్జి భూమన కరుణాకర్ రెడ్డి, బిసి సంఘం నాయకులు వెంగళరావు, అఖిల భారతీయ యాదవ మహాసభ నాయకులు శంకర్ యాదవ్, పలువురు ప్రముఖులు సందర్శించి, నివాళు లర్పించారు. కార్పొరేటర్ డాక్టర్ సంధ్య త్వరగా కోలుకోవాలని మేయర్ శిరీష ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాగా వెంకటకిశోర్ తిరుపతి స్విమ్స్ ఆస్పత్రిలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

పని ఎక్కువ.. పైసలు తక్కువ

- పండుగ రోజుల్లో గిగ్ వర్కర్లపై భారం
- పని గంటల పెంపు

న్యూఢిల్లీ : ఇ-కామర్స్, డెలివరీ వేదికల్లో పని చేసే గిగ్ వర్కర్ల జీవితాలు చాలా దుర్భరంగా ఉన్నాయి. దసరా, దీపావళి పండగల సందర్భంగా ఆన్‌లైన్ విక్రయాలు, సరఫరాలు చాలా పెరిగాయి. ఒకప్పుడు పండుగ రోజుల్లో డెలివరీ వర్కర్లకు తక్కువ గంటల పని, స్థిరమైన ఆదాయాన్ని అందించే అవకాశంగా ఉండేవి. కానీ ఇప్పుడు అవి అత్యంత బిజీగా, ఒత్తిడితో కూడిన పరిస్థితులుగా మారాయి. మూడు సంవత్సరాల క్రితం, డెలివరీ వర్కర్లు ఒక రోజులో సుమారు 20 ఆర్డర్లతో రూ.600-800 సంపాదించగలిగేవారు. ఈ ఏడాది చాలామంది 14-15 గంటలు పనిచేసి, దాదాపు రెట్టింపు ఆర్డర్లను పూర్తి చేసినప్పటికీ, దాదాపు అదే మొత్తాన్ని మాత్రమే సంపాదిస్తున్నారు.

దేశంలో 2020-21 నాటికి 77 లక్షల మంది గిగ్ వర్కర్లు పని చేస్తున్నారని నీతి అయోగ్ వెల్లడించింది. ఇది గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25 నాటికి 1.2 కోట్లకు చేరారని అంచనా. 2029-30 నాటికి 2.35 కోట్లకు చేరొచ్చని తెలిపింది.

ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు

- ఆర్థిక భద్రత లేకపోవడం ప్రధాన ఆందోళనగా ఉంది.
- ప్రావిడెంట్ ఫండ్ వంటి దీర్ఘకాలిక ప్రయోజనాలు లేకపోవడం.
- శాశ్వత ఉద్యోగ అవకాశాలు తక్కువ.
- రిఫెరల్ బోనసలు, అధిక గంటల వేతనాల్లో అసమానతలు.
- పరిమితంగా సెలవులు.

ప్రస్తుత పండుగ సీజన్‌లో వివిధ ప్లాట్‌ఫారమ్‌లు 2.50 లక్షల మంది కంటే ఎక్కువ సీజనల్ వర్కర్లను నియమించుకున్నాయని అంచనా. ఈ సంఖ్య గత సంవత్సరం కంటే 20-25 శాతం ఎక్కువ. కంపెనీలు ఈ పెరుగుదలను సంబరంగా జరుపుకుంటున్నప్పటికీ, వర్కర్లు మాత్రం ఆర్డర్‌కు తగ్గిన చెల్లింపులు లేకపోవడంతో పాటుగా పెరిగిన పని భారాన్ని సతమతవుతోన్నారు. ఉద్యోగ నియామకాలకు కంపెనీలకు సాయం చేసే స్టాఫింగ్ సంస్థల డేటా ప్రకారం.. పండుగ వారాల్లో గిగ్ వర్కర్లు సాధారణ రోజులతో పోలిస్తే 60-80 శాతం ఎక్కువ ఆర్డర్లను డెలివరీ చేస్తారు. మరోవైపు గత సంవత్సరంతో పోలిస్తే ఆర్డర్‌కు చెల్లించే మొత్తం 25 శాతం వరకు తగ్గిందని ఆ రంగంలో పని చేసే వారు గగ్గోలు పెడుతున్నారు. బయట ఉపాధి లేక ఈ రంగంపైన ఆధారపడే గిగ్‌వర్కర్లు పెరగడంతో కంపెనీలు అదను చూసి ఆర్డర్‌కు చెల్లించే రేట్లను మరింత తగ్గించాయి.

సాధారణ రోజుల్లో గిగ్ వర్కర్లు 12-18 ఆర్డర్లను కలిగి ఉంటే.. పండుగ సీజన్‌లో ఇది 22-32కు చేరిందని అడెకో ఇండియా డైరెక్టర్, జనరల్ స్టాఫింగ్ హెడ్ దీపేష్ గుప్తా తెలిపారు. క్విక్ కామర్స్‌లో ఆర్డర్‌కు చెల్లించే రేట్లు గణనీయంగా తగ్గాయన్నారు. 2024లో రూ.34 నుండి రూ.42 వరకు ఉన్న చెల్లింపులు 2025లో రూ.22-30కి తగ్గాయని గుప్తా తెలిపారు. కొన్ని ప్లాట్‌ఫారమ్‌లు ఒక్కో డెలివరీకి రూ.15-25 మాత్రమే చెల్లిస్తున్నాయన్నారు. పీక్ అవర్స్‌లో రూ.13-15 సర్జ్ బోనస్‌లు అందిస్తున్నాయన్నారు. కానీ భారీ ట్రాఫిక్ కారణంగా వర్కర్లు పూర్తి చేయగల ఆర్డర్ల సంఖ్య తగ్గడంతో ఈ ప్రయోజనాలతో పెద్ద ప్రయోజనం లేదని అంటున్నారు.

పని గంటలపై ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని టీమ్‌లీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణియన్ అనంత నారాయణన్ పేర్కొన్నారు. సాధారణంగా 8-10 గంటలతో పోల్చితే పండుగ సీజన్‌లో షిఫ్ట్‌లు 12-14 గంటలకు పెరిగాయన్నారు. తక్కువ చెల్లింపు, అధిక పని గంటలు గిగ్ వర్కర్లను ఆందోళన గురి చేస్తోన్నాయన్నారు.

ఫార్మా రాజధానిగా హైదరాబాద్

- బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ ఎమ్‌డి

హైదరాబాద్ : భారత ఫార్మా రంగ రాజధానిగా హైదరాబాద్ నిలిచిందని ప్రముఖ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్ సంస్థ బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బిసిజి) ఇండియా ఎమ్‌డి వికాశ్ అగర్వాల్ అన్నారు. హైదరాబాద్‌లో నూతన కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వినియోగదారుల పరిధి పెరుగుతున్న నేపథ్యంలో బిసిజి తన సేవలను పలు నగరాలకు విస్తరిస్తోందని, ముంబై, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై తర్వాత ఇప్పుడు హైదరాబాద్‌లో కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. ఫార్మా ఉత్పత్తులలో మూడింటిలో ఒక వంతు, ఎగుమతులలో ఐదింటిలో ఒక్క వాటా కలిగి ఉందన్నారు. తెలంగాణ జిఎస్‌డిపిలో తయారీ రంగం 19.5 శాతం వాటా కలిగి ఉందన్నారు. ఇది జాతీయ సగటు 17.7 శాతం కంటే ఎక్కువన్నారు.

వరసగా ఐదోరోజూ నష్టాల్లోనే..

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఐదోరోజూ గరువారం కూడా నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ 25వేల దిగువకు చేరింది. గురువారం నిఫ్టీ 166.05 పాయింట్ల నష్టంతో 24,890.85 వద్ద ముగిసింది. అలాగే సెన్సెక్స్ ఉదయం 81,574.31 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,715.63) నష్టాల్లో ప్రారంభమైంది. ప్రారంభంలో కాసేపు లాభాల్లోకి వచ్చినా రోజంతా నష్టాల్లోనే కదలాడింది. చివరికి 555.95 పాయింట్ల నష్టంతో 81,159.68 వద్ద స్థిరపడింది.

సెన్సెక్స్ 30 సూచీలో బిఇఎల్, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు మినహా మిగిలిన షేర్లు నష్టాలు చవిచూశాయి. ట్రెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, టీసీఎస్, ఏషియన్ పెయింట్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఆసియా మార్కెట్‌ల్లో జపాన్ మినహా మిగిలిన మార్కెట్‌లు నష్టాల్లో ముగిశాయి. యూరోపియన్ మార్కెట్‌లు నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 69 డాలర్లు, బంగారం ఔన్సు 3758 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

మదుపర్ల సంపదగా భావించే బిఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.3 లక్షల కోట్లు క్షీణించి రూ.457.4 లక్షల కోట్లకు చేరింది. విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు, హెచ్-1బీ వీసా రుసుము పెంపు, ట్రంప్ సుంకాలు వంటి ఆందోళనల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలూ ప్రభావం చూపాయి.

రామ్‌రాజ్ కాటన్ నుంచి గ్రాండ్ ఫెస్టివ్ కలెక్షన్

హైదరాబాద్: దసరా సీజన్ దగ్గరపడుతున్న తరుణంలో రామరాజ్ కాటన్ కొత్త 'గ్రాండ్ ఫెస్టివ్ కలెక్షన్'ను ఆవిష్కరించినట్లు ఆ సంస్థ ఛైర్మన్ కె.ఆర్. నాగరాజన్ తెలిపారు.

దశాబ్దాలుగా, రామ్‌రాజ్ కాటన్ ఆధునిక అవసరాలకు అనుగుణంగా స్వదేశీ వారసత్వాన్ని గౌరవిస్తోందని అన్నారు. కేవలం వస్త్రధారణగానే కాకుండా చక్కదనం, వారసత్వం, ఆనందకరమైన వేడుకల ప్రతీకగా మారతయన్నారు.

సంపాదకీయం

ఆగ్రహ జ్వాల

లడఖ్‌కు తక్షణం రాష్ట్ర హోదా కల్పించాలని, ఆరో షెడ్యూల్లోకి చేర్చి, భూములకు రాజ్యాంగబద్ధమైన రక్షణ కల్పించాలని కోరుతూ లేహ్‌లో పెల్లుబికిన జనాగ్రహం ఆకస్మిక పరిణామం కాదు. దాదాపు ఐదేళ్లుగా వ్యక్తమవుతున్న స్థానిక ప్రజల ఆకాంక్షలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో- యువతలో చోటు చేసుకున్న అసంతృప్తికి, ఆగ్రహానికి అది దర్పణం. బుధవారం నాటి సంఘటనల్లో నలుగురు నిరసనకారులు మృతి చెందటం, 80 మంది వరకూ గాయపడడం, కొన్ని ప్రభుత్వ, ప్రయివేటు ఆస్తులు ధ్వంసం కావటం విచారకరం. కేంద్ర ప్రభుత్వం తన నిర్లక్ష్యాన్ని వీడి, నిరాహార దీక్ష చేపట్టిన ఉద్యమకారులతో ముందుగానే చర్చలు జరిపి ఉంటే - ఈ అవాంఛనీయ సంఘటనలు జరిగి ఉండేవి కావు.

2019 ఆగస్టు ఐదో తేదీన మోడీ ప్రభుత్వం పెద్దఎత్తున కేంద్ర బలగాలను మోహరించి, వివిధ పార్టీ నాయకులను, ప్రజాప్రతినిధులను వారి నివాసాల్లోనే నిర్బంధించి- జమ్ము కాశ్మీర్‌కు స్వయంప్రతిపత్తిని కల్పించే 370 అధికరణాన్ని రద్దు చేసింది. ఒక్క ప్రకటనతో జమ్ము కాశ్మీర్‌ని మూడు ముక్కలు చేసింది. దీనిపై ఏ ఒక్క నిరసన స్వరమూ వినపడకుండా సమాచార వ్యవస్థను స్తంభింపజేసింది. రాష్ట్ర హోదాని, స్వయంప్రతిపత్తిని రద్దు చేయడం అన్యాయమని అభిప్రాయపడ్డ ప్రతి ఒక్క పౌరుడినీ దేశద్రోహిగా తూలనాడేంత వాతావరణాన్ని సృష్టించింది. ఈ చర్యల పట్ల ఆ ప్రాంత ప్రజలు ఏమనుకుంటున్నారో, ఎలా స్పందిస్తున్నారో దేశానికి తెలియనీయకుండా - తానేం అనుకుంటుందో దానినే కాశ్మీర్ జన హృదయంగా ఊదరగొట్టింది. వాస్తవంగా జమ్ము, కాశ్మీర్, లడఖ్ ప్రజలు ఏం కోరుకుంటున్నారో- లేహ్ పట్టణ వీధుల్లో ప్రవహించిన యువజనాగ్రహం, వారి గొంతుల్లో ప్రతిధ్వనించిన నినాదాల హోరూ ప్రపంచానికి చాటి చెబుతున్నాయి.

370 అధికరణం రద్దు తరువాత - మోడీ ప్రభుత్వం ఆ ప్రాంత అభివృద్ధికి పఠించిన మంత్రాల్లో ఒకటి : అక్కడ ఎవరైనా భూములు కొనుక్కోవచ్చని; దేశంలోని ఎక్కడివారైనా అక్కడ స్థిరపడొచ్చని. ఉన్న రక్షణలను కుప్పకూల్చి, కార్పొరేట్లకు కొమ్ము కాసే ఈ చర్య అక్కడి ప్రజలకు ఎలా ప్రయోజనకారి అవుతుంది? ఇదే తొలి ప్రశ్నగా లడఖ్ యువత 2020లోనే ఉద్యమాన్ని ప్రారంభించింది. 85 శాతానికి పైగా గిరిజనులు నివసిస్తున్న లడఖ్ ప్రాంతాన్ని ఆరో షెడ్యూల్లో చేర్చి, భూములు అన్యాక్రాంతం కాకుండా రాజ్యాంగ రక్షణ కల్పించాలని కోరుతోంది. భూములు, ఉద్యోగాలు, ఉపాధి స్థానికుల నుంచి చేజారిపోకుండా చూడాలని; యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్యమిస్తోంది. దరిమిలా 2023లో ఏర్పడ్డ నిత్యానంద రాయ్ కమిటీ ముఖ్య డిమాండ్లను పట్టించుకోకుండా- స్థానికులకు 85 శాతం ఉద్యోగాలు, భాషల గుర్తింపు, స్థానిక సంస్థల్లో మహిళలకు మూడో వంతు స్థానాలు వంటి కంటితుడుపు చర్యలను ఈ ఏడాది జూన్ 3వ తేదీన ప్రకటించింది. అసలు డిమాండ్లను పక్కన పెట్టటాన్ని లేహ్ అపెక్స్ బాడీ, కార్గిల్ డెమోక్రటిక్ అలయెన్స్ వంటి సంస్థలు తీవ్రంగా నిరసించాయి. అప్పటినుంచీ వివిధ రూపాల్లో తమ ఆందోళనను కొనసాగిస్తున్నాయి. సెప్టెంబరు 10 నుంచి పర్యావరణ ఉద్యమ నాయకులు సోనమ్ వాంగ్‌చుక్, తాషి డోల్మా సహా 15 మంది నిరాహార దీక్ష చేస్తున్నారు. ఆరోగ్యం క్షీణిస్తుందన్న పేరుతో మంగళవారం రాత్రి పోలీసులు మోహరించి, వాంగ్‌చుక్, తాషి డోల్మా లను బలవంతంగా ఆసుపత్రికి తరలించారు. చర్చలకు జాప్యం చేయటంతో పాటు దౌర్జన్యకరంగా దీక్షలను భగ్నం చేసేందుకు కేంద్రం పూనుకోవటంతో యువతలో ఆవేదన కట్టలు తెంచుకొంది. బుధవారం నాడు నిరసన ప్రదర్శనకు పిలుపునివ్వగా, వేలాదిమంది తరలివచ్చారు. వారు నిరాహార దీక్షా శిబిరం వైపు వెళుతున్న సందర్భంలో పోలీసులు అడ్డుకోవడంతో నిరసన దారి మళ్లి, హింసాత్మకంగా మారింది.

పరిస్థితి మరింత అదుపు తప్పకుండా తమ నిరాహార దీక్షలను విరమిస్తున్నట్టు వాంగ్‌చుక్ ప్రకటించటం సంయమనంతో కూడిన చర్యే. అదేవిధంగా లడఖ్ ప్రజల న్యాయబద్ధమైన డిమాండ్లను నెరవేర్చటానికి కేంద్ర ప్రభుత్వం తక్షణం పూనుకోవాలి. ఇతర గిరిజన ప్రాంతాల వలె లడఖ్‌ను ఆరో షెడ్యూల్లో చేర్చటం, రాష్ట్ర హోదా కల్పించి, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం, ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ నియామకాలు జరపటం వంటి న్యాయబద్ధమైన డిమాండ్లను అంగీకరించాలి. అభివృద్ధిని కోరుకుంటున్న యువతకు ఆ దిశగా అవకాశాలు కల్పించాలి తప్ప అణచివేత చర్యలకు పాల్పడకూడదని కేంద్ర ప్రభుత్వం గ్రహించాలి.

మహనీయుల మాట



వ్యక్తిగత ఆస్తి అనేది సాంఘిక, ఆర్థిక, రాజకీయ అసమానతలకు మూలం.

- జీన్ జాక్ రూసో,
ఫ్రెంచి విప్లవ కాలం నాటి ప్రసిద్ధ తత్వవేత్త.

ఏజెన్సీ అడవులు, సహజ వనరుల రక్షణకు 'అరణ్య గర్జన'

విశ్లేషణ

కె. సురేంద్ర

రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఏజెన్సీలో ఆదివాసులకు చెప్పులు, మామిడి కాయలు పంపిణీ చేస్తుండగా...కేంద్ర బిజెపి, రాష్ట్ర టిడిపి కూటమి డబుల్ ఇంజన్ సర్కార్ అదాని నవయుగ కంపెనీలకు వేల ఎకరాల అడవులను బహూకరిస్తూ ...చకచకా కేంద్ర అటవీ పర్యావరణ అనుమతులు మంజూరు చేస్తున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో డ్రోన్ సర్వేలు, సర్వే రాళ్ళు పాతే కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తున్నది. ఆదివాసులు తమ జీవన మనుగడకే ప్రమాదమని భావించి సర్వే రాళ్ళు, దిమ్మలు పగలగొట్టి అధికారుల సర్వేలు, డ్రోన్ సర్వేలు అడ్డుకుని ఆందోళన చేస్తున్నారు.

రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రాంతంలోని అడవులు, భూమి, సహజ వనరులను ఆదివాసులు పొందే హక్కు రాజ్యాంగం కల్పించింది. 1997వ సంవత్సరంలో సమత వర్సెస్ బిర్లా కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ప్రకారం ఆదివాసీ ప్రాంతాల్లో ప్రైవేట్ సంస్థలకు అడవులు, భూములు సహజ వనరులు పొందడం నిషేధం. గ్రామ సభల ఆమోదం లేకుండా ఎటువంటి ప్రాజెక్టులు చెయ్యరాదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. రాజ్యాంగం ఆదివాసులకు కల్పించిన హక్కులతోనే 20 ఏళ్లుగా పోరాడి పాడేరు ఏజెన్సీలో బాక్సైట్ నిక్షేపాలు తవ్వకుండా అడ్డుకుని ఏజెన్సీ ఆదివాసులు అడవులను కాపాడుకున్నారు. ఆదివాసుల ఆగ్రహంతో అప్పటి ప్రభుత్వం దిగివచ్చి బాక్సైట్ తవ్వకాల జీవో రద్దు చెయ్యాల్సి వచ్చింది.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 5,6 షెడ్యూల్ ప్రాంతంలో 100 హెక్టార్ల వరకు ఆదివాసీ అడవులను, నీరు, బొగ్గు, బాక్సైట్ తదితర అత్యంత విలువైన సహజ వనరులను బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి చట్టం చేసింది. పార్లమెంటులో చట్టం తెచ్చినప్పుడు టిడిపి, వైసిపి పార్టీలు మద్దతు ఇచ్చాయి. సిపిఎం, వామపక్ష పార్టీలు మాత్రమే దీనిని వ్యతిరేకించి ఆదివాసీల పక్షాన నిలబడ్డాయి.

కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన ఈ చట్టం ఏజెన్సీలో అడవులను ప్రైవేట్ సంస్థలకు అమ్మేందుకు మార్గాన్ని సులభతరం చేసింది. రాష్ట్రంలోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆదివాసీ హక్కులు, చట్టాలను తుంగలో తొక్కి పాడేరు ఏజెన్సీలో అపారమైన సహజ వనరులకు నిలయంగా ఉన్న అటవీ భూములను అదాని, నవయుగ ప్రైవేటు కంపెనీలకు అప్పగిస్తున్నది. గిరిజన సలహా మండలి, గ్రామ సభ, మండల పరిషత్, ఐటిడిఎ పాలక మండలి, జిల్లా పరిషత్ సమావేశంలో ఆమోదం లేకుండా గత వైసిపి సర్కారు, ఇప్పటి కూటమి ప్రభుత్వం ఏజెన్సీలో నవయుగ, ఆదానీ ప్రైవేటు సంస్థలకు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మించి ఆదివాసులను జల సమాధి చేస్తున్నాయి.

గత వైసిపి ప్రభుత్వం పాడేరు ఏజెన్సీలో ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్టును షిర్డీ సాయి ఎలక్ట్రికల్ సంస్థకు అప్పగిస్తూ 2023 జనవరి 19న జీవో నంబర్ 2 విడుదల చేసింది. పెదకోట హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి అప్పటి వైసిపి ప్రభుత్వం 2022 జూన్ 29న అదానితో ఒప్పందాలు చేస్తే నేటి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అదే ఒప్పందాలను పోటీ పడి అమలు చేస్తూ పెదకోట హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ సామర్థ్యాన్ని పెంచుతూ అన్ని విధాలుగా నీటివనరులను ఉపయోగించేందుకు హక్కు కల్పిస్తూ 2025 జూన్ 30న జీవో నంబర్ 51 జారీ చేసింది. చిట్టంవలస, గుజ్జెలి హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ ఒప్పందాలను టిడిపి కూటమి ప్రభుత్వం నవయుగ కంపెనీకి అప్పగిస్తూ 2025 ఫిబ్రవరి 2న జీవో 13 విడుదల చేసింది. వైసిపి ప్రభుత్వ హయాంలో ఒప్పందాలు జరిగాయని, తమ ప్రమేయం లేదని అబద్ధాలు చెబుతూ ఈ ప్రభుత్వం ఆగమేఘాల మీద జీవోలు విడుదల చేసింది.

రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఏజెన్సీలో ఆదివాసులకు చెప్పులు, మామిడి కాయలు పంపిణీ చేస్తుండగా...కేంద్ర బిజెపి, రాష్ట్ర టిడిపి కూటమి డబుల్ ఇంజన్ సర్కార్ అదాని నవయుగ కంపెనీలకు వేల ఎకరాల అడవులను బహూకరిస్తూ ...చకచకా కేంద్ర అటవీ పర్యావరణ అనుమతులు మంజూరు చేస్తున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో డ్రోన్ సర్వేలు, సర్వే రాళ్ళు పాతే కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తున్నది. ఆదివాసులు తమ జీవన మనుగడకే ప్రమాదమని భావించి సర్వే రాళ్ళు, దిమ్మలు పగలగొట్టి అధికారుల సర్వేలు, డ్రోన్ సర్వేలు అడ్డుకుని ఆందోళన చేస్తున్నారు.

హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ ఒప్పందాలు రద్దు చేయాలన్న డిమాండ్‌తో ఇటీవల అరకు వ్యాలీ, అనంతగిరి, హుకుంపేట మండల పరిధిలో జరిగిన మహా ధర్నా ర్యాలీలకు సుమారు 15 వేల మంది ఆదివాసులు పాల్గొని ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. ఆదివాసీ ప్రాంత అడవులు, సహజ వనరుల రక్షణకుగాను అదాని నవయుగ కంపెనీలను తరిమి కొట్టాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి గిరిజన సంఘం హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటి చేస్తున్న ఆందోళనకు సంఘీభావంగా సిపిఎం ఆధ్వర్యంలో ఇటీవల జీపు జాతా ప్రారంభించింది.

అల్లూరి సీతారామరాజు జిల్లా, అనకాపల్లి, మన్యం పార్వతీపురం, విజయనగరం జిల్లాలోని హుకుంపేట, అనంతగిరి, అరకు వ్యాలీ, చింతపల్లి, జికె వీధి, దేవరపల్లి, వేపాడ, పాచిపెంట మండల పరిధిలోని రాష్ట్ర ప్రభుత్వం అదాని, నవయుగ సంస్థలకు పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతి ఇచ్చింది. పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి సన్నద్ధం చేస్తున్నది. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ 20 పంచాయతీలలోని 250 గ్రామాల్లో సుమారు 50 వేల మంది ఆదివాసులను జల సమాధి చేస్తున్నది. సుమారు 20 వేల ఎకరాల అటవీ, పట్టా భూములను అదాని, నవయుగ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నారు.

చిట్టంవలస, గుజ్జెలి హైడ్రో పవర్ ప్రాజెక్టు

హుకుంపేట మండలం భూర్జ పంచాయతీ చిట్టంవలసలో నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ రూ. 4290 కోట్లతో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి, గుజ్జెలిలో రూ.6535 కోట్లతో 1500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నవయుగ కంపెనీతో ఒప్పందాలు చేసి జీవో నంబర్ 13 విడుదల చేసింది. ఆగస్టు 28న చిట్టంవలస, సెప్టెంబర్ 8న గుజ్జెలి హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి గ్రామసభ జరపాలని నోటీసులు ఇచ్చింది. ఆదివాసుల ఆగ్రహంతో గ్రామసభ వాయిదా వేసింది. చిట్టంవలస, గుజ్జెలి హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణం వలన భుర్జ, బస్కి, వెంగడ, వాలసి, టోకురు, గుమ్మకోట, లోతేరు, ఇరాగాయి, తంగలం, చిట్టిపురం పంచాయతీ పరిధిలోని 115 గ్రామాలకు చెందిన ఆదివాసులు ముంపునకు గురవుతారు.

చిట్టంవలస హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అప్పర్ డ్యామ్ (180 అడుగులు), లోయర్ డ్యామ్ (160 అడుగులు)లు ఒక్కొక్కదాన్ని 1000 ఎకరాలలో నిర్మించేందుకు సన్నద్ధం చేస్తున్నది. ఆయా ప్రాంతాల్లో డ్యాం నిర్మాణంతో ఆదివాసుల జీవనం, సంస్కృతి, పర్యావరణం తీవ్రంగా దెబ్బ తింటుంది. అడవులు, కాఫీ, మామిడి, జీడిమామిడి తోటలు, పసుపు, అల్లం, రాజమ, వరి, సామలు, షోళ్ళు, కూరగాయలు, వేరుశనగ, పిప్పలా పంటలు, అటవీ ఉత్పత్తులపై ఆధారపడే ఆదివాసులు సర్వం కోల్పోయి జల సమాధి అవుతామని తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

గుజ్జెలి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పరిధిలో అప్పర్, లోయర్ రిజర్వాయర్ డ్యామ్ తీరు కూడా అదే. భీమవరం, దుడ్కొండి ప్రాంతంలో 60 నుండి 70 అడుగుల ఎత్తులో ఒక్కొక్క డ్యామ్‌ను సుమారు 1000 ఎకరాల్లో నిర్మిస్తే అడవులపై ఆధారపడి జీవిస్తున్న పివిటిజి ఆదివాసులు తమ జీవనం, సంస్కృతి, పర్యావరణం ఛిద్రమై మనుగడకే ప్రమాదం వాటిల్లుతుందనే ఆందోళనతో పోరాడుతున్నారు.

ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్టు

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి, జికె వీధి మండల పరిధిలోని ఎర్రవరంలో 1200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి రూ.5,404 కోట్లతో నిర్మాణానికి షిర్డీ సాయి ఎలక్ట్రికల్ (అదానీ) సంస్థకు 2023 ఏప్రిల్ 19న అప్పగిస్తూ అప్పటి వైసిపి ప్రభుత్వం జీవో నంబర్2 విడుదల చేసింది. ఆదివాసులు అప్పటి నుండి పోరాడుతూనే వున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హైడ్రో పవర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ధర్నాలు చేసిన తెలుగుదేశం ఇప్పుడు అధికారంలోకి వచ్చిన వెంటనే హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి పోటీ పడి జీవోలు విడుదల చేస్తున్నది.

పెదకోట హైడ్రో పవర్ ప్రాజెక్ట్

అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విజయనగరం జిల్లా పరిధిలోని అనంతగిరి, దేవరపల్లి, వేపాడ మండల పరిధిలోని పెదకోటలో (1800 మెగావాట్లు) విద్యుత్ ఉత్పత్తికి రూ.7200 కోట్లతో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి అదానీ ఎనర్జీ బడా ప్రవేట్ సంస్థకు అప్పగిస్తూ చుట్టుపక్కల (16 మిలియన్ క్యూబిక్ మీటర్ల-ఎమ్.సి.ఎమ్) నీటి వనరులను ఉపయోగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 51 విడుదల చేసింది.

హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మించిన తర్వాత చుట్టు పక్కల గోస్తని, శారద, రాయ్‌వాడ రిజర్వాయర్ నీటి వినియోగానికి పూర్తి అధికారం కల్పించింది. దీనివలన చుట్టుపక్కల అనకాపల్లి, చోడవరం, దేవరపల్లి, రాంభిల్లి, మునగపాక, అచ్యుతాపురం, కోటపాడు మండలాల పరిధిలో సుమారు 30 వేల ఎకరాలు 7 మండల వ్యవసాయ భూములు బీడు భూములుగా మారతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పెదకోట హైడ్రో పవర్ ప్రాజెక్ట్ కింద మారిక, చింతలపూడి గుమ్మంతి వద్ద 800 ఎకరాలలో నిర్మించే అప్పర్, లోయర్ డ్యామ్‌లు 900 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తాయి. అయితే అనకాపల్లి, విజయనగరం జిల్లాలకు చెందిన మూడు పంచాయతీలలోని 9 గ్రామాల పరిధిలోని సుమారు 5 వేల మంది ముంపునకు గురవుతారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విజయనగరం, మన్యం, పార్వతీపురం జిల్లాల పరిధిలో ఉద్యమాన్ని ఉధతం చెయ్యడానికి సన్నద్ధం చేస్తున్నది.

ఇవీ డిమాండ్లు...

1.హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణ ఒప్పందాలను, 51, 13, 2 జీవోలను రద్దు చేయాలి. 2. ఆదివాసీ భూములు, అడవులపై దొంగచాటున డ్రోన్, సర్వేలు చేస్తూ సర్వే రాళ్ళు పాతుతున్న నవయుగ కంపెనీ ఏజెంట్లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టాలి. 3. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రభుత్వం చేస్తున్న గ్రామసభ రద్దు చేయాలి. 4. హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కేంద్రం మంజూరు చేసిన అటవీ పర్యావరణ అనుమతులు రద్దు చేయాలి 5. పోడు, బంజరు భూములకు పట్టాలు ఇవ్వాలి.

సెప్టెంబర్ 27న ఏజెన్సీ అడవులు, సహజ వనరుల రక్షణకు ఆదివాసుల 'అరణ్య గర్జన'

/ వ్యాసకర్త ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సెల్: 9490630715 /

ట్రంప్ ట్రిక్స్



పీపీ

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒక్కసారిగా హెచ్1బి వీసా ఫీజు లక్ష డాలర్లకు పెంచడం దిగ్భ్రాంతికి గురి చేసింది. అయితే అది ఒకేసారి చెల్లించాలనీ పాతవారికి వర్తించదనీ తర్వాత చెప్పి అదేదో గొప్ప ఉపశమనం అన్న బిల్డప్ ఇచ్చారు అక్కడా ఇక్కడా కూడా. అయితే వాస్తవం ఏమంటే ట్రంప్ బుట్టలో ఇంకా చాలా పాములున్నాయి. అధిక నైపుణ్యం గలవారిని అనుమతిస్తామని తర్వాత ఆయన సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. నిజానికి చిన్న చితక ఉద్యోగాలు వారు చేయరు గనక మనకు అవకాశమని భారతీయులు ఆశపడుతూ వచ్చారు. నిరుద్యోగం ముదిరిపోయి అమెరికన్లే ఇప్పుడు వాటికి ఎగబడిపోతున్నారట. రెండో విషయం బయటి దేశాల నుంచి మరీ ముఖ్యంగా ప్రతిభకూ ప్రజలకు కొదవ లేని భారత్ వంటి చోట్ల నుంచి చౌకగా తెచ్చుకోవడం, చౌకగా అక్కడ ఉత్పత్తి చేయించుకోవడం ప్రపంచీకరణకు చిట్కాలా పని చేసింది. ప్రధాని మోడీ మేకిన్ ఇండియా అంటూ స్వాగతాలు పలికారు. అయితే ఇప్పుడు ఆర్థిక సంక్షోభం స్తబ్దత చుట్టుముట్టిన రీత్యా ఆ పరిస్థితి మారింది. కనుక బయటి నుంచి ఉద్యోగాల కోసం వచ్చేవారిని అపడం, వారికి వ్యతిరేకంగా జాత్యహంకారాలు, దురభిమానాలు రెచ్చగొట్టడం ఒక పాచికగా మారింది. అయితే నైపుణ్యం కొల్లగొట్టడం అవసరమే గనక అలాంటి పనులకు భారీ జీతాలు నిర్ణయించి ఆ స్థాయిలో వారిని తెచ్చుకోవడానికి అనుమతిస్తామంటున్నారు. అయితే ఆ జీతాలకు బయటి నుంచి తెచ్చుకోవడానికి ఆ యాజమాన్యాలు ఒప్పుకోవు కదా. అయితే అతి నైపుణ్యవంతుల మేధో వలస వల్లే అమెరికా ఆర్థికాభివృద్ధి సాధ్యమైందని హెచ్చరిస్తున్నారు సంపన్న దేశాల కూటమి ఒఇసిడి ప్రధాన ఆర్థికవేత్త అల్వారో శాంటోస్ పెరీరా.

అయితే వాస్తవం ఏమంటే ట్రంప్ బుట్టలో ఇంకా చాలా పాములున్నాయి. అధిక నైపుణ్యం గలవారిని అనుమతిస్తామని తర్వాత ఆయన సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. నిజానికి చిన్న చితక ఉద్యోగాలు వారు చేయరు గనక మనకు అవకాశమని భారతీయులు ఆశపడుతూ వచ్చారు. నిరుద్యోగం ముదిరిపోయి అమెరికన్లే ఇప్పుడు వాటికి ఎగబడిపోతున్నారట. రెండో విషయం బయటి దేశాల నుంచి మరీ ముఖ్యంగా ప్రతిభకూ ప్రజలకు కొదవ లేని భారత్ వంటి చోట్ల నుంచి చౌకగా తెచ్చుకోవడం, చౌకగా అక్కడ ఉత్పత్తి చేయించుకోవడం ప్రపంచీకరణకు చిట్కాలా పని చేసింది. ప్రధాని మోడీ మేకిన్ ఇండియా అంటూ స్వాగతాలు పలికారు. అయితే ఇప్పుడు ఆర్థిక సంక్షోభం స్తబ్దత చుట్టుముట్టిన రీత్యా ఆ పరిస్థితి మారింది. కనుక బయటి నుంచి ఉద్యోగాల కోసం వచ్చేవారిని అపడం, వారికి వ్యతిరేకంగా జాత్యహంకారాలు, దురభిమానాలు రెచ్చగొట్టడం ఒక పాచికగా మారింది.

గాయత్రీ బంధు

కళాబంధు టి.సుబ్బరామిరెడ్డి కేంద్ర మాజీ మంత్రి, మాజీ ఎంపి మాత్రమే గాక కాంగ్రెస్ పాత కాపు. గాయత్రి ప్రాజెక్టు పేరిట కొన్ని దశాబ్దాల కిందటే కాంట్రాక్టులు, నిర్మాణాల రంగంలో ప్రవేశించి బాగా లాభపడినవారు. సినిమా రంగంతో సంబంధాలు అదనపు ఆకర్షణ. ఇంత చేసి ఆయన బ్యాంకులకు 8 వేల కోట్లకు పైన బాకీ పడి కేవలం 2400 కోట్లు కట్టి బయట పడ్డారు. ఇదంతా వన్ టైం సెటిల్‌మెంట్ అనే గుండుగుత్త ఒప్పందంతో కంపెనీ మళ్లీ ఆయన చేతుల్లోకి వచ్చేస్తుంది. సామాన్యులనూ బడుగు రైతులనూ వెంటాడి, వేధించే బ్యాంకులు ఇలాంటి బడా బాబులను హాయిగా వదిలేస్తాయని మీడియాలో చాలామంది వ్యాఖ్యానించారు. కానీ ఇదో చిన్న ఉదాహరణ మాత్రమే. ఇటీవలనే సుప్రీం కోర్టు ధర్మాసనం బ్యాంకులు బిల్డర్ల మధ్య బాగోతాలకు సంబంధించి ఆరు కేసులు నమోదు చేయించింది, ఇండియన్ బుల్స్ హౌసింగ్ ఫైనాన్స్, పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్, దివాన్ హౌసింగ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ, ఎల్ అండ్ టి, ఆదిత్య బిర్లా వంటి ఎనిమిది సంస్థలూ బ్యాంకులూ వీటిలో వున్నాయి. దీనిపై విచారణ జరపడానికి రాజీవ్ జైన్‌ను సుప్రీంకోర్టు నియమించింది. ఒక్క సూపర్ టెక్ మాత్రమే 5157 కోట్లు తీసుకున్నట్టు జైన్ నివేదిక చెబుతున్నది. ఇలాంటి వాటిపై ఇంతకు ముందే సిబిఐ 22 కేసులు నమోదు చేసిందట. ఏం చేస్తేనేం? వడ్డించేవాడు మనవాడయ్యాక...!

దేవుడైనా తిండి వుంటేనే!

రాయైతేనేమిరా దేవుడు హాయిగా వుంటాడు జీవుడు అని పాడతాడో బద్ధకపు హీరో విశ్వనాథ్ శుభోదయం చిత్రంలో. ఉన్నచోటికే తీర్థప్రసాదాలు అందుతాయని కుళ్లకుంటాడు. ఆ పాట నిజమేనంటున్నారు ఇప్పుడు పరిశోధకులు. 1350 సంవత్సరానికి ముందున్న శివాలయాలపై వారు అన్వేషణ జరిపారట. ఎనిమిది ప్రాచీన శివలింగ క్షేత్రాలపై అధ్యయనం చేశారు. కేదారనాథ్, కాళేశ్వరం, శ్రీశైలం, రామేశ్వరం, చిదంబరం, కాంచీపురం తిరువన్నామలైలలో పరీక్షలు చేసి అవన్నీ పుష్కలంగా బియ్యం పండే మాగాణాలని తేల్చారు. వర్షపాతం బావుంటుంది. వాతావరణ సమతుల్యత వుంటుంది అని చెబుతున్నారు. అయితే ఈ పరిశోధకులకు వేరే కోణం కూడా లేకపోలేదు. ఏమంటే ఈ ప్రదేశాల్లో పునరుత్పాదక ఇంధనం కూడా బాగా లభ్యమవుతుందట. దీనంతటికీ కలిపి శివశక్తి అక్షరేఖ అని పేరెట్టేశారు. విషయమేమంటే తిండికి నీటికి కొదవలేని చోటనే కదా మనుషులుండేదీ, గుళ్లూ గోపురాలు వెలసేదీ? మనుషులకే లేకపోతే ఇక దేవుడిని తెచ్చిపెట్టుకుంటారా? కనక ఈ పరిశోధనలో ముందు వెనకలు తారుమారైనట్టు కనిపించడం లేదూ?

ఎ1 తెలుగు సినిమాలే

'ఎ' సర్టిఫికెట్ చిత్రాలంటే ఒకప్పుడు అదోరకంగా చూసేవారు. శృంగారం, హింస మితి మీరిన చిత్రాలకు ఆ సర్టిఫికెట్ వచ్చేది. అడల్ట్ కంటెంట్ పిల్లలు చూడగూడదని. యు అంటే యూనివర్సల్ అందరూ చూడొచ్చని. యు/ఎ కూడా వుండేవి. ఏ భాషలోనైనా సగం ఈ మిశ్రమ తరహాకు వెళతాయి. మలయాళ చిత్రాల్లో మహిళల వస్త్రధారణ వేరుగా వుండేది గనక వాటినే ఆ సర్టిఫికెట్‌తోనే విడుదల చేయడం ఎక్కువగా జరిగేది. వాటిని గురించి అదో రకంగా మాట్లాడేవారు. ఇప్పుడు కాలక్రమంలో చాలా మార్పులు వచ్చాయి. ఇప్పుడు మళయాల చిత్రాలలోనే 'ఎ' చిత్రాలు అతి తక్కువట. కుటుంబ విలువలు చెప్పేవి అధికంగా వున్నాయట. తర్వాత తమిళంలో ఆ తరహా చిత్రాలు ఎక్కువగా వచ్చాయి. మరింత దిగ్భ్రాంతి కలిగించేదేమంటే తెలుగులోనే అత్యధికంగా పది శాతం వరకూ 'ఎ' చిత్రాలు రావడం. ఇది మితిమీరిన హింసకు ఇందుకు కారణమవుతుండటం. ఇంగ్లీషులో 16 శాతం వుంది. గత ఎనిమిదేళ్లలోనూ సుమారు 1000 చిత్రాలు సెన్సార్ సర్టిఫికెట్ తెచ్చుకున్నాయి.

★

ముస్తాక్‌పై విమర్శలేల?

ఈ ఏడాది మైసూర్ దసరా ఉత్సవాలను ప్రముఖ రచయిత్రి, బుకర్ ప్రైజ్ విజేత బాను ముస్తాక్ ప్రారంభించారు. ఈ ఉత్సవాలను ఓ ముస్లిం మహిళ ప్రారంభించడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఇది నచ్చని బిజెపి నేతలు...అసలు హిందూయేతరులను పూజా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అనుమతించడమేంటని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు.

చారిత్రకంగా చూసుకున్నా ప్రతిష్టాత్మక మైసూర్ దసరా ఉత్సవాల్లో హిందువులతోపాటు ముస్లింలు భాగస్వాములయ్యారని తెలుస్తోంది. 2017లో కన్నడ రచయిత, పద్మశ్రీ అవార్డు గ్రహీత కె.ఎస్. నిసార్ అహ్మద్ ఈ ఉత్సవాలను ప్రారంభించారు. కాని బిజెపి నేతలు ఆయనను విమర్శించడం లేదు. మరిప్పుడెందుకు బాను ముస్తాక్‌ను టార్గెట్ చేశారు? బ్రాహ్మణ ఆధిపత్యాన్ని, హిందూ సంప్రదాయాలను ఆమె ప్రశ్నించారు. సనాతన ధర్మాన్ని భుజానికెత్తుకోనందువల్లే ఆమెను అడ్డుకోవాలనుకున్నారు. పోనీ హిందు మహిళల్ని బిజెపి ఏమన్నా గౌరవంగా చూస్తుందా? రాష్ట్రపతి ద్రౌపది ముర్మును నూతన పార్లమెంటు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించలేదు. కేవలం ప్రధాని మోడీనే ఆ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

బాబ్రీమసీదు కూల్చివేసి రామ మందిరాన్ని కట్టించిన రాష్ట్రంలో శ్రీరామనవమి సందర్భంగా మత సామరస్యం వెల్లివిరుస్తోంది. వారణాసిలో జరిగే శ్రీరామనవమి వేడుకల్లో ముస్లిం మహిళలు హారతులిస్తారు. అలాగే మహారాష్ట్రలో సాంగ్లీ జిల్లాలోని గొట్టిండీ గ్రామంలోని మసీదులో వినాయకుని విగ్రహాన్ని పెట్టి పూజలు చేస్తారు. ఇలా 45 సంవత్సరాల నుంచి అక్కడ వినాయకుడి పూజా కార్యక్రమాల్ని ముస్లింలే నిర్వహిస్తున్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో లేని అడ్డంకులు... ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లోనే ఎందుకు? బాను ముస్తాక్ దసరా ఉత్సవాలను ప్రారంభించకూడదని బిజెపి మద్దతుదారు హెచ్‌ఎస్ గౌరవ్ వేసిన పిటిషన్‌ను...రాజ్యాంగ విలువలను, వాటి ఆదర్శాలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు కొట్టివేయడం ఊరట కలిగించే అంశం.

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @gmail.com

విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిలోకి చొరబడటమే

ఏం బోధించాలి.. ఏం పరిశోధించాలి అనే నిర్ణయాధికారం వర్సిటీలకే ఇవ్వాలి

- యుజిసి ముసాయిదాపై రోమిలా థాపర్

న్యూఢిల్లీ : ప్రముఖ చరిత్రకారిణి, ప్రొఫెసర్ రోమిలా థాపర్ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) అభ్యాస ఫలితాల ఆధారిత పాఠ్య ప్రణాళిక ముసాయిదా (ఎల్‌ఒసిఎఫ్)ను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది యూనివర్సిటీ స్వయంప్రతిపత్తిలోకి చొరబడటమేనని విమర్శించారు. విద్య నాణ్యతను పలుచన చేయడాన్ని సూచిస్తుందని హెచ్చరించారు. ప్రతిపాదిత ముసాయిదా, ఉన్నత విద్యలో విద్యార్థులను ప్రశ్నలు - జవాబులు ఫార్మాట్‌కే పరిమితం చేస్తుందని, విద్యార్థుల్లో క్లిష్టమైన ప్రశ్నలు లేవనెత్తడాన్ని ప్రోత్సహించడానికి బదులుగా బట్టీపట్టే విధానంగా మార్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ముసాయిదా పత్రాన్ని అధ్యయనం చేయడానికి కేరళ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రభాత్ పట్నాయక్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన నిపుణుల కమిటీలో ఆమె ప్రత్యేక ఆహ్వానితురాలిగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏం బోధించాలి.. ఏం పరిశోధించాలి అనే నిర్ణయాన్ని యూనివర్సిటీలకే అప్పగించాలని అన్నారు. ప్రతి విభాగంలోనూ ఏం బోధించాలి, ఎలా బోధించాలి అనేది ఆయా యూనివర్సిటీ సిలబస్ మీద ఆధారపడి ఉంటుందని, దాన్ని ప్రభుత్వం నిర్దేశించకూడదని అన్నారు.

ఇవి నిపుణులు, అత్యాధునిక జ్ఞానం కలిగిన వారికి సంబంధించినవని, నిర్వాహకులు, రాజకీయ నేతలకు ఇవి లేవని అన్నారు. ఆధునిక భావనను యుజిసి ఎలా పరిగణనలోకి తీసుకుంటుందో ప్రస్తావిస్తూ.. ఆమె దానిని రెండు దశలుగా విభజించడం ద్వారా మరింత సూక్ష్మమైన విధానాన్ని సూచించారు. మొదటి దశలో 17వ శతాబ్దం నుంచి యూరప్ మేధో చరిత్రను తత్వవేత్తల హేతుబద్ధమైన ఆలోచనలపై దృష్టి సారించింది. రెండవ దశలో పారిశ్రామిక విప్లవం , వలసవాద రెండూ మరింత ముందుకు సాగాయి. రెండూ కూడా ఆర్థికవ్యవస్థ, సామాజిక మార్పు , భారత దేశ వలసవాద అభ్యాసంపై తీవ్రమైన ప్రభావాలను కలిగి ఉన్నాయని, వాటిని విమర్శనాత్మకంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. యుజిసి ముసాయిదా పత్రంలో, 'ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్'పై స్పష్టత లేకపోవడం , విద్యాపరమైన భాగం లేకపోవడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ భావన ఏమిటో వివరించేందుకు సరైన నిర్వచనం లేదా విశ్లేషణాత్మక ఫ్రేమ్‌వర్క్ లేదని ఆమె వాదించారు.

కౌటిల్యుడి అర్థశాస్త్రం వంటి గ్రంథాల వినియోగంపై కేంద్రీకృతమై ఉంది. వాటిని తరచూగా పురాతన భారతీయుల ఆలోచనలు ప్రతినిధిగా ఉటంకిస్తారు. అయితే క్రీస్తుపూర్వం 500 నుంచి 1000 క్రీ.శ వరకు కాలక్రమానుసారం, వాటిని రూపొందించిన మారుతున్న సామాజిక, రాజకీయ, మేధో సందర్భాలను పరిగణనలోకి తీసుకోకుండా, వాటిని విమర్శనాత్మకంగా అన్వయించే విధానాన్ని హైలైట్ చేశారు. 'ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్'ను హిందూ సహకార అంశంగా పరిగణించలేమని ఆమె అభిప్రాయపడ్డారు. కొన్ని గ్రంథాలు సంస్కృతంలో రచించినప్పటికీ, క్రీ.శ మొదటి , రెండవ సహస్రాబ్ది ప్రారంభంలో, భారతదేశం, పశ్చిమాసియా, మధ్య ఆసియా, చైనా అంతటా కిరణజన్య సంయోగక్రియ (ఫోటోసైన్స్)పై గణనీయమైన సమాచార మార్పిడి జరిగింది. ఈఆలోచనలకు భౌగోళిక సరిహద్దు లేదా మతపరమైన మూలంగా పరిగణించలేమని పునరుద్ఘాటించారు.

రామ్‌లీలా ఉత్సవాలపై స్టే తొలగింపు

- భవిష్యత్‌లో వేరే స్థలం చూడాలని యుపి ప్రభుత్వానికి సుప్రీం ఆదేశాలు

న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లోని ఒక పాఠశాల మైదానంలో వందేళ్ల నాటి రామ్‌లీలా ఉత్సవాలను నిర్వహించకుండా అలహాబాద్ హైకోర్టు విధించిన స్టేను సుప్రీంకోర్టు గురువారం ఎత్తివేసింది. విద్యార్థులు తమ ఆట స్థలాన్ని కోల్పోకుండా భవిష్యత్‌లో ఈ వేడుకలు నిర్వహించడానికి ఒక ప్రత్యామ్నాయ స్థలాన్ని చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తద్వారా అటు ఉత్సవాల నిర్వాహకుల, ఇటు విద్యార్థుల ప్రయోజనాలు దెబ్బతినకుండా మధ్యేమార్గంగా ఆదేశాలు జారీ చేసింది.

రాష్ట్రంలోని ఫిరోజాబాద్ జిల్లాలోని జిల్లా పరిషత్ విద్యాలయంలో జరుగుతున్న రామ్‌లీలా ఉత్సవాలపై హైకోర్టు స్టే విధించడానికి వ్యతిరేకంగా నిర్వాహకులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించింది. పాఠశాల మైదానంలో దాదాపు వంద సంవత్సరాలుగా ఈ రామ్‌లీలా వేడుకలు జరుగుతున్నాయని, యాజమాన్యం ఈ ఉత్సవాలకు అభ్యంతరం చెప్పదని, పిల్లలు కూడా పాల్గొంటారని నిర్వాహకులు తమ వాదనలు వినిపించారు.

దీనికి హైకోర్టులో పిల్ వేసిన పిటిషనర్ తన వాదనలు వినిపిస్తూ పాఠశాల ఆట స్థలాల్లో మతపరమైన ఉత్సవాలు నిర్వహించడానికి అనుమతించకూడదని తెలిపారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ 'ఈ కార్యక్రమాన్ని వందేళ్లుగా ఒకే స్థలంలో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు చెబుతున్నారు. ఇంతకాలం జిల్లా అధికారులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదు. ఈ నెల 14న వేడుకలు ప్రారంభమైన తరువాతే కోర్టును ఎందుకు ఆశ్రయించారు? అని ప్రశ్నించింది. హైకోర్టు ఇచ్చిన స్టే ఉత్తర్వులను రద్దు చేస్తూ పాఠశాల మైదానంలో వేడుకలను కొనసాగించడానికి సుప్రీంకోర్టు అనుమతించింది.

తల్లిదండ్రులను పట్టించుకోకపోతే..

పిల్లల్ని వెళ్లగొట్టొచ్చు : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలకు వారి ఆస్తులను అనుభవించే హక్కు లేదని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. అలా ప్రవర్తించే సంతానాన్ని బయటకు వెళ్లగొట్టొచ్చని తేల్చిచెప్పింది. బిడ్డల నిరాదరణకు గురయ్యే తల్లిదండ్రులకు 2007లో ప్రభుత్వం తీసుకొచ్చిన 'తల్లిదండ్రుల, వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం' అండగా నిలుస్తుందని వ్యాఖ్యానించింది. కుమారుడు తమ సంరక్షణ బాధ్యతలు చూసుకోవడం లేదంటూ మహారాష్ట్రకు చెందిన 80 ఏళ్ల వృద్ధ జంట సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఈ తీర్పు వెలువడింది.

2023లో ఈ వృద్ధ జంట కుమారుడి నుంచి పోషణ ఖర్చులు, అలాగే తమ ఆస్తులు తమకు చెందేలా చూడాలని కోరుతూ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. వారి అభ్యర్థనను పరిశీలించిన ట్రిబ్యునల్.. నెలకు రూ.3,000 ఇవ్వాలని, అలాగే ముంబయిలోని వారి ఇంటిని ఖాళీ చేయాలని తీర్పునిచ్చింది. ముంబయి హైకోర్టు ఆ తీర్పును తోసిపుచ్చింది. 2007 చట్టం ప్రకారం ఆ కుమారుడు కూడా సీనియర్ సిటిజన్ కావడంతో అతడిని ఇంటి నుంచి వెళ్లగొట్టేలా ఆదేశాలు ఇచ్చే న్యాయపరిధి దానికి లేదని పేర్కొంది. హైకోర్టు పరిగణనలోకి తీసుకున్న కారణం తప్పని సుప్రీం అభిప్రాయం వ్యక్తంచేసింది. ట్రిబ్యునల్ తీర్పును సమర్థించింది. నవంబర్ 30లోగా ఆ కుమారుడు ఇంటిని ఖాళీ చేయాలని గడువు ఇచ్చింది.

గతంలోనూ కోర్టు ఈ తరహా తీర్పునిచ్చింది. జన్మనిచ్చిన తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ బాధ్యత వారి కుమారులు, కుమార్తెలదేనని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఆ బాధ్యతను విస్మరించిన వారికి కన్నవారి ఆస్తిని పొందే హక్కులేదని తేల్చి చెప్పింది. వృద్ధాప్యంలో అమ్మానాన్నల బాగోగులన్నీ చూసుకుంటానని హామీనిచ్చి, వారి నుంచి ఆస్తి పొందిన కుమారుడు మాట తప్పడంతో మధ్యప్రదేశ్‌కు చెందిన తల్లిదండ్రులు సుప్రీంను ఆశ్రయించారు. ఆ కుమారుడికి ఇచ్చిన గిఫ్ట్ డీడ్‌ను రద్దుచేసి ఆ ఆస్తిపై వృద్ధుల హక్కును పునరుద్ధరించింది.

తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ చట్టం ప్రకారం.. ఏర్పాటైన ట్రిబ్యునళ్లు... కన్నవారిని పట్టించుకోని బిడ్డల విషయంలో సత్వర విచారణ జరుపుతాయని తెలిపింది. ఇలాంటి వివాదాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు బదిలీ చేసిన ఆస్తిపై యాజమాన్య హక్కులు తిరిగి బాధితులకే దక్కేలా ఆదేశించే అధికారం ఆ ట్రిబ్యునళ్లకు ఉంటుందని ధర్మాసనం స్పష్టంచేసింది.

పని గోరంత.. ప్రచారం కొండంత

- నలమారు చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పనిగోరంత, ప్రచారం కొండంత అన్నట్లుగా ప్రభుత్వ తీరు ఉందని ప్రభుత్వ మాజీ సలహాదారు నలమారు చంద్రశేఖరరెడ్డి తెలిపారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మెగా డిఎస్‌పి పేరుతో ప్రభుత్వం వంచన చేస్తోందని, ఇప్పుడు ఆర్భాటంగా అపాయింట్‌మెంట్ లెటర్స్ ఇస్తోందని విమర్శించారు. డిఎస్‌సి నిర్వహణలోనూ అవకతవకలు జరిగాయని పేర్కొన్నారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలోనూ ప్రభుత్వం వైఫల్యం చెందిందని చెప్పారు. మధ్యంతర భృతి, పిఆర్‌సి ఊసులేదని, డిఎ ఏరియర్స్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ లేవని చెప్పారు.

ప్రయివేటీకరణతో పేదలకు వైద్య విద్య దూరం

- మాజీ మంత్రి సాకే శైలజానాథ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సొంత ప్రయోజనాల కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలని చూస్తున్నారని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ అన్నారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు పరం చేయడం ద్వారా వైద్యం పేదలకు అందని ద్రాక్షగా మారుతుందని అవేదన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక ప్రైవేటీకరణను రద్దు చేస్తామని, ప్రభుత్వ కాలేజీలను ప్రైవేటు నుండి వెనక్కు తీసుకుంటామని చెప్పారు.

IKF FINANCE

ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు: #40-1-144, కార్పొరేట్ సెంటర్, ఎం.జి.రోడ్, విజయవాడ-520 010.
బ్యాంక్ ఇమెయిల్ ఐడి: auctions@ikffinapp.com. ఫోన్ నం.: 0866-2474633..

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
అనుబంధం-4-ఎ (రూల్ 6(2)& 8(6)కు నియమాలను చూడండి)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2)ష్ర 8(6)కు నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు ది ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తాకట్టు/చార్జ్‌చేయబడినవి, ఏదైతే, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచేత భౌతికంగా స్వాధీనంచేసుకోబడినవి. పట్టికలో పేర్కొన్నట్లుగా రుణగ్రహీతలు& హామీదారుల నుండి ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు మిగతా బకాయిలను రికవరీచేయుట కొరకు వాటిని ఇ-వేలంలో "ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది" ప్రాతిపదికన విక్రయించబడుతాయి. రుణగ్రహీతలు మరియు హామీదారులు, బకాయి మొత్తాలు, స్థిరాస్తి సంక్షిప్త వివరణ మరియు దానిపై తెలిసిన రుణభారాలు, స్వాధీనం రకం, రిజర్వుధర మరియు ధరావత్తు డిపాజిట్ మరియు వేలం సమయం యొక్క వివరాలు కూడా దిగువ ఇవ్వబడినవి:

రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారు పేరు: (1) మెసర్స్ శ్రీ దుర్గ కోల్డ్ స్టోరేజి, ప్రతినిధియైన దీని మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ కర్నాటి శరత్ ముంగచెర్ల, నందిగామ, ఎన్‌టిఆర్ జిల్లా, నివాసం: డోర్ నం.29-28-1, దాసరి వారి వీధి, సూర్యారావుపేట్, విజయవాడ-520002 **...రుణగ్రహీత/ హామీదారు, (2) శ్రీ కర్నాటి శరత్, తండ్రి కీ॥శే॥ రామమోహన రావు,** డోర్ నం.29-28-1, దాసరి వారి వీధి, సూర్యారావుపేట్, విజయవాడ-520002 **(3) శ్రీ కర్నాటి హర్ష్, తండ్రి కర్నాటి శరత్,** డోర్ నం.29-28-1, దాసరి వారి వీధి, సూర్యారావుపేట్, విజయవాడ-520002 **(4) శ్రీ శైలేంద్ర పమ్మసాని, తండ్రి నరసింహా రావు,** ఫ్లాట్ నం.301, బి-బ్లాక్, రాయల్ రెసిడెన్సీ, అట్లూరి అంజమ్మ వీధి, మొగల్‌రాజపురం, విజయవాడ-520010. .... సహ-రుణగ్రహీత/ హామీదారు.

పూర్తి బకాయి: రూ.7,51,22,094/- (రూపాయలు ఏడు కోట్ల యాభై ఒక లక్షల ఇరువై రెండు వేల తొంభై నాలుగు మాత్రమే).
25.09.2025 నుండి వర్తించుతూ తదుపరి వడ్డీ& ఇతర చార్జీలు. **స్వాధీనతా స్థితి (నిర్మాణాత్మక/భౌతికం):** భౌతికం స్వాధీనం.

ఆస్తుల వివరణ

ఐటెం నం.1: కృష్ణా జిల్లా, నందిగామ ఎస్ఆర్‌ఓ, నందిగామ మండలం, మునగచెర్ల గ్రామం, ఆర్.ఎస్.నం.23/6ఎ2, ఎక.0.86సెంట్లు కలిగినది. సరిహద్దులు: **తూర్పు:** చిరుమామిళ్ల నరసింహా రావు & ఇతరుల ల్యాండ్, **దక్షిణం:** ఎన్.ఎస్.పి కాలువ, **పడమర:** శ్రీ దుర్గ కోల్ట్ స్టోరేజి, **ఉత్తరం:** చిరుమామిళ్ల నరసయ్య ల్యాండ్. పై సరిహద్దుల్లో ఎక.0.86సెంట్లకు సమానమైన 4162.4చ.గ.లు 0.327 హెక్టార్లు.

ఐటెం నం.2: కృష్ణా జిల్లా, నందిగామ ఎస్ఆర్‌ఓ, నందిగామ మండలం, మునగచెర్ల గ్రామపంచాయతి ఏరియా, మునగచెర్ల గ్రామం, ఆర్.ఎస్.నం.23/6ఎ1, 4791.6చ.గ.లు లేదా ఎక.0.99సెంట్లు కలిగినది. సరిహద్దులు: **తూర్పు:** చిరుమామిళ్ల సామ్రాజ్యం ల్యాండ్, **దక్షిణం:** ఎన్.ఎస్.పి కాలువ, **పడమర:** డొంక రోడ్డు, **ఉత్తరం:** చిరుమామిళ్ల నరసయ్య ల్యాండ్. పై సరిహద్దుల్లో ఎక.0.99సెంట్లకు సమానమైన 4791.6చ.గ.ల సైటు.

ఐటెం నం.3: కృష్ణా జిల్లా, నందిగామ ఎస్ఆర్‌ఓ, నందిగామ మండలం, మునగచెర్ల గ్రామపంచాయతి ఏరియా, మునగచెర్ల గ్రామం, ఆర్.ఎస్.నం.23/6ఎ2, 677.6చ.గ.లు లేదా ఎక.0.14సెంట్లు కలిగినది. సరిహద్దులు: **తూర్పు:** చిరుమామిళ్ల శ్రీనివాస రావు & ఇతరుల ల్యాండ్, **దక్షిణం:** ఎన్.ఎస్.పి కాలువ, **పడమర:** శ్రీ దుర్గ కోల్ట్ స్టోరేజి, **ఉత్తరం:** చిరుమామిళ్ల నరసయ్య ల్యాండ్. పై సరిహద్దుల్లో ఎక.0.14సెంట్లకు సమానమైన 677.6.4చ.గ.లు సైటు.

రిజర్వు ధర: రూ.6,00,00,000/-, ధరావత్తు డిపాజిట్ (ఇఎండి): రూ.60,00,000/-

బిడ్ పెంపుదల మొత్తాలు: రూ.25,000/-; ధరావత్తు డిపాజిట్‌చేయు తేది: 12.10.2025న లేదా ముందుగా.
వేలం తేది & సమయం: 13.10.2025. సమయం: మ॥12.00గం.ల నుండి మ॥ 12.30గం.లు వరకు.

ధరావత్తు డిపాజిట్ వివరాలు (ధరావత్తు) వివరాలు: ఇందు దిగువ పేర్కొన్న ఖాతా వివరాలకు ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి రూపేనా ధరావత్తు మొత్తాన్ని డిపాజిట్‌చేయవలెను: ఖాతా నం.: **11520200015059, ఐఎఫ్ఎస్‌సి: ఎఫ్‌డిఆర్ఎల్0001152,** బ్యాంకు పేరు: దీ ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచి: గవర్నర్‌పేట్, విజయవాడ-520 002 నం. ఎల్ఐఇఎన్ ఖాతా (ఆఫీసు ఖాతా)

సంప్రదించాల్సిన వ్యక్తి మరియు పరిశీలన తేది: శ్రీ డి. శ్రీనివాస రావు, మొబైల్ నం.9866509585. ఏదేని పని దినమున 05.10.2025 నుండి 10.10.2025 వరకు ఉ॥ 11.00గం.ల నుండి సా॥ 4.00గం.ల మధ్య.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ & నిబంధనల కొరకు, దయచేసి ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్ లో ఇవ్వబడిన లింకు. http://auctions@ikffinapp.com. ను పరిశీలించండి.

తేది: 25.09.2025, ప్రదేశం: విజయవాడ. సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్.

IKF FINANCE

ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు: #40-1-144, కార్పొరేట్ సెంటర్, ఎం.జి.రోడ్, విజయవాడ-520 010.
బ్యాంక్ ఇమెయిల్ ఐడి: auctions@ikffinapp.com. ఫోన్ నం.: 0866-2474633..

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
అనుబంధం-4-ఎ (రూల్ 6(2)& 8(6)కు నియమాలను చూడండి)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2)ష్ర 8(6)కు నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు **ది ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తాకట్టు/చార్జ్‌చేయబడినవి, ఏదైతే, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచేత భౌతికంగా స్వాధీనంచేసుకోబడినవి. పట్టికలో పేర్కొన్నట్లుగా రుణగ్రహీతలు& హామీదారుల నుండి ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు మిగతా బకాయిలను రికవరీచేయుట కొరకు వాటిని ఇ-వేలంలో **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన విక్రయించబడుతాయి. రుణగ్రహీతలు మరియు హామీదారులు, బకాయి మొత్తాలు, స్థిరాస్తి సంక్షిప్త వివరణ మరియు దానిపై తెలిసిన రుణభారాలు, స్వాధీనం రకం, రిజర్వుధర మరియు ధరావత్తు డిపాజిట్ మరియు వేలం సమయం యొక్క వివరాలు కూడా దిగువ ఇవ్వబడినవి:

రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారు పేరు: (1) శ్రీ చేకూరి రామ కోటేశ్వర రావు, తండ్రి సత్యనారాయణ, (2) శ్రీమతి చేకూరి ఉమాదేవి, భర్త శ్రీ చేకూరి రామ కోటేశ్వర రావు, (3) శ్రీమతి చేకూరి నీలిమ, తండ్రి శ్రీ చేకూరి రామ కోటేశ్వర రావు, అందరి నివాసం: డోర్ నం.1-34-249, మెయిన్ రోడ్, సుబ్రమణ్యేశ్వర రైస్ మిల్ ఎదురుగా, గుంటూరు, ఆం.ప్ర-522006. **(4) శ్రీ కామటి శరత్, తండ్రి కీ॥శే॥ రామమోహన రావు,** డోర్ నం.29-28-1, దాసరి వారి వీధి, సూర్యారావు పేట్, విజయవాడ-520002. **(5) శ్రీ శైలేంద్ర పెమ్మసాని, తండ్రి నరసింహా రావు,** ఫ్లాట్ నం.301, బి-బ్లాక్, రాయల్ రెసిడెన్సీ, అల్లూరి అంజమ్మ వీధి, మొగల్‌రాజపురం, విజయవాడ-520010.

పూర్తి బకాయి: రూ.1,72,56,091/- (రూపాయలు ఒక కోటి డెబ్బై రెండు లక్షల యాభై ఆరు వేల తొంభై ఒకటి మాత్రమే).
25.09.2025 నుండి వర్తించుతూ తదుపరి వడ్డీ& ఇతర చార్జీలు. **స్వాధీనతా స్థితి (నిర్మాణాత్మక/భౌతికం):** భౌతికం స్వాధీనం.

ఆస్తుల వివరణ

ఐటెం నం.1: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల్లో, డాక్యుమెంట్ నం.3723/1966, గుంటూరు గ్రామ పాత డోర్ నం.520, నిర్వహించిన సర్వే ననుసరించి, స్పెషల్ రిజిస్ట్రేషన్ నం.689/2008, డి.డిస్టి నం.776/2008-బి గా దిగువ విధంగా అర్బన్ ల్యాండ్ సీలింగ్స్ స్పెషల్ కలెక్టర్ చేత క్లియర్‌చేసిన 03.04.2008నాటికి ఎక.5.55సెంట్ల, గుంటూరు గ్రామ ఏరియా డి.నం.520/3, సుమారు ఎక.1.00సెంట్ల ల్యాండ్, దానిలో ఉన్న ప్లాట్లుతో ప్లాట్ అనుసరించి, వెండర్‌చేత విస్తీర్ణం 7781/9చ..లుకుగాను ఏదైతే దక్షిణం వైపు 389చ.గ.ల ఖాళీ సైటు. సరిహద్దులు: **తూర్పు:** 30అ.ల రోడ్డు-64.3అ.లు, **దక్షిణం:** యమపరల శ్రీనివాస రావుచేత ఇతరులకు విక్రయించిన ఆస్తి-54.6అ.లు, **పడమర:** యెందూరి రాఘవయ్య ఆస్తి-64.3అ.లు, **ఉత్తరం:** వెండర్‌చేత చేకూరి ఉమాదేవికి విక్రయించిన ఆస్తి-54.6అ.లు.
పై సరిహద్దుల్లో ప్లాట్ నం.లు16,17,18& 19లో 778చ.గ.ల విస్తీర్ణంకుగాను ప్లాట్ నం.15 దక్షిణం వైపు 7.6అ.లు ద్వారా కవరైన 389చ.గ.లు లేదా 325.24చ.మీ.లకు సమానమైన ఖాళీ సైటు, దక్షిణం వైపు భాగం 389చ.గ.ల విస్తీర్ణం.

ఐటెం నం.2: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల్లో, డాక్యుమెంట్ నం.3723/1966, గుంటూరు గ్రామ పాత డోర్ నం.520, నిర్వహించిన సర్వే ననుసరించి, స్పెషల్ రిజిస్ట్రేషన్ నం.689/2008, డి.డిస్టి నం.776/2008-బి గా దిగువ విధంగా అర్బన్ ల్యాండ్ సీలింగ్స్ స్పెషల్ కలెక్టర్ చేత క్లియర్‌చేసిన 03.04.2008నాటికి ఎక.5.55సెంట్ల, గుంటూరు గ్రామ ఏరియా డి.నం.520/3, సుమారు ఎక.1.00సెంట్ల ల్యాండ్, దానిలో ఉన్న ప్లాట్లుతో ప్లాట్ అనుసరించి, వెండర్‌చేత విస్తీర్ణం 7781/9చ..లుకుగాను ఏదైతే దక్షిణం వైపు 389చ.గ.ల ఖాళీ సైటు. సరిహద్దులు: **తూర్పు:** 30అ.ల రోడ్డు-64.3అ.లు, **దక్షిణం:** వెండర్స్‌చేత చేకూరి రామ కోటేశ్వర రావుకు విక్రయించిన ఆస్తి-54.6అ.లు, **పడమర:** యెందూరి రాఘవయ్య ఆస్తి-64.3అ.లు, **ఉత్తరం:** జమ్మిగుంపుల లక్ష్మీచేత ఇతరులకి విక్రయించిన ఆస్తి-54.6అ.లు.
పై సరిహద్దుల్లో ప్లాట్ నం.లు16,17,18& 19లో 778చ.గ.ల విస్తీర్ణంకుగాను ప్లాట్ నం.15 ఉత్తరం వైపు 7.6అ.లు ద్వారా కవరైన 389చ.గ.లు లేదా 325.24చ.మీ.లకు సమానమైన ఖాళీ సైటు, ఉత్తరం వైపు భాగం 389చ.గ.ల విస్తీర్ణం.

రిజర్వు ధర: ఐటెం నం.1: రూ.55,00,000/-, ఐటెం నం.2: రూ. 55,00,000/-;
ధరావత్తు డిపాజిట్ (ఇఎండి): ఐటెం నం.1: రూ.5,50,000/-, ధరావత్తు డిపాజిట్ (ఇఎండి): ఐటెం నం.2: రూ.5,50,000/-

బిడ్ పెంపుదల మొత్తాలు: రూ.25,000/-; ధరావత్తు డిపాజిట్‌చేయు తేది: 12.10.2025న లేదా ముందుగా.
వేలం తేది& సమయం: 13.10.2025.
సమయం: ఐటెం నం.1: ఉ॥ 11.00గం.ల నుండి ఉ॥ 11.30గం.లు వరకు. & ఐటెం నం.2: ఉ॥11.30గం.ల నుండి మ॥ 12.00గం.లు వరకు.

ధరావత్తు డిపాజిట్ వివరాలు (ధరావత్తు) వివరాలు: ఇందు దిగువ పేర్కొన్న ఖాతా వివరాలకు ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి రూపేనా ధరావత్తు మొత్తాన్ని డిపాజిట్‌చేయవలెను: **ఖాతా నం.: 11520200015059, ఐఎఫ్ఎస్‌సి: ఎఫ్‌డిఆర్ఎల్0001152,** బ్యాంకు పేరు: దీ ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచి: గవర్నర్‌పేట్, విజయవాడ-520 002 నం. ఎల్ఐఇఎన్ ఖాతా (ఆఫీసు ఖాతా)

సంప్రదించాల్సిన వ్యక్తి మరియు పరిశీలన తేది: శ్రీ డి. శ్రీనివాస రావు, మొబైల్ నం.9866509585. ఏదేని పని దినమున 05.10.2025 నుండి 10.10.2025 వరకు ఉ॥ 11.00గం.ల నుండి సా॥ 4.00గం.ల మధ్య.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ & నిబంధనల కొరకు, దయచేసి ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్ లో ఇవ్వబడిన లింకు. http://auctions@ikffinapp.com.ను పరిశీలించండి.

తేది: 25.09.2025, ప్రదేశం: విజయవాడ. సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్.

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS — Translating Dreams into Reality — HAVE A HOME A CAN FIN HOME

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

మంగళగిరి బ్రాంచ్, డి.నెం.ఎఫ్-427 & 428, 1వ అంతస్తు, అంకమాన్ ప్లాజా, తెనాలి రోడ్డు, మంగళగిరి-522503
CIN : L85110KA1987PLC008699.
ఇ-మెయిల్ : mangalagiri@canfinhomes.com
ఫోన్ : 7625079244, ల్యాండ్‌లైన్ నెం : 08645-234589

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

[proviso to rule 9 (1)]

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద నిబంధన 9 (1) ప్రకారం, బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచ్** వారిచే **భౌతికంగా స్వాధీనత** చేసుకోబడి **తేది. 16.10.2025** న **"ఎక్కడ ఉన్నది అక్కడే", "అక్కడ ఏమున్నదో అదే"** మరియు **"అక్కడ ఏది ఉన్నా సరే"** అనే ప్రాతిపాదికపై ఇ-వేలం ద్వారా అమ్మకం జరుపబడును. **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారిచే **ఋణగ్రహీత : గల్లవల్లి రామకృష్ణ (లేటు) మరియు శ్రీమతి గల్లవల్లి రాజ్య లక్ష్మీ వార్లను తేది. 25.09.2025 నాటికి రూ. 48,98,528/- (అక్షరాల నలభై ఎనిమిది లక్షల తొంభై ఎనిమిది వేల ఐదు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)** వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహా.

రిజర్వు ధర రూ. 31,00,000/- (అక్షరాల ముప్పై ఒక్క లక్షల రూపాయలు మాత్రమే)
ధరావత్తు రూ. 3,10,000/- (అక్షరాల మూడు లక్షల పది వేల రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

షెడ్యూలు - ఎ : విజయవాడ రూరల్, గొల్లపూడి, ఆర్‌ఎస్ నెం.561లో, ప్లాటు నెం.28 భాగం మరియు ప్లాటు నెం.29లో ఉన్న విస్తీర్ణం 300 చ॥గ॥లలో 27 చ॥గ॥లు అవిభాజ్యమైన వాటా కలిగిన యావత్తు ఆస్తి నకు **హద్దులు : తూర్పు :** 33 అ॥ల వెడల్పు గల రోడ్, **పడమర :** ప్లాటు నెం.20, 21 భాగము, **ఉత్తరం :** ప్లాటు నెం.30, **దక్షిణం :** ప్లాటు నెం.28.
షెడ్యూలు -బి : షెడ్యూలు ఎ నందు చూపబడిన స్థలం లో ఉన్న **"వై.ఎస్.ఆర్.హోమ్స్"** నందు ప్లింత్ ఏరియా, కామన్ బాల్కని ఏరియా 1250 చ॥అ॥లు మరియు కార్ పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లు కలిగి, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం.103 యావుత్తు ఆస్తినకు **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ప్లాటు నెం. 102, **దక్షిణం :** ఓపెన్ టు స్కై.
ఋణభారములు : లేవు

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి అధికారిక వెబ్‌సైట్ : (https://www.canfinhomes.com/SearchAuction.aspx) నందు ఇవ్వబడినవి.
ఇ-వేలంలో పాల్గొనడానికి www.bankeauctionwizard.com లింకను చూడగలరు.

తేది : 25.09.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : మంగళగిరి కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

FIVE STAR Business Finance Limited

ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: కొత్త నం.27, పాత నం.4, టైలర్స్ రోడ్, కిల్పాక్, చెన్నై-600010.
బ్రాంచి చిరునామా: 40-6/2-13, సిద్దార్థ పబ్లిక్ స్కూల్ ఎదురుగా, కనకమేడల శేషగిరి రావు వీధి, మొగల్‌రాజ్‌పురం, విజయవాడ-520010.

టు,
1. శ్రీ మేడెపల్లి విజయ్ కుమార్, తండ్రి వేంకటేశ్వర రావు, డోర్ నం.2-53, బాపనయ్య బజార్, ముస్తబాద గ్రామం, గన్నవరం మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-521107. **మరియు:** శ్రీ మేడెపల్లి విజయ్ కుమార్ తండ్రి వేంకటేశ్వర రావు, డోర్ నం.2-3, ముస్తబాద గ్రామం & గ్రామపంచాయతి, వెదురుపావులూరు శివారు, గన్నవరం మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-521107. **మరియు: శ్రీ మేడెపల్లి విజయ్ కుమార్ తండ్రి వేంకటేశ్వర రావు,** ప్రొప్రైటర్, జియాన్ ఫర్నీచర్స్, పవర్ ప్లాంట్ ఎదురుగా, నున్నా, విజయవాడ, ఆం.ప్ర-521212. **2) శ్రీ మేడెపల్లి అశోక్ కుమార్ తండ్రి వేంకటేశ్వర రావు,** డోర్ నం.2-53, బాపనయ్య బజార్, ముస్తబాద గ్రామం, గన్నవరం మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-521107. **మరియు:** శ్రీ మేడెపల్లి అశోక్ కుమార్ తండ్రి వేంకటేశ్వర రావు, డోర్ నం.2-22, ముస్తబాద గ్రామం, గన్నవరం మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-521107. **3) శ్రీ మేడెపల్లి వేంకటేశ్వర రావు తండ్రి జార్జి,** డోర్ నం.2-53, బాపనయ్య బజార్, ముస్తబాద గ్రామం, గన్నవరం మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-521107. **మరియు:** శ్రీ మేడెపల్లి వేంకటేశ్వర రావు తండ్రి జార్జి, డోర్ నం.3-132, ముస్తబాద గ్రామం, గన్నవరం మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-521107.

విషయం: లోన్ నం. ఎల్ఎ390103లో-ఆర్‌సిసి భవనము, గ్రౌండ్ ఫ్లోర్ అన్నింటిలో మీ వస్తువులును తొలగించవలసిందిగా తెలియజేయు లేఖ, దానికి అటాచ్డ్‌గా అన్ని ఈజిమెంటరీ హక్కులతోపాటు దానిలో ఆర్‌సిసి దాబా నిర్మాణం మరియు 214.66చ.గ.లు లేదా 179.48చ.మీ. లేదా 1931.94చ.అ.ల విస్తీర్ణపు సైటు కొలతల ల్యాండ్, ఆర్.ఎస్.నం.424, అసెస్మెంట్ నం.2181 లోకి వచ్చు విజయవాడ తూర్పు జిల్లా, గన్నవరం మండలం, వెదురుపావులూరు శివారు, ముస్తబాద గ్రామం& గ్రామపంచాయతి లోగల డోర్ నం.2-3, కొత్త డోర్ నం.9-40-13ఎ తో ల్యాండ్ & భవనము యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: **ఉత్తరం:** పావులూరి ఆంథోని సైటు, **దక్షిణం:** కొంత విస్తీర్ణంతో కె. రాజబాబు, కొంత విస్తీర్ణంతో కె. మల్లేశ్వర రావు సైటు, **తూర్పు:** కొంత విస్తీర్ణంతో పల్లెం బిక్షాలు, కొంత విస్తీర్ణంతో మల్లంపల్లి రామకోటేశ్వర రావు & కొంత విస్తీర్ణంతో వేము చంద్ర పాల్ సైటు, **పడమర:** కొంత విస్తీర్ణంతో బత్తుల శిరీషా సైటు & కొంత విస్తీర్ణంతో పంచాయతి బాజారు. పై ఆస్తి అనునది కృష్ణా రిజిస్ట్రేషన్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్ గన్నవరం, ఆం.ప్రతో గలది.

సర్/మేడం,

ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్ అనునది, మీ దృష్టికి తేవడమేమనగా, సర్క్యులర్ ఎంపి నం.3380/2023 లో గౌరవ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు, విజయవాడ వారి నుండి ఆదేశాల ప్రకారం, షెడ్యూలు ఆస్తి ఖాళీచేయవలసిందిగా మిమ్ములను కోరుతూ నోటీసును ఇచ్చుటకు ఎస్.ఆర్.దుర్గా ప్రసాద్‌చేత అడ్వకేట్ కమిషనర్‌ను నియమించుట జరిగింది. కాని మీకు ఇచ్చిన నిర్ణీత సమయంలోగా మీరు షెడ్యూలు ఆస్తి నుండి మీకు చెందిన వస్తువులను తియ్యక మరియు ఆవరణను ఖాళీ చేయలేదు. ఆ విధంగా చేయుటలో విఫలం చెందారు, అందుకుగాను వేరే దారిలేక 11.02.2025న అడ్వకేట్ కమిషనర్ ఆస్తిని భౌతిక స్వాధీనంచేసుకున్నారు మరియు వాటిని **ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారికి అప్పగించారు, మరియు ఇప్పుడు ఆస్తి **ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఆదినం/కస్టడీ లో ఉంది.

ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా, **ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్** సదరు ఆస్తిని సర్ఫసీ యాక్ట్ క్రింద వేలం అమ్మకంకు తదుపరి చర్యలు తీసుకొంటుంది మరియు గెలుపొందిన కొనుగోలుదారుకు ఖాళీ ఆవరణను అప్పగించుట అనునది చాల అవసరం.

ఇట్టి పరిస్థితుల్లో మిమ్ములను ఇందుమూలంగా కోరునది ఏమనగా, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 7 రోజుల్లోగా పై షెడ్యూలు ఆస్తి నుండి మీకు చెందిన ముఖ్యమైన చరాస్తులను తొలగించవలసిందిగా కోరబడుచున్నది. షెడ్యూలు ఆస్తి నుండి మీ ముఖ్యమైన చరాస్తులను తొలగించుటకు మీకు మరియు వారికి సౌలభ్యమైన సమయంను నిర్ణయించిటకు మీరు బ్రాంచిని సంప్రదించగలరు.

అయితే సదరు నోటీసు స్వీకరణ తరువాత 7 రోజుల్లోగా షెడ్యూలు ఆస్తిలో అందుబాటులోగల మీకు చెందిన ఆర్టికల్స్‌ను మీరు తీసుకపోవలసిందిగా మిమ్ములను కోరబడుచున్నది, లేనిచో "ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది" ప్రాతిపదికన ఆస్తి అమ్మకానికి ముందుకుసాగుతాము, షెడ్యూలు ఆస్తి నుండి ఆర్టికల్స్‌ను తొలగించి వేర్‌హౌజ్‌కు మార్చబడును మరియు దానికి మీరు అద్దె చెల్లించవలసి ఉంటుంది.

ప్రదేశం: విజయవాడ, సం/- అధీకృత అధికారి,
తేది: 10.09.2025 మెసర్స్ ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున.

MANAPPURAM HOME FINANCE LTD

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179,యూనిట్ నెం.301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** ("MAHOFIN") యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ *[యాక్ట్] 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో తెలిపిన విధంగా రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు, సదరు రూల్స్ యొక్క 9తో చదువబడే సదరు *[చట్టం] యొక్క సెక్షన్ 13(4)క్రింద అతను సంక్రమించిన అధికారాలను వినియోగించి క్రింద వివరించబడిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారని ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదని, దిగువ సంబంధిత ఆస్తులతో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు మొత్తం **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

క్ర.సం	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నెంబరు/ బ్రాంచ్	సృష్టించబడిన వడ్డీకి సంబంధించి సెక్యూర్డ్ అస్సెట్ యొక్క వివరణ	డిమాండ్ నోటీసు పంపబడిన తేది & బాకీపడిన మొత్తం	స్వాధీనతా తేది
1	గుడిసే బిన్సీ జార్జ్, గుడిసే ఏలేశ్వరరావు/ MA90COLONS 000005011764/ విజయవాడ	కంచికచెర్ల గ్రామ పంచాయతీ, కంచికచెర్ల మండలం, ఎస్ఆర్ఓ కంచికచెర్ల కృష్ణా జిల్లా, పి.ఓ.చెవిటికల్లు, కృష్ణ, ఆంధ్రప్రదేశ్, పిన్: 521180 పరిధిలోని అర్ఎస్ నెం.506/2, డి.నెం.13-50, అసిస్ట్ నెం.5158లోని ఆర్‌సిసి రూఫ్డ్ బిల్డింగ్‌తో కూడిన సైట్‌తో 70 చ.గ.ల విస్తీర్ణం మొత్తం. తూర్పు:జాయింట్ పాసేజ్, పడమర: అమర్లపూడి ప్రసన్నరావు, దక్షిణం: పంచాయతీ రోడ్.	23-06-2025 & Rs.446620/-	20-09-2025

తేది: 26-09-2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సంప్రదించు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్సుల బిజినెస్ పార్క్, గన్‌పత్రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.
శాకా కార్యాలయం: డోర్.నం: 54-15-4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లేరియా, శ్రీనివాసా బ్యాంక్ కాలని, సర్వీసు రోడ్డు, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ భవనము, విజయవాడ-520008

స్థిరాస్తి అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు 2002లోని నియమం 9(1)తో చదవబడిన నియమం 8(6) ప్రకారం) సెక్యూరిటైజేషన్ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు కింద స్థిరాస్తుల అమ్మకానికి 30 రోజుల ఇ-వేలం నోటీసు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002లోని నియమం 8(6) మరియు నియమం 9(1)తో చదవబడిన చట్టం, 2002

టిసిహెచ్‌ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్ఎల్) కు తనఖా పెట్టిన క్రింద వివరించిన స్థిరాస్తిని **28-10-2025న "ఎక్కడ ఉందో అలాగే ఉంది" మరియు "ఏదో అలాగే ఉంది"** మరియు **"ఏది ఉందో అలాగే ఉంది"** మరియు ఎటువంటి రికోర్స్ ప్రాతిపదిక లేకుండా" కింద పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బకాయిలను తిరిగి పొందడానికి విక్రయించబడుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా క్రింద పేర్కొన్న రుణగ్రహీత మరియు/సహ-రుణగ్రహీత లేదా వారి చట్టపరమైన వారసులు/ప్రతినిధులకు (రుణగ్రహీతలు) ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది. రిజర్వ్ ధర మరియు ఎనర్నెస్ట్ మనీ డిపాజిట్ క్రింద పేర్కొనబడింది. అమ్మకంలో ఎటువంటి వాయిదా/నిలిపివేత లేనట్లయితే, చెప్పబడిన సెక్యూర్డ్ ఆస్తి/ఆస్తిని **28-10-2025న మధ్యాహ్నం 2.00 గంటలకు** ఇ-వేలం ద్వారా విక్రయించబడుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఇ-వేలంలో పాల్గొనడానికి ఆఎమ్‌డి డిమాండ్ డ్రాఫ్ట్ ఉన్న సీల్డ్ ఎన్వలప్‌ను **27-10-2025న లేదా అంతకు ముందు సాయంత్రం 5.00 గంటల వరకు** టిసిహెచ్‌ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారికి టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ 54-15-4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లెరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద బ్రాంచ్ చిరునామాకు సమర్పించాలి. సెక్యూర్డ్ ఆస్తి/స్థిరాస్తి అమ్మకం క్రింద వివరించిన సంక్షిప్త వివరాల ప్రకారం "పరిస్థితి ఉన్న చోట అలాగే" ఉంటుంది.

క్ర. సం.	రుణ ఖాతా నెం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)చట్టపరమైన వారసుడు(లు)/ చట్టపరమైన ప్రతినిధి/ హామీదారుడు(లు)పేరు	డిమాండ్ ప్రకటన ప్రకారం వున్న మొత్తం	రిజర్వ్ ధర	నాటికి బకాయి మొత్తం.
1.	9910512	శ్రీ.ముసునూరు వంశీ కృష్ణా సరస్చంద్రికా గ్రూప్. శ్రీమతి.దోనేపూడి స్వప్నా శ్రీమతి. గుంటూరు అనూషా	13-01-2025 నాటికి రూ. 1,10,75,316 (ఒక కోటి పది లక్షల డెభై ఐదు వేల మూడు వందల పదహారు రూపాయలు మాత్రమే)	రూ.2,21,81,500/- ఎర్నెస్ట్ మని డిపాజిట్ (ఇఎమ్‌డి) రూ.22,18,150/- స్వాధీనతా విధానం:- భౌతిక	15-09-2025 నాటికి రూ.1,24,40,735/- (ఒక కోటి ఇరవై నాలుగు లక్షల నలభై వేల ఏడు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి యొక్క వివరణ: విస్తీర్ణత 881.66 చ.గ.లు లేదా 737.16 చ.మీ.ల రెసిడెన్షియల్ సైటు నిర్మాణములతో అక్కడ వున్న అన్ని సౌలభ్య హక్కులతో మరియు దానికి అనుసంధానించబడిన ఫిక్చర్‌లు డోర్.నం.304 లో, డోర్.నం.3-50/1, మూల్యాంకనం నం.266, రాయపూడి గ్రామం, రాయపూడి గ్రామ పంచాయితీ ప్రాంతము, తుళ్ళూరు మండలం, మంగళగిరి సబ్-రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా, శ్రీ.మునుసూరు వంశీ కృష్ణా పేరు మీద వున్న వైడ్ సెటిల్మెంట్ డీడ్ నం. 12105/2016 మరియు ఈ క్రింది విధంగా **సరిహద్దులుగా విభజించబడింది:- తూర్పు:** సర్కార్ బజార్, 165.0 **దక్షిణం:** మల్లెల మల్లిఖార్జున రావు ఆస్తి 30.0 **పడమర:** సర్కార్ బజార్ 180.0 **ఉత్తరం:** ఇతరుల ఆస్తి 62: ఈ సరిహద్దులలో 881.66 చ.గ.లు లేదా 737.16 చ.మీ.లు బంగ్లా పెంకు ఇంటితో, 960 చ.అ.లు ప్లింత్ ప్రాంతం కలిగి వుంది.

వేలంలో, సాధారణంగా ప్రజలు తమ బిడ్(లు)ను వ్యక్తిగతంగా సమర్పించమని ఆహ్వానించబడతారు. ఈ అమ్మకానికి సంబంధించి ఏదైనా విధిని నిర్వర్తించాల్సిన అధికారి లేదా ఇతర వ్యక్తి, అయితే, అమ్మిన స్థిరాస్తిలో ఏదైనా వాటా కోసం ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా బిడ్ చేయకూడదు, పొందకూడదు లేదా పొందేందుకు ప్రయత్నించకూడదు.

గమనించండి: అమ్మకం సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002లో సూచించిన షరతులకు మరియు ఈ క్రింది మరిన్ని షరతులకు లోబడి ఉంటుంది: కాదు: ఆస్తుల ఇ-వేలం http://bankauctions.in/ పోర్టల్ ద్వారా 28-10-2025న మధ్యాహ్నం 2.00 నుండి 3.00 గంటల మధ్య జరుగుతుంది, ఒక్కొక్కటి 5 నిమిషాల పరిమిత పొడిగింపుతో జరుగుతుంది.

నిబంధనలు మరియు నిబంధనలు: 1. దిగువన ఉన్న షెడ్యూల్‌లో పేర్కొన్న వివరాలను దిగువ సంతకం చేసిన వ్యక్తికి సాధ్యమైనంత ఉత్తమంగా తెలియజేయడం జరిగింది, కానీ ఈ ప్రకటనలో ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా లోపానికి దిగువ సంతకం చేసిన వ్యక్తి బాధ్యత వహించదు. బిడ్ మొత్తానికి సంబంధించి లేదా బిడ్డర్‌కు సంబంధించి ఏదైనా వివాదం తలెత్తిన సందర్భంలో, అధీకృత అధికారి అభీష్టానుసారం స్థిరాస్తిని మరోసారి వేలానికి ఉంచాలి. **2. స్థిరాస్తిని రిజర్వ్ ధర కంటే తక్కువకు అమ్మకూడదు. 3.** బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: రూ.10,000/- (పది వేలు రూపాయలు మాత్రమే) **4.** ఆస్తి కొనుగోలు కోసం సమర్పించిన అన్ని బిడ్‌లు పైన పేర్కొన్న విధంగా **"టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరుతో డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఎర్నెస్ట్ మనీతో పాటు పంపాలి. బ్రాంచ్ చిరునామాలో చెల్లించాలి. వేలం తర్వాత విఫలమైన బిడ్డర్లకు డిమాండ్ డ్రాఫ్ట్‌లు తిరిగి ఇవ్వబడతాయి. "టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" చెల్లింపు కోసం, దయచేసి అధీకృత అధికారిని సంప్రదించండి. **5.** అత్యధిక బిడ్డర్ ఎల్లప్పుడూ చట్టబద్ధంగా బిడ్ చేయడానికి అర్హత కలిగి ఉండి, బిడ్ మొత్తం రిజర్వ్ ధర కంటే తక్కువ కాకుండా ఉండేలా చూసుకుంటే, విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు. ఆఫర్ చేసిన ధర సరిపోనంతగా అనిపించినప్పుడు, అలా చేయడం సరికాదని స్పష్టంగా అనిపించినప్పుడు, అత్యధిక బిడ్‌ను అంగీకరించడాన్ని తిరస్కరించడం అధీకృత అధికారి అభీష్టానుసారం ఉంటుంది. **6.** నమోదు చేయబడిన కారణాల వల్ల, అమ్మకాన్ని వాయిదా వేయడం/నిలిపివేయడం అధీకృత అధికారి అభీష్టానుసారం **7. స్థిరాస్తిని తనిఖీ చేయడానికి 15-10-2025న ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల మధ్య ముందస్తు అపాయింట్‌మెంట్ తీసుకోవాలి. 8.** విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడిన వ్యక్తి, అటువంటి ప్రకటన తర్వాత వెంటనే, కొనుగోలు డబ్బు/బిడ్ మొత్తంలో ఇరవై ఐదు శాతం, ఇందులో ఇఎమ్‌డి మొత్తం కూడా ఉంటుంది, దీనిని 24 గంటల్లోపు అధీకృత అధికారికి డిపాజిట్ చేయాలి మరియు అటువంటి డిపాజిట్ చెల్లించకపోతే, ఆస్తిని వెంటనే ప్రైవేట్ ఒప్పందం ద్వారా కొత్త వేలం/అమ్మకానికి పెడతారు. **9.** పైన పేర్కొన్న విధంగా ప్రారంభ డిపాజిట్ చేసినట్లయితే, కొనుగోలు డబ్బులో చెల్లించాల్సిన మిగిలిన మొత్తాన్ని కొనుగోలుదారు ఆస్తి అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15వ రోజు లేదా ఆ రోజు మినహా, లేదా 15వ రోజు ఆదివారం లేదా ఇతర సెలవు దినం అయితే, 15వ రోజు తర్వాత మొదటి కార్యాలయ రోజున అధీకృత అధికారికి చెల్లించాలి. **10.** పైన పేర్కొన్న వ్యవధిలోపు ఏదైనా చెల్లింపు డిఫాల్ట్ అయితే, ప్రైవేట్ ఒప్పందం ద్వారా ఆస్తిని కొత్త వేలం/అమ్మకానికి ఉంచాలి. **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** జప్తు చేస్తుంది మరియు డిఫాల్ట్ చేసిన కొనుగోలుదారు ఆస్తిపై ఉన్న అన్ని క్లెయిమ్‌లను కోల్పోతారు. **11.** ఆస్తి బాధ్యత వహించే **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు** తెలిసిన ఏవైనా భారాల వివరాలు: పై పట్టిక ప్రకారం. ఆస్తి పన్ను, విద్యుత్ మొదలైన చట్టబద్ధమైన బాధ్యతలతో సహా ఆస్తిపై ఉన్న భారాలకు సంబంధించి ఉద్దేశించిన బిడ్డర్ వారి స్వంత స్వతంత్ర విచారణలు చేసుకోవాలని సూచించబడింది. **12. ఇతర వివరాల కోసం లేదా ఆన్‌లైన్ విధానం కోసం ఇ-వేలంపై శిక్షణ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్, మెస్సస్. 4క్లోజర్, బ్లాక్ నెం.605 ఎ, 6వ అంతస్తు, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్ - 500038 ఇమెయిల్:** info@bankauctions.in/ **లేదా మనీష్ బన్సాల్, ఈమెయిల్ ఐడి** Manish.Bansal@tatacapital.com **అధీకృత అధికారి మొబైల్ నెం. 8588983696 ను సంప్రదించవచ్చు. దయచేసి మీ ప్రశ్నను వాట్సాప్ నంబర్ కు 9999078669 కు పంపండి 13.** అత్యధికంగా ప్రకటించిన బిడ్ మొత్తం కంటే అత్యధిక బిడ్డర్ 1టిడిఎస్ వర్తిస్తుంది మరియు చెల్లించాలి. చెల్లింపును అత్యధిక బిడ్డర్ యజమాని/రుణగ్రహీతల పాన్‌లో జమ చేయాలి మరియు చలాన్ కాపీని మా కంపెనీకి సమర్పించాలి. **14.** పైన పేర్కొన్న వివరాల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ https://surl.li/mmxzjt లో అందించిన దిగువ లింక్‌ను చూడండి. **15.** దయచేసి లింక్‌ను కూడా సందర్శించండి: https://www.tatacapital.com/property-disposal.html దయచేసి గమనించండి - ఈ ఆస్తి అమ్మకం/వేలం కోసం టిసిహెచ్‌ఎఫ్ఎల్ పేర్కొన్న వేలం భాగస్వామి కాకుండా మరే బ్రోకర్/ఏజెంట్‌ను నియమించలేదు. ఈ విషయంలో అన్ని ప్రశ్నలు మరియు విచారణల కోసం ఆసక్తిగల పార్టీలు కింద సంతకం చేసిన వారిని లేదా అధీకృత అధికారిని మాత్రమే సంప్రదించాలి.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 26-09-2025 సం/- అధీకృత అధికారి, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్, లిమిటెడ్.

ప్రజా సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించుకోవాలి

విజయవాడ ఉత్సవ్‌లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ, విజయవాడ :
కనుమరుగవుతున్న సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఆధునిక పోకడలతో ప్రజల సంస్కృతి మారిపోతుందని, పండుగ వచ్చిందంటే పల్లెల నుంచి పట్టణాల వరకు రికార్డింగ్ డాన్సులు జరుగుతున్నాయన్నారు. భవిష్యత్తు తరాలకు మన ఆచార, సంప్రదాయాలు, సంస్కృతి తెలియడానికి ఇలాంటి ఉత్సవాలు దోహదం చేస్తాయని తెలిపారు. వేదికపై మహిళామణులు ప్రదర్శించిన చేనేత చీరలన్నీ మన రాష్ట్రంలోనే తయారు చేయడం గర్వకారణమని, ఈ ప్రదర్శన ద్వారా మన చీరల గొప్పదనం రాష్ట్రవ్యాప్తంగా తెలిసిందన్నారు. శాసనసభ ఉప సభాపతి రఘురామ కృష్ణమరాజు మాట్లాడుతూ... మైసూరు చాముండేశ్వరి అమ్మవారి దసరా ఉత్సవాల తరహాలో విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తున్నారని అన్నారు. విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. విజయవాడ ఉత్సవ్‌ను ఇకపై ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తామని ప్రకటించారు.

అలరించిన యక్ష గానం

రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో 'సొసైటీ ఫర్ వైబ్రేంట్ విజయవాడ' సారథ్యంలో వరల్డ్స్ బిగ్గెస్ట్ ఫెస్టీవ్ కార్నివల్ 'విజయవాడ ఉత్సవ్' నగరంలోని సంగీత కళాశాలలో సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. ఈకార్యక్రమాల్లో భాగంగా గురువులు డాక్టర్ చింతా రవి, బాలకృష్ణ శిష్య బృందం ప్రదర్శించిన మోహిని భస్మాసుర కూచిపూడి యక్ష గానం ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది.

తప్పెట గూళ్లను ప్రదర్శిస్తున్న కళాకారులు

కాత్యాయినీ దేవి అలంకారంలో దుర్గమ్మ అలరించిన

సాంస్కృతిక ప్రదర్శనలు

దసరా ఉత్సవాల్లో భాగంగా కాత్యాయని దేవిగా దుర్గమ్మను అలంకరించారు. ఈ నేపథ్యంలో సందర్శకులు గురువారం తెల్లవారుజాము నుంచే పోటెత్తారు. దీంతో ఆలయానికి రద్దీ పెరిగింది. దుర్గమ్మను పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం, అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానాల తరపున ఆయా ఆలయాల అధికారులు పట్టు వస్త్రాలను సమర్పించారు. వివిధ సేవల ద్వారా దేవస్థానానికి రూ.29.63 లక్షల ఆదాయం సమకూరిందని దేవస్థానం అధికారులు తెలిపారు. కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తెప్పోత్సవ నిర్వహణకు హంస వాహనాన్ని అధికారులు సిద్ధం చేస్తున్నారు.

నియంత్రణ లేని విఐపి ప్రోటోకాల్ దర్శనాలు

విఐపిల పాసుల తాకిడితోపాటు ప్రోటోకాల్ దర్శనాలు అధికారులకు తలనొప్పిగా మారాయి. ప్రోటోకాల్, విఐపిల దర్శనాలను అరికట్టేందుకు కలెక్టర్ లక్ష్మీశా, జాయింట్ కలెక్టర్ ఇలక్కయ్య, ఆర్‌డిఒ కావూరి చైతన్య ఇంద్రకీలాద్రిపై పూర్తిస్థాయిలో సమయాన్ని కేటాయించిన ఫలితం లేకుండాపోతోంది. ఓం కారం మలుపు చినరాజు గోపురం ప్రాంతాలలో విఐపి ప్రోటోకాల్ దర్శనాల యాత్రికుల తాకిడిని నియంత్రించడం సాధ్యపడటం లేదు. రూ.100, 300 టికెట్లను కొనుగోలు చేసిన యాత్రికులు క్యూలైన్లలో గంటల తరబడి నిలిచి ఉంటున్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా దర్శనాలు చేసుకుంటూ తమను మాత్రం అడ్డుకుంటున్నారంటూ ఉత్సవ కమిటీ సభ్యురాలు, కూటమి మహిళా నాయకురాలు ఆవేదన వ్యక్తం చేశారు.

వెంటాడుతున్న యూరియా కొరత

- కావాల్సింది 1093 మెట్రిక్ టన్నులు .. ఇచ్చింది 983 మెట్రిక్ టన్నులు
- వారం రోజుల కిందట ఇచ్చిన స్లిప్పులకు ఇంకా అందని యూరియా

ప్రజాశక్తి - చీపురుపల్లి (విజయనగరం)
ఖరీఫ్ సీజన్ ఈ నెలాఖరుతో ముగుస్తున్నప్పటికీ యూరియా కొరత రైతులను వెంటాడుతూనే ఉంది. వేసిన వరి పంట పొట్ట దశకు చేరింది. అయినప్పటికీ రైతులకు అవసరమైన యూరియా అందక పోవడంతో ఆందోళన చెందుతున్నారు. తమకు పలుక బడి ఉన్న చోటల్లా అప్పులు చేసి వరి పంటను వేసామని అయితే ఆ పంటకు అందించాల్సిన యూరియా తగినంత అందక పోవడంతో తాము నష్టపోతామేమోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి పంటకు వాతావరణం అనుకూలంగా ఉన్నప్పటికీ యూరియా సకాలంలో వేయకపోతే నష్టపోతామే మోనని రైతుల చెబుతున్నారు. యూరియా కోసం ఈ నెల 16, 17, 18, 19 తేదీలలో రైతులకు స్లిప్పులు ఇచ్చినప్పటికీ వారం రోజుల అవుతన్నా వారిక యూరియా అందడం లేదంటూ రైతులు వాపోతున్నారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలంలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వరి పంటను 2,604 హెక్టార్లలో రైతులు వేశారు. మరో 1350 హెక్టార్లలో మొక్కజొన్న పంటను పండిస్తున్నారు. దీనికి సంబంధించి 1093 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ప్రారంభం నాటి నుండి ఇప్పటి వరకు రైతు సేవా కేంద్రాలకు 282 మెట్రిక్ టన్నులు, పిఎసియస్‌లకు 168 మెట్రిక్ టన్నులతో పాటు ప్రైవేటు డీలర్లకు 533 మెట్రిక్ టన్నులు వెరసి 983 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే రైతులకు అధికారులు అందజేశారు. ఇంకా 110 మెట్రిక్ టన్నుల యూరియా ప్రభుత్వం నుండి రావాల్సి ఉంది. అయితే ఖరీఫ్ సీజన్ ఈ నెలాఖరు నాటికి పూర్తి కానుండటంతో యూరియా కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికైనా రైతులకు యూరియా ఇచ్చి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

అధిక మొత్తంలో వాడకం

వాడవలసిన దానికంటే రైతులు ఎక్కువ మొత్తంలో ఎరువులు వాడడం వల్లనే యూరియా కొరత వచ్చింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండి ఇప్పటి వరకు 983 మెట్రిక్ టన్నుల యూరియాని రైతులకు అందజేశాం. ఇంకా అవసరమైతే రైతులకు యూరియా అందిస్తాం.

- సూర్యకుమారి, వ్యవసాయ శాఖాధికారి చీపురుపల్లి

సెంట్రల్ బ్యాంక్ రీజనల్ కార్యాలయంలో స్వచ్ఛోత్సవ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో
గుంటూరులోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయంలో స్వచ్ఛోత్సవ్ 2025 కార్యక్రమం గురువారం జరిగింది.

బొమ్మిడాల కాంప్లెక్స్ ఆదాయపు పన్ను భవనం నుండి విజిలెన్స్ అవగాహన వాకథాన్, బైక్ ర్యాలీ నిర్వహించారు. కడప రీజియన్ రీజినల్ హెడ్ ఇ వెంకటేశ్వరరావు, సిబ్బందికి పరిశుభ్రత నిర్వహణ గురించి ప్రసంగించారు. విజిలెన్స్ అవగాహనపై సందేశం ఇచ్చారు. చీఫ్ మేనేజర్లు బికె ప్రసాద్, రాకేష్ రంజన్, విజిలెన్స్ అధికారి రాజన్ కుమార్, ఇతర సిబ్బంది ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

పేదలంతా ఐక్యం కావాలి : అమ్రారామ్, వెంకట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో
వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, గ్రామీణ పేదలు ఐక్యంగా పోరాడాలని లోక్‌సభ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అమ్రారామ్, ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పిలుపునిచ్చారు. రాజస్థాన్‌లోని శ్రీ గంగానగర్ పట్టణంలో గురువారం అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) 9వ రాష్ట్ర మహాసభ ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో అమ్రారామ్, బి. వెంకట్ మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రాల్లోని బిజెపి డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను అమలుచేస్తూ గ్రామీణ పేదల జీవనాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నాయని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరచి, గ్రామీణ కార్మికులను నిరుద్యోగం, వలసల బాట పట్టేలా చేస్తున్నారని చెప్పారు. అభివృద్ధి పేరుతో పేదల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకొని కార్పొరేట్లకు ఇస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ సంస్థలపై దాడులు, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే చర్యలు విపరీతంగా పెరిగాయన్నారు. బిజెపి చెబుతున్న గుజరాత్ మోడల్ అంటే కొద్దిమంది కార్పొరేట్ల కోసం పేదలను దోపిడీ చేసేదని చెప్పారు. ఎల్‌డిఎఫ్ నేతృత్వంలోని కేరళ మోడల్ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడుతూ, ప్రజల కోసం విద్య, ఆరోగ్యం, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు. ఆ తరహా విధానాల అమలు కోసం పేదలంతా పోరాడాలని పిలుపునిచ్చారు.

'ఇంటర్నల్ హ్యాకథాన్'తో కొత్త ఆవిష్కరణలు

- జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్

ప్రజాశక్తి-అనంతపురం
స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్-2025తో విద్యార్థుల ప్రతిభను దేశానికి పరిచయం చేయడమే కాకుండా కొత్త ఆవిష్కరణలకు దారితీస్తుందని ప్రిన్సిపల్ పి.చెన్నారెడ్డి తెలిపారు. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్శిటీ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్-2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విభిన్న విభాగాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, తమ ఆవిష్కరణాత్మక ఆలోచనలు, సాంకేతిక ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులు వాస్తవ సమస్యలకు వినూత్న పరిష్కారాలను ప్రాజెక్టుల రూపంలో చూపించారు. కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, మెకానికల్, సివిల్ మొదలైన విభాగాల నుండి వచ్చిన బృందాలు తమ ప్రతిభను ప్రదర్శించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ వంటి జాతీయస్థాయి కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనడం గర్వకారణమన్నారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను సాంకేతిక పరిజ్ఞానంతో మిళితం చేసి సమాజానికి ఉపయోగపడే పరిష్కారాలను అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇసిఇ విభాగాధిపతి జి.మమత, సంచాలకులు ఇ.కేశవరెడ్డి, పి.రమణారెడ్డి, ఆర్.రాజశేఖర్, బి.లలిత, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తమ్మతల్లి జాతరకు పోటెత్తిన జనం

ప్రజాశక్తి- కోటబొమ్మాళి (శ్రీకాకుళం)
కొత్తమ్మతల్లి జాతర శతాబ్ది ఉత్సవాలు అంబరా న్ని తాకాయి. ఈ ఉత్సావాలు చివరి రోజై గురువారం అత్యంత వైభవంగా ముగిశాయి. ఈ ఉత్సవాలు సందర్భంగా వేకువజాము నుంచే యాత్రికులు వేలాది సంఖ్యలో క్యూలైన్లలో బారులు తీరి కొత్తమ్మతల్లిని దర్శించుకున్నారు. కొత్తపేట కూడలి నుంచి కోటబొమ్మాళి వరకు రెండు కిలోమీటర్లు దారిపొడవునా బారులు తీరారు. పోలీసులు ట్రాఫిక్ నియంత్రణకు పలుచోట్ల వాహనాలను పార్కింగ్ చేయించారు. పగటి వేషాలు, కొయ్యి డ్యాన్సులు అలరించాయి. స్థానిక రెడ్డిక వీధిలోని కమ్మకట్టు చిన్నఅప్పలస్వామి ఇంటి నుంచి అమ్మవారి జంగిడిని పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు మధ్య తీసుకొచ్చారు. మహిళలు పసుపు కలశాలతో ఊరేగింపుగా వచ్చారు.

నింగికెగసిన అగ్ని ప్రైమ్

భారత అమ్ములపొదిలో మరో అస్త్రం..

భువనేశ్వర్: భారత్ ఆయుధ శక్తి మరో కీలక ముందడుగు వేసింది. తొలిసారి రైలు పైనుంచి బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించే సామర్థ్యాన్ని పరీక్షించింది. ఈ విషయాన్ని రక్షణ పరిశోధనాభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఒ), రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటించారు. అణుసామర్థ్యం ఉన్న అగ్ని ప్రైమ్ క్షిపణిని దీనిపైనుంచి ప్రయోగించినట్టు రాజ్‌నాథ్ తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. ఆయన డిఆర్‌డిఒను అభినందించారు. "ప్రత్యేకంగా డిజైన్ చేసిన రైల్ బేస్డ్ మొబైల్ లాంఛర్ నుంచి తొలిసారి క్షిపణి ప్రయోగం చేపట్టాం. రైల్ నెట్‌వర్క్ సాయంతో ఎటువంటి ముందస్తు ఏర్పాట్లు లేకుండా దేశంలో ఎక్కడికైనా వేగంగా తరలించి, తక్కువ రియాక్షన్ టైమ్‌లో శత్రువు కంటపడకుండా ప్రయోగించవచ్చు" అని పేర్కొన్నారు. అగ్నిప్రైమ్ మిసైల్‌లో చాలా అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయి. రింగ్ లేజర్ గైరో ఆధారిత ఇనర్షల్ నేవిగేషన్, మైక్రో ఇనర్షల్ నేవిగేషన్ సిస్టమ్‌లను అమర్చారు. దీంతోపాటు జిపిఎస్, నావిక్ శాటిలైట్ నేవిగేషన్లకు కూడా దీన్ని వాడుకొనే ఆప్షన్ ఉంది. ఇక ఈ మిసైల్‌కు ఉన్న కెనిస్టర్ డిజైన్ కారణంగా తేలిగ్గా ఎక్కడికైనా రవాణా చేసి భద్రపర్చవచ్చు. ఇది లాంఛింగ్‌కు అవసరమైన సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ఇప్పటికే అగ్ని-పి క్షిపణి పలు టెస్టుల్లో సామర్థ్యాన్ని నిరూపించుకొంది.

రూ.62వేల కోట్లతో 97 తేజస్ ఫైటర్‌జెట్లు

- హెచ్‌ఎఎల్‌తో రక్షణశాఖ ఒప్పందం

న్యూఢిల్లీ : వాయుసేనలో కీలక సేవలందించిన మిగ్-21 యుద్ధ విమానాలకు వీడ్కోలు పలకనున్న రక్షణ శాఖ.. వీటి స్థానంలో తేజస్ జెట్లను ప్రవేశపెట్టనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రూ.62,370 కోట్లతో 97 తేజస్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించి హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఎఎల్)తో రక్షణశాఖ ఒప్పందం చేసుకొంది. ఇందుకోసం ప్రధాని మోడీ నేతృత్వంలో భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిఎస్‌ఎస్) గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నెలలోనే ఈ ఒప్పందం పూర్తయ్యింది.మిగ్-21 యుద్ధవిమానాల స్థానంలో ఈ సింగిల్ ఇంజిన్ ఎంకె-1ఎ తేజస్ జెట్‌లను ప్రవేశపెడుతున్నారు. తాజాగా సమీకరిస్తున్న 97 విమానాల్లో.. 68 యుద్ధవిమానాలు, 29 ట్విన్ సీటర్స్ ఉండనున్నట్టు రక్షణశాఖ వెల్లడించింది. ఈ అత్యాధునిక ఫైటర్ జెట్లలో ఉత్తమ్ ఎఇఎస్‌ఎ రాడార్, స్వయం రక్షా కవచ్ వ్యవస్థలతోపాటు కంట్రోల్ యాక్చ్యుయేటర్‌లు ఉంటాయి. వీటిలో 64శాతానికి పైగా దేశీయ కంటెంట్, 67 దేశీయ ఉత్పత్తులు ఉండనున్నాయని రక్షణశాఖ పేర్కొంది. 2027-28 నుంచి వీటి సేకరణ ప్రారంభమవుతుందని తెలిపింది. ఈ ప్రాజెక్టు వచ్చే ఆరేళ్లలో ఏడాదికి 11,750 ఉద్యోగాలను సృష్టిస్తుందని పేర్కొంది. హెచ్‌ఎఎల్‌తో ఇది రెండో ఒప్పందం కాగా.. రూ.48వేల కోట్లతో 83 తేజస్ యుద్ధవిమానాల సమీకరణకు రక్షణ శాఖ 2021 ఫిబ్రవరిలో ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే.

నాలుగు నెలల నుండి ఏం చేస్తున్నారు?

- ఆ అధికారులను కాపాడుతున్నారా?
- ఇది తీవ్రమైన కోర్టు ధిక్కారమని అర్థమవుతోందా
- మధ్యప్రదేశ్ ప్రభుత్వం, సిబిఐలపై సుప్రీం ఆగ్రహం
- కస్టడీ మరణాలపై ఇద్దరు పోలీసు అధికారులను అరెస్టు చేయలేదని ఆగ్రహం

న్యూఢిల్లీ : గతేడాది జులైలో కస్టడీలో వుండగా ఇద్దరు వ్యక్తుల మరణానికి కారణమైన ఇద్దరు పోలీసు అధికారులను అరెస్టు చేయడంలో విఫలమైనందుకు మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, సిబిఐని సుప్రీం కోర్టు గురువారం తీవ్రంగా మందలించింది. మే 15న జారీ చేసిన ఆదేశాలను ఇంతవరకు అమలు చేయకపోవడాన్ని తీవ్రమైన కోర్టు ధిక్కారంగా పరిగణించామని పేర్కొంది. "నాలుగు నెలలకు పైగా గడిచాయి. కానీ కోర్టు ఆదేశాలు ఇంతవరకు అమలు కాలేదు. అంటే మీరు ఆ అధికారులను కాపాడుతున్నట్లు కనిపిస్తోంది." అని జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన బెంచ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. మృతుని పిల్లలు దాఖలు చేసిన కోర్టు ధిక్కార పిటిషన్‌పై విచారణ జరిపిన బెంచ్ ఈ వ్యాఖ్యలు చేసింది. గతంలో రాష్ట్ర పోలీసులు ఈ దర్యాప్తులో వాస్తవాలను దాచిపెడుతూ రాజీపడే ప్రయత్నాలు చేస్తున్నారని వార్తలు రావడంతో మధ్యప్రదేశ్ పోలీసుల దర్యాప్తు బాధ్యతలను సిబిఐకి బదలాయిస్తూ కోర్టు, కస్టడీ మరణాలకు కారణమైన పోలీసు అధికారులను వెంటనే అరెస్టు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. నెల రోజులు దాటకుండా ఈ అరెస్టులు జరగాలని పేర్కొంది. కోర్టు ఇంత స్పష్టంగా ఆదేశాలు జారీ చేసినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ ఆ నిందితులైన అధికారులకు వేతనాలు జారీ చేస్తూనే వుందని పిటిషనర్ తరపు న్యాయవాది పాయోషి రాయ్ వాదించారు. దీనిపై నాగరత్న తీవ్రంగా స్పందించారు. అరెస్టు చేయాలని ఆదేశాలు జారీ అయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఎలా వేతనాలు మంజూరు చేస్తుందని ప్రశ్నించారు. ఇది స్పష్టంగా రాష్ట్ర ప్రభుత్వం కోర్టు ధిక్కారం కిందకే వస్తుందన్నారు. అరెస్టు చేయాల్సిన బాధ్యత సిబిఐదేనని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది చెప్పారు. దానికి తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసిన జస్టిస్ మహదేవన్, ఇంత తీవ్రమైన నేరం జరిగితే రాష్ట్ర ప్రభుత్వంలో భాగమైన మీరు బాధ్యతలను ఎలా వదిలించేసుకుంటారని తీవ్రంగా ప్రశ్నించారు.దానిపై సిబిఐ తరపున వాదనలు వినిపిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ రాజా ఠాకరే మాట్లాడుతూ, బుధవారం వారిద్దరినీ సస్పెండ్ చేశామని కోర్టుకు తెలియజేశారు. వారి ఆచూకీ తెలియజేసిన వారికి ఒక్కొక్కరికీ రూ.2లక్షలు నగదును కూడా ప్రకటించామన్నారు. నిన్నే ఎందుకు చేశారు? ఏప్రిల్ నుండి వారు పరారీలో వున్నారని మీరు చెబుతున్నారు. అంటే అర్థం ఏమిటి? మీ ప్రయత్నాలన్నీ కేవలం కంటి తుడుపు చర్యలే అని న్యాయమూర్తులు తీవ్రంగా వ్యాఖ్యానించారు. తక్షణమే వారి ఆచూకీని కనుగొనేందుకు రాష్ట్ర డిజిపిని కలవాల్సిందిగా సిబిఐని ఆదేశించింది. ఆ పోలీసు అధికారులు ఇండోర్‌లో ఒక సెషన్స్ కోర్టులో ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేశారని పిటిషనర్ తరపు న్యాయవాది చెప్పారు. దానిపై జస్టిస్ మహదేవన్ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తూ, 'మీరు వారిని కాపాడుతున్నారు. సుప్రీం ఆదేశాలకు వ్యతిరేకంగా ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేసే ధైర్యం వారికి ఎలా వచ్చిందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం పదే పదే చేసిన అభ్యర్థనల మేరకు ఈ నెల 26కి కేసును కోర్టు వాయిదా వేసింది.

కబడ్డీలో శ్రీకాకుళం ట్రిపుల్ ఐటికి ప్రథమస్థానం

- 11 మంది సౌత్ జోన్‌కు ఎంపిక

ప్రజాశక్తి - ఎచ్చెర్ల
నూజివీడు ట్రిపుల్ ఐటి క్యాంపస్‌లో ఈనెల 22, 23 తేదీల్లో కబడ్డీ, ఫెన్సింగ్ క్రీడా విభాగాలకు సంబంధించిన ఇంటర్ కాలేజీ టోర్నమెంట్‌లో శ్రీకాకుళం ట్రిపుల్ ఐటి ఐటీ బాలురు, బాలికల జట్లు ప్రథమ స్థానంలో నిలిచాయి. ఈ ప్రతిభ ఆధారంగా, అక్టోబర్ 7వ తేదీన నిర్వహించే సౌత్ జోన్ క్రీడలకు శ్రీకాకుళం ట్రిపుల్ ఐటి తరుపున ఆరుగురు బాలురు, ఐదుగురు బాలికలు ఎంపికయ్యారు. విజేతలకు ట్రిపుల్ ఐటి డైరెక్టర్ కె.వి.జి.డి. బాలాజీ అభినందనలు తెలిపారు.

7న రాష్ట్ర వ్యాప్త నిరసనలు

- సిఐటియు, ఎపి రైతు, వ్యవసాయ కార్మిక, కౌలు రైతుల సంఘాల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
శ్రామిక వర్గ ప్రజల శ్రమను కొల్లగొట్టడానికి కార్పొరేట్, పెట్టుబడిదారులకు లాభాలు కట్టబెట్టేందుకు పని గంటలను పెంచాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిఐటియు, ఎపి రైతు, వ్యవసాయ కార్మిక, కౌలు రైతుల సంఘాల రాష్ట్ర కమిటీలు తెలిపాయి. ప్రభుత్వ ఆలోచనకు వ్యతిరేకంగా అక్టోబరు 7న రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చాయి. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన నాలుగు సంఘాల సంయుక్త సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ మాట్లాడుతూ.. కేంద్రంలో 3వ సారి ఎన్డీఎ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన అనంతరం దేశ సంపదను కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు కట్టబెడుతుందని, ఈ బడ్జెట్‌లోనే సుమారు రూ.65 వేల కోట్లు కార్పొరేట్ రుణాలను మాఫీ చేసిందన్నారు. 150 ఏళ్ల కిందట ప్రపంచ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి తిలోదకాలు ఇచ్చిందన్నారు. తొలత గుజరాత్‌లోను, అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వాలు పని గంటలు పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. అక్టోబరు 7న రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో పని గంటల పెంపునకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, ఆయా సంఘాల నాయకులు కె.సుబ్బరావమ్మ, దడాల సుబ్బారావు, వి.కృష్ణయ్య, వై.కేశవరావు, పి.బలరామ్, వై.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుడు షేక్ బషీకి మెరుగైన వైద్యం అందించాలి : సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
అనంతపురం జిల్లా రాప్తాడులో విద్యుత్ ప్రమాదానికి గురై 95 శాతం కాలిన గాయాలతో చికిత్స పొందుతున్న కార్మికుడు షేక్ బషీకి మెరుగైన వైద్యం అందించాలని, కుటుంబానికి ఆర్థికంగా చేయూత నివ్వాలని సిఐటియు రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. గాయపడిన పశ్చిమ బెంగాల్‌కు చెందిన బషీని కాంట్రాక్టర్, విద్యుత్ శాఖ అధికారులు మెరుగైన వైద్యం అందించేందుకు తగిన చర్యలు తీసుకోకపోవడాన్ని సిఐటియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వి నాగేశ్వరరావు, సిహెచ్.నరసింగరావులు గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ప్రమాదానికి కారణమైన విద్యుత్ అధికారులపై ప్రభుత్వం శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చే కార్మికులకు రక్షణ చర్యలు చేపట్టడం లేదన్నారు. కనీసం వారి పేర్లు నమోదు చేయడం వంటి ప్రాథమిక చర్యలను కార్మిక శాఖ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం లేదని తెలిపారు. ఫలితంగా వారితో పని చేయించుకునే సంస్థలు కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. ప్రమాదం జరిగిన సందర్భంలో మెరుగైన వైద్యం చేయించడం, ప్రమాదంలో వెరైనా చనిపోతే నష్టపరిహారం ఇవ్వడంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరారు.

జల విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యత

- అక్టోబర్ డిమాండ్‌ను అందుకోవాలి
- సమీక్షలో సిఎస్ విజయానంద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
విద్యుత్ సరఫరాను సమర్ధవంతంగా నిర్వహించేందుకు వ్యూహంలో భాగంగా జలవిద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ విద్యుత్ సంస్థల అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా పరిస్థితిపై సచివాలయంలో గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు. పవన, సౌర వంటి పునరుత్పాదక ఇంధన వనరులను సమన్వయం చేసే సమయంలో వాతావరణ మార్పుల కారణంగా సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిపై ఎక్కువ ఆధారపడకూడదని, వాటికి ప్రత్యామ్నాయంగా జల, థర్మల్ ఉత్పత్తులపై దృష్టి సారించాలని ఆదేశించారు. తద్వారా నిరంతర విద్యుత్ సరఫరా అందించవచ్చని చెప్పారు. ఇందుకు సంబంధించి జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. అక్టోబర్‌లో 10,963 మెగావాట్లుగా నమోదయ్యే అవకాశం ఉందని, అందుబాటులో 10,965 మెగావాట్లు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెన్‌కో ఎండి ఎస్ నాగలక్ష్మీ, ట్రాన్స్‌కో జెఎండి ఐ పృధ్వీతేజ్, డైరెక్టర్లు ఏకెవి భాస్కర్, జెవి రావు, ఎన్‌వి రమణమూర్తి, జెన్‌కో డైరెక్టర్లు ఎం సుజయ్‌కుమార్, పి అశోక్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కడప మేయర్ కేసులో కౌంటర్ వేయండి

- మున్సిపల్ శాఖ కార్యదర్శి, ఇతరులకు హైకోర్టు నోటీసులు

ప్రజాశక్తి, అమరావతి
కడప మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ పదవి నుంచి తొలగిస్తూ మున్సిపల్ శాఖ ఉత్తర్వులను సవాలు చేస్తూ మాజీ మేయర్ సురేష్ బాబు వేసిన పిటిషన్‌ను గురువారం హైకోర్టు విచారించింది. కౌంటర్ దాఖలు చేయాలని మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి/కమిషనర్, కడప మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్, కడప రీజినల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్, కడప ఎమ్మెల్యే రెడప్పగారి మాధవిరెడ్డిలకు నోటీసులు ఇచ్చింది. విచారణను అక్టోబర్ 17కి వాయిదా వేస్తూ జస్టిస్ ఎన్.హరినాథ్ గురువారం ఆదేశాలు ఇచ్చారు. మాజీ మేయర్ సురేష్ బాబు పిటిషన్ తరపు సీనియర్ న్యాయవాది ఎస్.శ్రీరామ్ గురువారం వాదనలు వినిపిస్తూ సీఎం ఆఫీసు ఆదేశాలతో రాజకీయ కారణాలతో తొలగించారన్నారు. వర్ధిని కనస్ట్రక్షన్స్ కంపెనీ పిటిషనర్ భార్య, కొడుకలది కాదన్నారు. ఆ కంపెనీకి పనుల కేటాయింపుల గురించి పిటిషనర్‌కు తెలియదన్నారు. రూ.10లక్షల లోపు విలువ పనులను కేటాయించే అధికారం కమిషనర్‌కు ఉందన్నారు. ప్రభుత్వ ప్రత్యేక ప్లీడర్ యతీంద్రదేవ్ ప్రతివాదన చేస్తూ, కాంట్రాక్ట్ పనులను మేయర్ కుటుంబ సభ్యులకు అప్పగించడం చెల్లదని, మేయర్ భార్య,కుమారుడికి చెందిన వర్ధిని కనస్ట్రక్షన్స్ కంపెనీకి పనులు కేటాయింపు చేశారన్నారు. పిటిషనర్‌కు నోటీసులు ఇచ్చి వివరణ తీసుకున్నాకే తొలగింపు ఉత్తర్వులు వెలువడ్డాయన్నరు. కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి తరపున సీనియర్ న్యాయవాది బి.ఆదినారాయణరావు వాదిస్తూ మేయర్ అయినవాళ్లకు కాంట్రాక్ట్ అప్పగిస్తే మేయర్ పదవికి అనర్హత వేటు పడుతుందన్నారు. ప్రతివాదులకు నోటీసులు ఇచ్చిన హైకోర్ట విచారణను వచ్చే నెల 17కి వాయిదా వేసింది.

వేణుగోపాలస్వామి ఆలయ భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగింపుపై స్టే

ప్రజాశక్తి, అమరావతి
ఎన్‌టిఆర్ జిల్లాలోని గంపలగూడెం మండలం, వినగడపలోని శ్రీ జగన్మోహన వేణుగోపాలస్వామి ఆలయానికి చెందిన వేల కోట్ల రూపాయల విలువైన 1096.37 ఎకరాల భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగింపు చర్యలను హైకోర్టు అడ్డుకుంది. ఆలయ భూముల జాబితా నుంచి తొలగించాలని జిల్లా రిజిస్ట్రార్‌ను కోరుతూ దేవదాయ శాఖ కమిషనర్ గత ఆగస్టు 13న రాసిన లేఖ అమలును నిలిపివేసింది. ఆలయ భూములపై థర్డ్ పార్టీకి హక్కులు కల్పించరాదని ప్రభుత్వానికి ఆదేశించింది. ఈ వ్యవహారంపై లోతుగా విచారణ చేస్తామంది. దేవదాయశాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్, జిల్లా దేవదాయ అధికారి, జిల్లా రిజిస్ట్రార్, జిల్లా కలెక్టర్, ఆలయ ఈవోలకు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలంది. విచారణ అక్టోబర్ 27కి వాయిదా వేస్తూ జస్టిస్ నూనెపల్లి హరినాథ్ గురువారం మధ్యంతర ఆదేశాలిచ్చారు.

శ్రీ జగన్మోహన వేణుగోపాలస్వామి ఆలయాల భూముల్లో తమకు చెందిన 28.35 ఎకరాల భూమి ఉందని మేకా తనుజ్ రంగయ్య అప్పారావు ఇతరులు మూడేళ్ల క్రితం పిటిషన్ వేశారు. ఇవి ఆలయ భూములేనని దేవాదాయ శాఖ వాదించింది. దీనిపై సింగిల్ జడ్జి ఈ 28.35 ఎకరాలను నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించాలని గత అక్టోబర్ 18న తీర్పు చెప్పారు. ఇందుకు అనుగుణంగా నిషేధిత జాబితా నుంచి తొలగించాలని పిటిషనర్లు కోరారు. అయితే, దేవాదాయ కమిషనర్ మొత్తం 1036 ఎకరాలను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని జిల్లా రిజిస్ట్రార్‌కు లేఖ రాశారు. దేవాదాయ శాఖ అప్పీల్ చేయకుండా మొత్తం దేవుడి భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగింపునకు లేఖ రాయడంపై గంపలగూడెంకి చెందిన అన్నవరపు కాంత్రి కుమార్, విజయవాడలోని న్యాయవాది అనంత లక్ష్మీ హైకోర్టులో పిటిషన్లు వేశారు. దాతలిచ్చిన భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగింపు చర్యలను అడ్డుకోవాలని కోరారు. దీనిపై హైకోర్టు దేవదాయ కమిషనర్ రాసిన లేఖ అమలును తాత్కాలికంగా నిలిపివేసింది. విచారణను అక్టోబర్ 27కి వాయిదా వేసింది..

తక్షణమే ఆ కంటెంట్‌ను తొలగించండి

- హీరో నాగార్జున పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సినీ హీరో అక్కినేని నాగార్జున వ్యక్తిగత హక్కులు (పర్సనాలిటీ రైట్స్)ను కాపాడతామని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. అనుమతి లేకుండా తన పేరు, ఇమేజ్ వాణిజ్య అవసరాలకు వాడుతున్నారని, అసభ్యకరమైన కంటెంట్‌ను సృష్టిస్తున్నారని పేర్కొంటూ ఢిల్లీ హైకోర్టును హీరో నాగార్జున ఆశ్రయించారు. తన ఫొటోలు, వీడియోలు, పేరును ఉపయోగించి పలు వెబ్‌సైట్లు, సోషల్ మీడియా వేదికలు అక్రమంగా వ్యాపారం చేస్తున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రధానంగా ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ (ఎఐ) సహాయంతో యూట్యూబ్ షార్ట్స్, ఇతర వీడియోలు క్రియేట్ చేయడం, వాటిని నాగార్జున పేరుతో హ్యాష్ ట్యాగ్‌లు ఇస్తున్నారని తెలిపారు. మరికొందరు తన ఫొటోలను మార్ఫింగ్ చేసి, అసభ్యకరమైన కంటెంట్, లింక్‌లు సృష్టిస్తున్నారని, ఇది తన వ్యక్తిగత ప్రతిష్టకు తీవ్ర భంగం కలిగిస్తోందని పేర్కొన్నారు. ఇది తన వ్యక్తిత్వ హక్కులను ఉల్లంఘించడమే అవుతోందన్నారు. ఈ పిటిషన్‌ను గురువారం జస్టిస్ తేజస్ కరియా సింగ్ ధర్మాసనం విచారించింది. పిటిషనర్ నాగార్జున తరపున ప్రవీణ్ ఆనంద్, వైశాలి మిట్టల్, విభవ్ మిథల్, ఆనంద్ శివంగ్ హాజరయ్యారు. ప్రవీణ్ ఆనంద్ వాదనలు వినిపిస్తూ అశ్లీల కంటెంట్, మర్చండైజింగ్, ఎఐ జనరేటెడ్ కంటెంట్ వంటి మూడు రూపాల్లో నాగార్జున ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని తెలిపారు. ఇందుకు సంబంధించి 14 (యూనిఫాం రిసోర్స్ లొకేటరీ) యుఆర్ఎస్ లు కోర్టుకు సమర్పించారు. దీనిపై జస్టిస్ కరియా స్పందిస్తూ... 'మీరు మూడు మార్గాల్లో మీ వ్యక్తిత్వ హక్కులు ఉల్లంఘించబడుతున్నట్లు గుర్తించారు. యుఆర్ఎల్ మీ దగ్గర ఉన్నాయి. ఆ లింక్‌లను తొలగించాలని వారికే చెప్పవచ్చు. మేమిచ్చే ఆదేశాలతో ఎంతకాలం ఇలాంటివి ఆపగలం' అని వ్యాఖ్యానించారు. అయినప్పటికీ, హీరో నాగార్జున వ్యక్తిగత హక్కులను కాపాడేందుకు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

వాయుగుండంగా బలపడనున్న అల్పపీడనం

- పలు జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఉత్తర, మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్‌జైన్ తెలిపారు. ఇది పశ్చిమ దిశగా కదులుతూ దక్షిణ ఒడిశా – ఉత్తరాంధ్ర తీరాలకు ఆనుకుని వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో శుక్రవారానికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం ఉదయానికి దక్షిణ ఒడిశా – ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందని తెలిపారు. మత్స్యకారులు సోమవారం వరకూ సముద్రంలో వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. దీని ప్రభావంతో శుక్రవారం రాష్ట్రంలో కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు, శనివారం ఉత్తరాంధ్ర, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలో మీటర్లతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లోను, హోర్డింగ్‌ల వద్ద ఉండరాదని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పొంగి పొర్లే వాగులు, కాలువలు, రోడ్లు దాటే ప్రయత్నం చేయరాదన్నారు. శుక్రవారంనాడు పల్నాడు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు, కురిసే అవకాశం ఉందన్నారు. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, నెల్లూరు జిల్లాల్లో కొన్ని చోట్ల బారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో విస్తృతంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు.

ఎస్‌సి వర్గీకరణ బిల్లుకు మండలి ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

కులాల మధ్య దూరం పెంచారన్నారు. తాజా పరిణామాలతో మాల, మాదిగ కులాల మధ్య అంతరాలు పెరిగాయన్నారు. ఇరు తరగతుల మధ్య సయోధ్య పెంచాలన్నారు. కొన్ని రాజకీయ శక్తులు వీరి మధ్య ఐక్యత ఉండకూదని కోరుకుంటున్నాయన్నారు. అయినా ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. ఎమ్మెల్సీ ఎం.అరుణ్‌కుమార్ వైసిపి హయంలోనే సామాజిక న్యాయం జరిగిందని ఇరు తరగతులకు అన్ని అంశాల్లో న్యాయం జరిగిందన్నారు. సామాజిక న్యాయం కోసం బిల్లుకు మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. మండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు మాట్లాడుతూ షెడ్యూలు కులాల మధ్య వ్యత్యాసం ఏర్పడటం సమాజానికి మంచిది కాదన్నారు. షెడ్యూల కులాల్లో ఒక తరగతి వారు ముందుంటానికి చదువు ప్రధాన కారణం అన్నారు. రెండో తరగతి వారికి కూడా చదువు కోవడానికి అవకాశాలు పెంచాలన్నారు. ఇరువురికి చదువుకు తగిన అవకాశాలను పెంచగలిగితే రిజర్వేషన్ ఫలాలు అనుభవించగలుగుతారన్నారు. ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ షెడ్యూలు కులాల వారంతా ఐక్యంగా ఉండాలని తమ పార్టీ కోరుకుంటుందన్నారు. బిల్లుకు మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ చైర్మన్ మోషన్ రాజు చేసిన సూచనలను పరిగణలోకి తీసుకుని భవిష్యత్తులో చేసే సవరణలలో మార్పు చేస్తామన్నారు.

పోలీసు తూటాలకే నలుగురు బలి

- లడక్ బౌద్ధ అసోసియేషన్ ప్రకటన
- కుటుంబ సభ్యులకు భౌతిక కాయాల అప్పగింత
- స్థానికులు బయటకు రాకుండా భద్రతా దళాల హెచ్చరికలు
- 42 మంది అరెస్టు
- విద్యాసంస్థల మూత
- కార్గిల్‌లో బంద్

లేహ్‌లో నిర్మానుష్యంగా ఉన్న రహదారి

లేహ్ : లేహ్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని, ఉద్యోగాలు, ఉపాధి చూపాలని కోరుతూ లేహ్‌లో జరిగిన ఆందోళనలో నలుగురు మృతికి పోలీసుల తుపాకీ తూటాలే కారణమని లడక్ బౌద్ధ అసోసియేషన్ (ఎల్‌బిఎ) గురువారం ప్రకటించింది. ఏకపక్షంగా పోలీసులు కాల్పుల వర్షం కురిపించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించింది. మృతుల్లో లడఖ్ స్కౌట్స్ నుంచి రిటైరైన సైనికుడు త్సేవంగ్ తార్చిన్ (46), జిగ్మెట్ దోర్జే (25), స్టాన్జిన్ నామ్యాల్ (23), రించెన్ దదుల్ (20) ఉన్నారు. వారి మృతదేహాలను కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు. అంత్యక్రియలను నిర్వహించేందుకు ఎల్‌బిఎను లేహ్ పరిపాలనా వ్యవస్థ నియమించింది. స్థానికులెవరూ బయటకు రావద్దంటూ భద్రతా దళాల వాహనాలు స్పీకర్ల ద్వారా హెచ్చరికలు జారీ చేశాయి. రెండు రోజులపాటు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. కేంద్రం తీరును నిరసిస్తూ కార్గిల్‌లో స్థానికులు స్వచ్ఛందంగా బంద్ పాటించడంతో దుకాణాలన్నీ మూతపడ్డాయి.

మరో 15 మందికి తీవ్రగాయాలు

లేహ్‌లో బుధవారం జరిగిన హింసాత్మక ఘటనల వల్ల నలుగురు మరణించగా, 15 మంది తీవ్రంగా గాయపడినట్లు లడఖ్ పోలీసు డైరెక్టర్ జనరల్ ఎస్‌డి సింగ్ జామ్వాల్ తెలిపారు. పరిస్థితి విషమంగా ఉన్న ఒకరిని చికిత్స కోసం ఢిల్లీ విమానంలో తరలించినట్లు డిజిపి చెప్పారు. మరో 30 మంది చిన్న చిన్న గాయాలతో బాధపడుతున్నారని, సుమారు 30 మంది భద్రతా సిబ్బంది కూడా గాయపడ్డారని తెలిపారు .

42 మంది అరెస్టు

నిరసన ప్రదర్శనలకు సంబంధించి లేహ్‌లో కేసు నమోదు చేశారని, ఇప్పటివరకూ 42 మందిని అరెస్టు చేశారని డిజిపి చెప్పారు. నిరసన దీక్షకు నాయకత్వం వహించిన పర్యావరణ కార్యకర్త సోనం వాంగ్‌చుక్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు.

వాంగ్‌చుక్ ఎన్‌జిఒకు విదేశీ నిధుల లైసెన్స్ రద్దు

వాంగ్‌చుక్‌కు చెందిన ఎన్‌జిఒ స్టూడెంట్స్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ మూవ్‌మెంట్ ఆఫ్ లడఖ్‌కు విదేశీ నిధుల లైసెన్సును కేంద్రప్రభుత్వం గురువారం రద్దు చేసింది. ఒక్కసారిగా హింస చెలరేగడానికి వాంగ్ చుక్ కారణమంటూ కేంద్ర హోం శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.

కాంగ్రెస్ కౌన్సిలర్‌పై కేసు నమోదు

ఆందోళనకారులను రెచ్చగొట్టారన్న ఆరోపణలపై కాంగ్రెస్ కౌన్సిలర్ స్టాంజిన్ త్సెపాగ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ముఖానికి ముసుగు వేసుకుని చేతిలో కర్రతో వున్న ఒక వ్యక్తి ముఖం సోషల్‌మీడియాలో బాగా వైరల్ అయింది. ఆ ఫోటో ఆ కౌన్సిలర్‌దేనని బిజెపి చెబుతోంది.

లేహ్ అంతటా అదనపు పోలీసు దళాల మోహరింపు

లడఖ్ ప్రాంతంలో ప్రస్తుతం కర్ఫ్యూ విధించారు. లేహ్ పట్టణం అంతటా అదనపు పోలీసు దళాలు మోహరించారు. హింసకు పాల్పడిన వారిని విడిచిపెట్టేది లేదని లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ కవిందర్ గుప్తా హెచ్చరించారు.

27 లేదా 28 తేదీల్లో ఢిల్లీలో చర్చలు

లేహ్ లో గురువారం మంత్రిత్వ శాఖ ప్రతినిధులతో సమావేశం జరిగిందని ఎల్‌ఎబి సహ-కన్వీనర్ లక్రుక్ తెలిపారు. ఈ నెల 27 లేదా 28 తేదీల్లో ఢిల్లీలో కేంద్రంలో చర్చలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎల్‌ఎబి, కెడిఎ నుంచి ముగ్గురు ప్రతినిధులు, లడఖ్ ఎంపి హాజీ హనీఫా జోన్ హాజరవుతారని తెలిపారు. అక్టోబర్ 6న కేంద్రం, లడఖ్ నాయకుల మధ్య హై-పవర్ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

యువతలో నిరాశే ఆందోళనకు కారణం : వాంగ్‌చుక్

2019 లో జమ్మూ కాశ్మీర్ నుండి లడఖ్‌ను వేరుచేసినప్పటి నుంచి భూమి, ఉద్యోగాలు, తమ గుర్తింపు కోసం స్థానికుల్లో నెలకొన్న ఆందోళనే నిరసనలకు కారణమని సోనమ్ వాంగ్‌చుక్ తెలిపారు. లడఖ్‌లో తలెత్తిన హింసాత్మక ఘటనలకు తాను కారణమంటూ హోం శాఖ ప్రకటించడం తనను 'బలిపశువును చేసే ఎత్తుగడ'లంటూ వ్యాఖ్యానించారు. హిమాలయన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్స్ లడఖ్ (హెచ్‌ఐఎఎల్)లో ఎఫ్‌సిఆర్‌ఎ ఉల్లంఘనలు జరిగాయంటూ హోం మంత్రిత్వశాఖ 10 రోజుల క్రితం సిబిఐ బృందం ఒక ఆర్డర్‌తో వచ్చిందని వాంగ్‌చుక్ పిటిఐకి తెలిపారు. తనను అరెస్టు చేస్తే మరిన్ని సమస్యలు తలెత్తుతాయని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజా భద్రతా చట్టం (పిఎస్‌ఎ) కింద కేసు నమోదు చేసి, రెండేళ్ల పాటు జైల్లో పెట్టేందుకు చూస్తున్నారని వాంగ్ చుక్ చెప్పారు. దానికి కూడా తాను సిద్ధమేనని చెప్పారు.

తనను వదిలివేయడం కన్నా జైల్లో పెడితేనే మరిన్ని సమస్యలు తలెత్తుతాయని ఆయన వ్యాఖ్యానించారు. అసలు సమస్యకు మూలాన్ని పరిష్కరించుకుండా, బలి పశువులను చేయడం కోసం ప్రభుత్వం వెతుక్కుంటోందని అన్నారు. ఒకసారి ఈ హింసను తాను రెచ్చగొట్టానని అంటున్నారని, మరోసారి కాంగ్రెస్ చేసిందంటున్నారని అన్నారు. దీనివల్ల సమస్య పరిష్కారం కాదని అన్నారు. యువత అంతా ఇప్పటికే నిరాశా నిస్పృహలతో, తీవ్ర అసహనంతో వున్నందున తక్షణమే విజ్ఞతతో కూడిన నిర్ణయం తీసుకోవాలన్నారు. ఆరేళ్లపాటు నిరుద్యోగం, ప్రతీ స్థాయిలోనూ అమలు కాని హామీలతో ప్రజలు విసిగిపోయారన్నారు. శాంతిని నెలకొల్పే చర్యలకు బదులుగా తనను బలి పశువును చేసే ప్రయత్నాలకు దిగడం విచారకరమని వ్యాఖ్యానించారు.

అణచివేతను ఆపండి

- లేహ్‌లో పోలీసుల చర్యలను ఖండించిన సిపిఎం
- తక్షణమే చర్చలు జరపాలని డిమాండ్

న్యూఢిల్లీ : లడఖ్ ప్రజలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో వున్న కేంద్ర పాలిత ప్రాంత పాలనా యంత్రాంగం చేపట్టిన దారుణమైన అణచివేత చర్యలను సిపిఎం తీవ్రంగా ఖండించింది. హింసాత్మకంగా సాగిన ఈ అణచివేత చర్యల ఫలితంగా నలుగురు మరణించారని, అనేకమంది గాయపడ్డారని పేర్కొంది. ఈ మేరకు పొలిట్‌బ్యూరో గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది.

పూర్తి అధికారంతో కూడిన చట్టసభతో తమకు రాష్ట్ర హోదా కావాలని గత ఆరేళ్లుగా లడఖ్ ప్రజలు డిమాండ్ చేస్తూనే వున్నారు. అలాగే రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో లడఖ్‌ను చేర్చాలని కోరుతున్నారు. దీనివల్ల పలు వాయువ్య రాష్ట్రాల్లోని ప్రజలు అనుభవించే ప్రయోజనాలతో పాటు రాజ్యాంగ రక్షణలు కూడా వారికి లభిస్తాయి. కానీ ఈ హక్కుల కోసం వారు చేస్తున్న డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ వచ్చింది.

చట్టబద్ధమైన తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోవడం, పైగా గత మూడేళ్లుగా అనేక దఫాలుగా చర్చలు జరిగినా తమ సమస్యలేవీ పరిష్కారం కాకపోవడంతో అసంతృప్తికి, అసహనానికి గురైన లేహ్ అపెక్స్ బాడీ (ఎల్‌ఎబి), ఇతర ప్రజా సంఘాలు గత 15 రోజులుగా శాంతియుత నిరాహార దీక్ష చేపట్టారు. అటువంటి వారితో అర్థవంతమైన చర్చలు జరపడానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం నిరాహార దీక్ష చేస్తున్న వారిని బలవంతంగా అరెస్టు చేయడానికి ప్రయత్నించింది. దీంతో పరిస్థితి ఒక్కసారిగా విస్తృతంగా నిరసనలకు, ప్రజల్లో అశాంతికి దారి తీసింది. సాధారణంగా ప్రశాంతంగా వుండే లేహ్ ప్రాంతంలో ఈ హింస చెలరేగడానికి కారణమైన పరిస్థితులను సృష్టించిన కేంద్ర ప్రభుత్వం ఇందుకు ఆందోళనకారులను నిందిస్తోంది. తక్షణమే అన్ని రకాల అణచివేత చర్యలను విరమించి, ఈ ఉద్యమ ప్రతినిధులతో అర్థవంతమైన చర్చలను జరపాలని కేంద్ర ప్రభుత్వానికి సిపిఎం విజ్ఞప్తి చేసింది. పోలీసుల అణచివేత చర్యల్లో మరణించినవారి కుటుంబాలకు, గాయపడిన వారికి తగిన నష్టపరిహారాన్ని ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేసింది.

రోడ్డెక్కిన గంగపుత్రులు

బల్క్‌డ్రగ్ పార్కు ప్రతిపాదిన ప్రాంతంలో ఆందోళన చేస్తున్న మత్స్యకారులు

బల్క్ డ్రగ్ కంపెనీ వాహనాల అడ్డగింత

ప్రజాశక్తి - నక్కపల్లి (అనకాపల్లి)

బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటుపై రాజయ్యపేట మత్స్యకారులు భగ్గుమన్నారు. ఉప్పొంగిన కెరటంలా గ్రామమంతా తరలివచ్చి ఆందోళనను ఉధృతం చేశారు. శాంతియుతంగా దీక్షలు చేస్తుంటే తమ సమస్యలను పట్టించుకోవడం లేదన్న ఆగ్రహంతో రోడ్డెక్కారు. రాజయ్యపేటలో బల్క్‌డ్రగ్ పార్క్‌కు సంబంధించి ఎస్‌ఆర్‌ఆర్ కంపెనీ చేపడుతున్న పని ప్రదేశంలో గురువారం బైఠాయించారు. జరుగుతున్న పనులను, వాహనాలను అడ్డగించారు. పూరీ, కోణార్క్ ప్రాంతాలకు వలసలు వెళ్లిన మత్స్యకారులు తమ కుటుంబ సభ్యులతో గ్రామానికి తరలివచ్చి ఆందోళనలో పాల్గొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, జెడ్‌పిటిసి సభ్యురాలు గోసల కాసులమ్మ, వైసిపి నాయకులు వీసం రామకృష్ణ, జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు, సిపిఐ నాయకులు రాజాన దొరబాబు, ఎపి మత్స్య కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పి.నాగాంజనేయులు ఆందోళనకు మద్దతు తెలిపారు. బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటు చేసి తమ పొట్టకొట్టొద్దని, హోంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ స్పందించి న్యాయం చేయాలంటూ మత్స్యకారులు పెద్దపెట్టున నినదించారు. అక్కడే వంటావార్పు నిర్వహించారు.

కోటేశ్వరరావు అరెస్టు

బల్క్‌డ్రగ్ పార్కు ఏర్పాటు ప్రాంతానికి వెళ్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావును యలమంచిలిలో పోలీసులు అరెస్టు చేశారు. సాయంత్రం విడిచిపెట్టారు. ఆయన అక్రమ అరెస్టును ఖండిస్తూ జిల్లాలో పలుచోట్ల సిపిఎం ఆధ్వర్యాన నిరసనలు తెలిపారు. సిపిఎం నాయకులపైనా, మత్స్యకారులపైనా పదేపదే నిర్బంధం ప్రయోగించడం అప్రజాస్వామికమని నాయకులు అన్నారు.

ఆయుధ డిపోకు భూసేకరణ ఆపాలి

(మొదటి పేజీ తరువాయి)

తీర్మానాలను గౌరవించి ఆయుధ డిపో నిర్మాణాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మొండిగా ముందుకెళ్తే భవిష్యత్తులో రాజ్యాంగపరమైన, న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ముందుకు సాగుతుండడం బాధాకరమని, రెండు పంటలు పండే భూములను ఇవ్వడానికి ప్రజలు ఒప్పుకోనప్పుడు ప్రత్యామ్నాయం చూడాలని అన్నారు. ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రజాసంఘాల నాయకులపై పీడీ యాక్ట్ పెడితే ప్రజలు చూస్తూ ఊరుకోబోరని హెచ్చరించారు. కేసులకు భయపడేది లేదని తెలిపారు. ఆయుధ డిపోలో ఎంపి, ఎంఎల్‌ఎల వాటాలు ఎంతో చెప్పాలని, ఆదివాసీల హక్కులు హరించి కాంట్రాక్టులు తీసుకోవచ్చనని చూస్తుండడం బాధాకరమని అన్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ఎంఎల్‌ఎ మాట్లాడడం విడ్డూరంగా ఉందని తెలిపారు. బర్రింకలపాడులో సాగు చేయని భూముల్లో ఆయుధ డిపో పెట్టుకోవచ్చనని, ఎంఎల్‌ఎ ఇంటి పక్కన కావాల్సిన ఖాళీ ఉందని, అక్కడ పెట్టుకోవాలని శ్రీనివాసరావు అన్నారు. వినతులు ఇవ్వకుండా పోలీసులు నిర్బంధం ప్రయోగించడం దారుణమని, పోలవరం భూ సేకరణలో గిరిజనులకు చెందిన ఎల్‌టిఆర్ భూములను చట్టవిరుద్ధంగా సేకరిస్తున్నారని వివరించారు. బర్రింకలపాడులో వెయ్యి ఎకరాలు ఉంటే వాటిని వదిలేసి, గిరిజనుల భూములను లాక్కుంటున్నారన్నారు. నేవీ అధికారులు సైతం ప్రజల సమ్మతితోనే భూములు తీసుకోవాలని చెబుతున్నారని గుర్తు చేశారు. ఆయుధ డిపోకు వ్యతిరేకంగా గిరిజనులు చేస్తోన్న పోరాటానికి సిపిఎం మద్దతుగా ఉంటుందని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ పీసా చట్టం ప్రకారం గ్రామసభ తీర్మానం చేస్తే సుప్రీంకోర్టు తీర్పుతో సమానమన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.నాగమణి, ఆర్.లింగరాజు, జి.రాజు, కె.శ్రీనివాస్, పి.రామకృష్ణ పాల్గొన్నారు.

ఉక్రెయిన్‌పై ట్రంప్ వైఖరి మారిందనుకోవడం లేదు

- క్రెమ్లిన్ వ్యాఖ్యలు

మాస్కో, వాషింగ్టన్ : ఉక్రెయిన్‌లో శాంతి స్థాపన దిశగా కృషి చేయడానికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇంకా కట్టుబడి వున్నారని తాము భావిస్తున్నామని క్రెమ్లిన్ గురువారం వ్యాఖ్యానించింది. ఈ వారం ప్రారంభంలో ఉక్రెయిన్‌కు అనుకూలంగా ట్రంప్ స్వరం మార్చిన నేపథ్యంలో క్రెమ్లిన్ ఈ వ్యాఖ్యలు చేసింది.

రష్యా స్వాధీనం చేసుకున్న భూమిని కీవ్ తిరిగి హస్తగతం చేసుకోగలదని తాను భావిస్తున్నట్లు ట్రంప్ మంగళవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో సమావేశానంతరం వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు తగిన చర్యలు తీసుకోనందుకు రష్యా వైఖరి పట్ల ట్రంప్ చాలా అసహనంగా వున్నారని అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ బుధవారం విలేకర్లతో వ్యాఖ్యానించారు. విశ్వాసంతో రష్యా చర్చలు జరపకపోతే అది వారి దేశానికే మంచిది కాదని అధ్యక్షుడు స్పష్టం చేశారని, అంతేకానీ ఇదేమీ వైఖరి మార్చినట్లు కాదని వాన్స్ చెప్పారు. వాన్స్ వ్యాఖ్యల నేపథ్యంలో అమెరికా వైఖరి మారిందని భావిస్తున్నారా అని విలేకర్లు ప్రశ్నించగా, క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కొవ్ స్పందిస్తూ, అలా అనుకోవడం లేదని అన్నారు. ఉక్రెయిన్‌కు శాంతియుత పరిష్కారాన్ని కనుగొనే దిశగా కృషి చేయాలనే రాజకీయ సంకల్పంతోనే వాషింగ్టన్ ఇంకా వుందని తాము భావిస్తున్నామన్నారు.

మూడు ఘటనలపై దర్యాప్తు : ట్రంప్

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో మంగళవారం ప్రసంగించడానికి తాను వచ్చిన సందర్భంగా మూడు దురదృష్టకర సంఘటనలు చోటు చేసుకున్నాయని, వాటిపై అమెరికా సీక్రెట్ సర్వీస్ బలగాలు దర్యాప్తు చేపడతాయని ట్రంప్ చెప్పారు.

ఐక్యరాజ్య సమితి వైఖరిని, వ్యవహార శైలిని విమర్శిస్తూ ప్రసంగించిన ట్రంప్, ఆ రోజున జరిగిన మూడు సంఘటనలు చూస్తే తనపై కుట్ర పన్నినట్లు అనుమానం తలెత్తుతోందని వ్యాఖ్యానించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా వెబ్‌సైట్‌లో పోస్టు పెట్టారు. తాను ఎస్కలేటర్‌పై రాగానే అది ఒక్కసారిగా ఆగిపోయిందని, ఇది పూర్తిగా కుట్రేనని అన్నారు. తన టెలీ ప్రాంప్టర్ కూడా పనిచేయలేదని చెప్పారు. తాను ప్రసంగిస్తుండగా సౌండ్ ఆగిపోయిందని, దీంతో తానేమీ మాట్లాడుతున్నానో వినబడలేదని చెప్పారు. ఇవి తనపై కుట్రతో చేపట్టిన విద్రోహక చర్యలేనని ట్రంప్ వ్యాఖ్యానించారు. వీటిపై ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి వివరణ కూడా ఇచ్చారు.

లేహ్‌లో హింసకు కేంద్రం విధానాలే కారణం

ప్రతిపక్షాల ఆగ్రహం

లేహ్: లేహ్ పట్టణంలో హింసకు కేంద్రం అనుసరించిన విధానాలే కారణమని ప్రతిపక్షాలు విమర్శించాయి.

బిజెపికి ఇది అలవాటే : సిఎం ఒమర్ అబ్దుల్లా

తన సొంత వైఫల్యాలకు ఇతరులను నిందించడం బిజెపికి అలవాటేనని జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా విమర్శించారు. లేహ్‌లో బుధవారం ఘటనలకు వాంగ్‌చుక్ రెచ్చగొట్టే ప్రసంగాలే కారణమని కేంద్ర ప్రభుత్వం ఆరోపించడాన్ని ఆయన ఖండించారు. శాంతియుతంగా ఉండాలని, ఈ ప్రాంతంలో ప్రశాంతతను కాపాడాలని ప్రజలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

అసంతృప్తికి ఆజ్యం పోసింది కేంద్రం విధానాలే : తరిగామి

కేంద్రం అనుసరిస్తున్న విధానాలు జమూక్మాశ్మీర్ ప్రజల్లో అసంతృప్తికి ఆజ్యం పోస్తున్నాయని సిపిఎం నాయకులు, ఎమ్మెల్యే తరిగామి విమర్శించారు. 'లడఖ్ ప్రజల డిమాండ్లపై కేంద్రం చర్చలు జరుపుతున్నా పురోగతి లేదు. ఇదే ఈ ప్రాంత ప్రజల నిరాశాకు కారణం' అని అన్నారు. కేంద్రం జమ్మూకాశ్మీర్ అసెంబ్లీని ఉద్దేశపూర్వకంగా బలహీనపరిచి, పాలనా పరిధిని పరిమితం చేసిందని, దీంతో క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన పాలన చాలా కష్టతరంగా మారిందని చెప్పారు. 'అసెంబ్లీకి అధికారం ఇవ్వాలి. కానీ కేంద్రం ఈ విషయంలో మొండిగా ఉంటుంది. పాలనా పరిధిని పరిమితం చేస్తే, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేం' అని అన్నారు.

కేంద్రమే కారణం : కాంగ్రెస్

బుధవారం అల్లర్లకు బిజెపి నేతృత్వంలోని కేంద్రమే కారణమని కాంగ్రెస్ విమర్శించింది. బిజెపి, కేంద్ర ప్రభుత్వం లడఖ్ ప్రజల చట్టబద్ధమైన డిమాండ్లను విస్మోరిస్తోందని, అదే ప్రస్తుత పరిస్థితి ఆవిర్భావానికి దారి తీసిందని లడఖ్ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ రామన్‌భల్లా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కాల్పులు జరపాల్సిన అవసరం ఏముంది? : ఎంపి హనీఫా

తమ చట్టబద్ధమైన డిమాండ్ల కోసం నిరసన తెలుపుతున్న వారిపై కాల్పులు జరపాల్సిన అవసరం ఏముందని ఎంపి హాజీ మహమ్మద్ హనీఫా ప్రశ్నించారు. నాలుగేళ్లుగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్నామని, ఇలాంటి పరిస్థితిని కోరుకోలేదని చెప్పారు. కాల్పులు జరపాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ ఘటనపై నిష్పాక్షికంగా దర్యాప్తు చేయాలని కోరారు.

బిజెపి తప్పుడు విధానాల ఫలితమే : ముఫ్తీ

గత కొన్నేళ్లుగా బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న తప్పుడు విధానాల ఫలితమే లేహ్‌లో బుధవారం జరిగిన హింస అని పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ విమర్శించారు. 'మన భూమి, ఉద్యోగాలు, సాంస్కృతిక గుర్తింపును కాపాడుకోవడానికి ఆరవ షెడ్యూల్‌ను మంజూరు చేయాలని, లేకపోతే ప్రతీదీ నాశనం అవుతుందనే భయం ప్రజల హృదయాల్లో స్థిరపడింది. దీంతో లేహ్ వంటి ప్రశాంత ప్రాంతంలో హింస చేలరేగింది' అని అన్నారు.

కర్ణాటకలో కుల గణనపై స్టేకు తిరస్కృతి

బెంగళూరు : కర్ణాటకలో ప్రస్తుతం కొనసాగుతున్న సామాజిక, విద్యా సర్వే (కుల గణన)పై స్టే ఇవ్వడానికి ఆ రాష్ట్ర హైకోర్టు గురువారం తిరస్కరించింది. డేటా విశ్వసనీయతను కాపాడాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశిస్తూ, సర్వే స్వచ్ఛందంగా వుండాలని పేర్కొంది. సర్వేను ఆపడానికి తమకు ఎలాంటి కారణం కనిపించడం లేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ విభు బఖ్రు, జస్టిస్ సి.ఎం.జోషిలతో కూడిన డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈ డేటాను ఎవరితోనూ పంచుకోకూడదని, పూర్తి రహస్యంగా పరిరక్షించాలని బెంచ్ స్పష్టం చేసింది.

15 పైసలు పెరిగిన రూపాయి

న్యూఢిల్లీ : బుధవారం అత్యంత కనిష్టస్థాయికి దిగజారిన రూపాయి గురువారం కాస్త కోలుకుంది. గురువారం ట్రేడింగ్ ముగిసే సమయానికి అత్యంత కనిష్ట స్థాయి నుంచి 15 పైసలు పెరిగి అమెరికా డాలర్‌తో పోలిస్తే రూ.88.60 పైసలకు చేరుకుంది. గురువారం ముందుగా అమెరికా డాలర్‌తో పోలిస్తే రూ.88.65 పైసలు వద్ద మారకంతో ట్రేడింగ్ ప్రారంభమయింది. తరువాత 88.60 మార్క్‌ను తాకింది. బుధవారం ట్రేడింగ్‌లో 2 పైసలు దిగజారి ఇప్పటి వరకూ లేనంతగా కనిష్టస్థాయి డాలర్‌తో పోలిస్తే రూ.88.75 పైసలకు రూపాయి దిగజారింది.

అభివాదం చేస్తున్న నాయకులు

'బ్యాంకు' సంస్కరణలతో విద్యారంగం అధోగతి

(మొదటి పేజీ తరువాయి)

పోరాటం తప్పదని ప్రకటించారు.

సమస్యల పరిష్కారానికిది తొలిభేరి : ఎపి జెఎసి రాష్ట్ర చైర్మన్ ఎ.విద్యాసాగర్

ఎపి జెఎసి రాష్ట్ర చైర్మన్ ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ ఈ రణభేరి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తొలిభేరి అని పేర్కొన్నారు. పనిగంటల పెంపును, కార్మిక చట్టాల్లో సవరణలను జెఎసి పూర్తిగా ఖండిస్తోందన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం వల్లే హెల్త్ కార్డుల సమస్య, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, పిఆర్‌సి వంటి సమస్యలు పరిష్కారం కావడం లేదని వివరించారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమానికి సిద్ధం కావడానికి అక్టోబర్‌లో రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

గత ప్రభుత్వ విధానాలనే అమలు చేస్తోన్న టిడిపి కూటమి ప్రభుత్వం : కెఎస్ లక్ష్మణరావు

కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యారంగంలో గత ప్రభుత్వ విధానాలనే టిడిపి కూటమి ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. వాటన్నింటినీ సరిచేస్తామని చెప్పి 15 నెలలు అవుతున్నా, ఉపాధ్యాయ సంఘాలతో మాట్లాడడానికి మంత్రికి తీరక లేదని విమర్శించారు. ప్రపంచ బ్యాంకు సంస్కరణల్లో భాగంగా నూతన విద్యావిధానం పేరుతో పాఠశాలలు, ఉపాధ్యాయుల కుదింపు, ప్రైవేటీకరణ చేపడుతోందని వివరించారు. ప్రపంచ బ్యాంకు నుండి సాల్ట్ పథకంలో భాగంగా రూ.2 వేల కోట్ల అప్పు కోసం విద్యారంగాన్ని నాశనం చేయాలా అని ప్రశ్నించారు.

ప్లస్-2ను పాఠశాల విద్యలో కొనసాగించాలి : కెఎస్ఎస్ ప్రసాద్

యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి మినహాయించాలని, బకాయిలు విడుదల చేయాలని, సాల్ట్ పథకం రద్దు చేయాలని, ప్లస్-2ను పాఠశాల విద్యలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కారుణ్య నియామకాలు చేపట్టాలని, 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు ఒపిఎస్ ఇవ్వాలని కోరారు. మోడల్ స్కూల్ టీచర్లకు సర్వీసు రూల్స్, కాంట్రాక్ట్, ఎంటిఎస్ ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ తదితర డిమాండ్లపై తక్షణమే ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి అక్టోబర్ పది వరకూ ప్రభుత్వానికి గడువు ఇస్తున్నామన్నారు. 11 నుండి 14 వరకూ రాష్ట్ర వ్యాప్తంగా చలో ఎమ్మెల్యే కార్యక్రమం, 15న మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, 18న తాలూకా కేంద్రాల్లో సాయంత్రం ఐదు నుండి అర్ధరాత్రి 12 గంటల వరకూ జాగారం, 22, 23 తేదీల్లో కలెక్టరేట్ల వద్ద రిలే దీక్షలు, 27 నుండి 31 వరకూ రాష్ట్ర స్థాయిలో రిలే దీక్షలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే జెఎసితో కలిసి పెద్ద ఎత్తున ఐక్య ఉద్యమాలు చేపడతామన్నారు. సభలో ఎపిఎన్‌జిఒ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి.రమణ, యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్‌కుమార్, కుసుమకుమారి, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రభుదాసు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖరరావు, ఎం.కళాధర్ పాల్గొన్నారు.

సులభతర 'వ్యవసాయ' వాణిజ్యం!

(మొదటి పేజీ తరువాయి)

తెలిపింది. అంతర్ మండీ వాణిజ్యం రూ.6,230 కోట్లుగా వెల్లడించింది.

7 వేల మండీలు టార్గెట్

ప్రస్తుతం ఇ-నామ్ డిజిటల్ ప్లాట్‌ఫాం వ్యవస్థలో రాష్ట్రాల మధ్య వాణిజ్యం, మొత్తం వాణిజ్యంతో పోలిస్తే చాలా తక్కువగా ఉందని కేంద్రం గుర్తించింది. మండీకి మండీకి మధ్య వ్యాపారం కూడా ఆశించినంతగా లేదనేది సర్కార్ లెక్క. ఎక్కువ అమ్మకాలు హోల్‌సేల్ మార్కెట్ల నుంచే జరుగుతున్నాయి. అందుకే ఇప్పటికే 1,500 కంటే ఎక్కువ హోల్‌సేల్ మార్కెట్లను డిజిటల్‌గా అనుసంధానించింది. 2022-23లో జమ్మూ కాశ్మీర్ నుంచి ఆపిల్ పంటను జార్ఖండ్‌కు తరలించి అంతర్రాష్ట్ర వ్యాపారానికి అంకురార్పణ చేసింది. ఇ-నామ్ వ్యాపారం టర్నోవర్ 2024-25లో రూ.82,262 కోట్లకు పెరిగింది. అయితే మునుపటి సంవత్సరం టర్నోవర్‌తో పోల్చితే కేవలం 2 శాతం మాత్రమే పెరిగిందన్నది కేంద్రం అసంతృప్తి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 17.94 కోట్ల మంది రైతులు, 4,557 ఎఫ్‌పిఒలు, 2,69,688 మంది కమీషన్ ఏజెంట్లు ఇ-నామ్ కింద నమోదు చేసుకున్నారు. 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 1,522 మండీలు ఇ-నామ్ ప్లాట్‌ఫాం కింద ఉన్నాయి. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు నోటిఫై చేసిన 238 వ్యవసాయ, ఉద్యానవన, ఇతర వస్తువులను ఆన్‌లైన్ ట్రేడింగ్ కోసం ఖరారు చేశారు. కాగా దేశంలో 7 వేల వరకు మండీలు ఉన్నాయని, అవన్నీ ఆయా రాష్ట్రాల మార్కెట్ కమిటీల సిఫారసుల అనంతరం వ్యవసాయోత్పత్తులను ఇ-నామ్ మార్కెట్‌లోకి తేవాలన్నది మోడీ ప్రభుత్వ లక్ష్యంగా ఉంది.

జీవన సౌరభం

కాలాన్ని ఎలా గడపాలో కాదు.. ఎలా ఉపయోగించుకోవాలో తెలిసినవారు అన్ని పనుల్లో ప్రావీణ్యత సాధిస్తారు.

మీ కోసం

కూరలు వండేటప్పుడు నూనె వేడెక్కగానే కాస్త పసుపు వేస్తే, వాటి సహజ రంగు కోల్పోకుండా ఉంటాయి.

సరైన ఎంపిక



భువనగిరి రాజ్యంలో అడవిని సంరక్షించే ఉద్యోగానికి అర్హులను ఎంపిక చేసే బాధ్యతను తన మంత్రికి అప్పగించాడు రాజు. పోటీకి వచ్చిన వారందరిని సమావేశపరచిన మంత్రి 'నాయనలారా నేను రెండు ప్రశ్నలు అడుగుతాను. వాటికి సరైన సమాధానం చెప్పిన వారికే ఈ ఉద్యోగం. మొదటి ప్రశ్న వేళ్ళు లేకుండా గోళ్ళు ఉన్న ప్రాణి ఏది? రెండో ప్రశ్న ఒక చెట్టు వలన మనకు ఎటువంటి ప్రయోజనాలు ఉన్నాయి?' అని అడిగారు.

పోటీలో ఉన్నవారు అనేక సమాధానాలు చెప్పారు. చివరగా ఒక యువకుడు మంత్రికి నమస్కరిస్తూ 'అయ్యా నా పేరు సుందరం, వేళ్ళు లేకుండా గోళ్ళు ఉండే ప్రాణి ఏనుగు. రెండో ప్రశ్నకు సమాధానం పూర్తిగా ఎదిగిన చెట్టు ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కాని మనకు ఎంతో మేలు చేస్తుంది. ఒకచెట్టు విభిన్న జాతులకు చెందిన పక్షులు, కీటకాలు, సరీసృపాలు, పరాన్న జీవులు, క్షీరదాలు తదితరాదులకు జీవనాధారంగా నిలుస్తుంది. ఒక చెట్టు తన 55 ఏళ్ళ జీవితకాలంలో ప్రాణవాయువును ఇస్తుంది. చెట్లు పెంచడం ద్వారా పండ్లు, కూరగాయలు, తేనె, గింజలు, ఓషధాలు, లక్క, జిగురు, కుంకుళ్ళు వంటి ఎన్నో ఉత్పత్తులను మనం పొందవచ్చు. సకాలంలో వర్షాలు పడటానికి చెట్లు ఎంతో పయోగపడతాయి. సరైన సమయంలో వర్షలు పడితే పంటలు బాగా పండి ప్రజలు సుఖంగా ఉంటారు. పల్లెల్లో పాడిపంటలు బాగుంటే పల్లె ప్రజలు పట్నాలకు వలసపోరు. ఇలా ఎన్నో లాభాలు చెట్లు పెంచడం వలన ఉన్నాయి. చెట్టని కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిపైన ఉంది' అని ముగించాడు.

సముచితమైన ఆ సమాధానాలు విన్న మంత్రి అడవిని సంరక్షించే అధికార బాధ్యత అతనికి అప్పగిస్తున్నట్లు ప్రకటించాడు. సరైన వ్యక్తికి బాధ్యతలు అప్పగించినందుకు సభలోని వారంతా కరతాళధ్వనులు చేశారు.

- డా.బెల్లంకొండ నాగేశ్వరరావు, చెన్నయ్, 98844 29899.

బొమ్మ గీయండి

పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న అంకెలను వరుసగా కలిపితే పక్కన కనపడుతున్న కుక్కపిల్ల బొమ్మ వస్తుంది. మరి ఇక ఆలస్యం చేయకుండా ప్రయత్నించండి.



నేను గీసిన బొమ్మ

ఎ.ఛాయ
9వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద వంగలపూడి,
సీతానగరం మండలం,
తూర్పు గోదావరి జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

సౌకర్యంగా, గౌరవంగా ఉండాలని ...

దుస్తులు.. శరీరాన్ని కప్పివుంచడానికే కాదు, ఆత్మవిశ్వాసం, గౌరవం, స్వాతంత్ర్యానికి చిహ్నాలు. అయితే చాలామందికి సౌకర్యంగా ఉండే దుస్తులు కొందరికి మాత్రం చాలా నిరుపయోగంగా ఉంటాయి. ముఖ్యంగా వైకల్యంతో బాధపడే వ్యక్తులకు అన్ని దుస్తులు సరిపోవు. ఎందుకంటే చొక్కా గుండీలు పెట్టుకోవడం, రెండు చేతులు పైకెత్తి బనీను తీయడం వంటి సాధారణ విషయాలు వారికి అత్యంత కష్టం. మరి ఈ వ్యక్తులు అందరిలా బట్టలు వేసుకోరా? అంటే వేసుకుంటారు. అయితే తమకు ఏమాత్రం సరిపోని, సౌకర్యంగా లేని బట్టలతోనే సరిపెట్టుకుంటారు. ఆ పరిస్థితిని స్వయంగా అనుభవించింది గుజరాత్‌కి చెందిన సౌమితా బసు. 80 శాతం వైకల్యంతో తన రోజువారీ పనుల కోసం తల్లి మీద ఆధారపడే తను, బట్టలు ధరించే విషయంలో ఎంతో బాధ అనుభవించింది. అమ్మ లేకుండా కనీసం ప్యాంటు కూడా వేసుకునే వీలులేని తను, మొదట తనకి సౌకర్యవంతమైన బట్టలను స్వయంగా డిజైన్ చేసుకోవడం మొదలుపెట్టింది. ఆ బట్టలు తనకిచ్చిన హాయి, సంతోషం ఇతరులకి కూడా దక్కాలని ఫ్యాషన్ ప్రపంచంలోకి అడుగులు వేసింది. అమ్మ, నాన్న అక్క తనకి తోడుగా నిలిచారు. 'జెనికా' బ్రాండ్ పేరుతో సౌమిత డిజైన్ చేసిన దుస్తులు ఇప్పుడు వైకల్య బాధితులకే కాదు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడే వారు కూడా సులభంగా ధరించేలా ఉంటాయి.

ఆర్థరైటిస్ వ్యాధితో 2019 నుండి సౌమిత వీల్‌ఛైర్‌కే పరిమితమైంది. స్నానం చేయడం, చిన్న కదలిక కూడా తనకి అసాధ్యంగా ఉండేది. చికిత్స కోసం తరచూ హాస్పటల్‌కి వెళ్లాలంటే సౌకర్యవంతమైన దుస్తులే ఉండేవి కావు. ఒక్కోసారి నైటీలోనే వెళ్లిపోయేది. ఈ పరిస్థితి ఆమెని మానసికంగా ఎంతో కుంగదీసింది. తన లాంటి వారి కోసం దుస్తులు తయారుచేసే వారే లేరని త్వరగానే గ్రహించింది. ఈ పరిస్థితిని సౌమితా ఇలా వివరించింది. 'అందరూ చాలా సాధారణంగా ధరించే ప్యాంటు, షర్టుని మాలాంటి వారు వేసుకోవడం పర్వతం ఎక్కినంత శ్రమతో సమానం. ఇక ఏదైనా ప్రత్యేక సందర్భాల్లో అందమైన దుస్తులు ధరించాలన్నా మాకు సరిపోయే ఉత్పత్తులు మార్కెట్లో లేవు. అయితే అందరూ అనుకున్నట్లు అనుకూల దుస్తులు అంటే 'అదనం'గా ఏదో ఇవ్వడం కాదు. ఇతరులకి అందించే సౌకర్యవంత దుస్తులనే మాలాంటి వారికీ అందించడం' అని ఆమె చెబుతారు.

గుండీలు, హుక్కుల సమస్య లేకుండా, అయస్కాంతం, కొన్ని రకాల లేసుల సహాయంతో బట్టలను సౌకర్యవంతంగా తయారుచేయడం సౌమిత ప్రత్యేకత. వృద్ధులు, వెన్నెముక నొప్పితో బాధపడేవారు, ఆపరేషన్లు చేయించుకున్నవారు, అనారోగ్యంతో మంచానికే పరిమితమైనవారు ఇలా రకరకాల బాధిత వ్యక్తులను సరిపోయే దుస్తులు తయారుచేస్తున్న సౌమిత 'ఏ దుస్తులూ సౌకర్యవంతంగా ఉండవు. అయితే మేము సరిపోయే ఉత్పత్తులు వచ్చే వరకు ప్రయత్నాలు చేస్తాం. కొన్నిసార్లు కస్టమర్లు చెప్పిన డిజైన్లలో కూడా సిద్ధం చేస్తాం' అని చెబుతున్నారు.

ప్రత్యేక రోజుల కోసమే కాదు, రోజువారీ ధరించే దుస్తులు తయారు చేయడం కూడా సౌమిత ప్రణాళికల్లో ఉంది. సౌమిత తల్లి అమిత కూడా కూతురుకి సాయంగా నిలుస్తోంది. ఒకప్పుడు సంరక్షకురాలిగా, ఇప్పుడు సహ వ్యవస్థాపకురాలిగా సౌమిత ప్రతి అడుగులో అమిత పాత్ర ఎంతో ఉంది. సౌమిత తండ్రి, అక్క కూడా మార్కెటింగ్, డిస్ట్రిబ్యూటింగ్ వంటి పనుల్లో నిమగ్నమవుతున్నారు.

21 వేల రూపాయలతో మొదలుపెట్టిన ఈ ప్రయాణంలో ఏడాదికి రూ.13 కోట్ల టర్నోవర్ సాధించే స్థాయికి చేరారు సౌమిత. అయితే ఎంత సంపాదించారు? అని అడగడం కంటే, ఎంతమందిని సంతోషపెట్టారు? అని తెలుసుకోవడమే సౌమిత చేస్తున్న ప్రయత్నానికి నిజమైన గుర్తింపు. తన ప్రయత్నం గురించి, తను పడ్డ బాధ గురించి, బట్టల ఉత్పత్తుల గురించి సోషల్‌మీడియాలో తన అనుభవాలను పంచుకుంటున్నప్పుడు ఎంతోమంది చెప్పిన విషయాలే సౌమితని మరింత ఉత్సాహంగా ముందుకు నడిపిస్తున్నాయి. ఆ పరిస్థితులని సౌమిత ఇలా చెబుతోంది.

'ఎంతోమంది పెద్దవారు, అనారోగ్య బాధితులు, వైకల్యం గల వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిసింది. అప్పుడే అప్పటి వరకు నాకోసమే డిజైన్ చేసుకుంటున్న దుస్తులని, వాళ్ల కోసం కూడా సిద్ధం చేయాలన్న ఆలోచన వచ్చింది. 2020 నుండి 'జెనికా' బ్రాండ్‌తో దుస్తులు తయారు చేస్తున్నాను. నా ప్రయత్నానికి స్వచ్ఛంద సంస్థల ద్వారా ఎంతోమంది విరాళాలు అందించారు. ప్రభుత్వ సాయం కూడా అందింది. అందుకే నేను సాధించిన విజయం నా ఒక్కదానికే ఆపాదిస్తే నేను ఒప్పుకోను. ఇది సమిష్టి విజయం. ఎంతోమంది చేయూతతో దక్కిన గౌరవం' అంటున్నారు సౌమిత.

ఈ దుస్తులు ఉపయోగిస్తున్న ఏడేళ్ల బాబు గురించి వాళ్ల అమ్మ పంచుకున్న అనుభవాన్ని అమిత ఇలా చెబుతున్నారు. 'వాష్ రూమ్ ఉపయోగించడానికి సౌకర్యవంతంగా లేని బట్టలు ధరించి మా బాబు స్కూలుకి వెళ్లనని మారాం చేసేవాడు. కాని, 'జెనికా' దుస్తులు ధరిస్తున్నప్పటి నుండి వాడు స్కూలుకే కాదు, మ్యూజియం, జూ వంటి బహిరంగ ప్రదేశాలకు వెళ్లడానికి కూడా ఇష్టపడుతున్నాడు. ఇప్పుడు వాడు ఎంతో సంతోషంగా, ఆనందంగా ఉంటున్నాడు' అని ఆ తల్లి మాతో పంచుకున్న అనుభవం మాకు ఎంతో తృప్తినిచ్చింది అంటున్నారు.

సౌమిత కూడా ఓ అనుభవాన్ని పంచుకున్నారు. 'ఒకసారి ఒక కస్టమర్ చెప్పినట్లు మేము తయారుచేయలేకపోయాం. అప్పుడు తను మమ్మల్ని కలిశారు. 'ఇద్దరం కలిసి డిజైన్ చేద్దాం' అని మాతో పాటు తను కూడా పనిచేశారు. చివరికి తనకి నచ్చిన ఉత్పత్తిని తయారుచేసాం. ఇలాంటి అనుభవాలు ఎన్నో ఉన్నాయి. లాభాలకి మించిన ఆనందాన్ని ఇవి ఇస్తున్నాయి' అంటున్న సౌమిత, దుస్తుల తయారీ కేంద్రాల్లో కూడా సాధికారత ఉండేలా చూసుకుంటున్నారు. ఒంటరి మహిళలు, వైకల్యబాధిత పిల్లలు ఉన్న మహిళలను దుస్తుల తయారీలో భాగం చేసుకున్నారు.

వైకల్య బాధితుల కోసం, వారు గౌరవంగా జీవించడం కోసం సౌమిత చేసిన ప్రయత్నం అభినందించతగ్గది. అందుకే దుస్తులు.. శరీరాన్ని కప్పివుంచడానికే కాదు, ఆత్మవిశ్వాసం, గౌరవం, స్వాతంత్ర్యానికి చిహ్నాలు.

'ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్'పై నష్టపరిహారం కేసు

మాజీ నార్కోటిక్స్ ఆఫీసర్ సమీర్ వాంఖడే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ 'ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్'తో పాటు షారూక్ ఖాన్‌పై ఆయన పరువు నష్టం కేసు వేశారు. ఆర్యన్ ఖాన్ డైరెక్ట్ చేసిన వెబ్‌సిరీస్‌లో నార్కోటిక్స్ ఆఫీసర్ పాత్రను తప్పుగా చూపించినట్లు ఆయన ఆరోపించారు. షారూక్‌తో పాటు రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ నుంచి వాంఖడే రెండు కోట్ల రూపాయల నష్టపరిహారాన్ని కోరాడు. తనకు వచ్చే నష్టపరిహారాన్ని 'టాటా మెమోరియల్ క్యాన్సర్' ఆస్పత్రికి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆ వెబ్ సిరీస్‌లో యాంటీ డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలను నెగటివ్ పాత్రలో చూపించినట్లు వాంఖడే ఆరోపించారు. ప్రజా వ్యవస్థలపై విశ్వాసం కోల్పోయే రీతిలో ఆ సిరీస్ ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సిరీస్‌లో ఓ క్యారెక్టర్‌ను సమీర్ వాంఖడే ప్రేరణతో తీశారు. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి ఈ వెబ్‌సిరీస్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. సమీర్ వాంఖడే గౌరవానికి భంగం కలిగించే రీతిలో కావాలనే పాత్రను సృష్టించారని వాంఖడే తన స్టేట్మెంట్‌లో తెలిపారు. సమీర్ వాంఖడే, ఆర్యన్ ఖాన్‌కు చెందిన కేసు ప్రస్తుతం ముంబై హైకోర్టులో ఉందని వాంఖడే వాంగ్మూలం ద్వారా తెలిసింది. 2021, అక్టోబర్ 3వ తేదీన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆర్యన్ ఖాన్, అయాజ్ మర్చెంట్, మున్మున్ దమేచాను డ్రగ్స్ కేసులో అరెస్టు చేసింది. నిషేధిత డ్రగ్స్‌ను కలిగి ఉన్నట్లు, అమ్ముతున్నట్లు కేసు బుక్ చేశారు. ఓ క్రూయిజ్ షిప్‌ను రెయిడ్ చేసిన తర్వాత ఆ షిప్‌లో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో 20 మందిని అరెస్టు చేశారు. ఆ కేసు దర్యాప్తును సమీర్ వాంఖడే చూశారు. ఆర్యన్ ఖాన్ 25 రోజుల పాటు జైలుశిక్ష అనుభవించాడు. ఆ తర్వాత బెయిల్ దొరికింది. 2022, మే నెలలో ఆర్యన్ ఖాన్‌పై ఉన్న కేసుల్ని కొట్టిపారేశారు. నార్కోటిక్స్ ఆఫీసర్ వాంఖడేను బ్లాక్‌మెయిల్ ఆరోపణల కింద విధుల నుంచి తొలగించారు.

2026లో 'వడ చెన్నై 2'

ధనుష్-వెట్రిమారన్ కాంబినేషన్‌లో 2018లో తెరకెక్కిన చిత్రం 'వడ చెన్నై'. ఈ చిత్రానికి సీక్వెల్ త్వరలో రాబోతోంది. ప్రస్తుతం వెట్రిమారన్ శింబుతో సినిమా చేస్తున్నారు. ఈ చిత్రం పూర్తవగానే 'వడ చెన్నై 2'ను సెట్స్‌పైకి తీసుకెళ్లనున్నట్టు వెట్రిమారన్ గతంలో చెప్పారు.

తాజాగా ధనుష్ ఈ సినిమా గురించి ఓ ప్రకటన చేశారు. 'వడ చెన్నై 2' షూటింగ్ 2026లో మొదలవుతుంది. ఈ మూవీని 2027లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామ'ని ఆయన చెప్పారు. 'వడ చెన్నై' ఫస్ట్ పార్టులో అండ్రియా, అమీర్, కిశోర్, సముద్రఖని, ఐశ్వర్య రాజేశ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ డైరెక్టర్.

'ది గేమ్ : యు నెవర్ ప్లే అలోన్' ట్రైలర్ విడుదల

తనకు ఎదురైన సవాళ్లను మహిళా గేమ్ డెవలపర్ ఎలా అధిగమించిందన్న పాయింట్‌తో 'ది గేమ్ : యు నెవర్ ప్లే అలోన్' అనే వెబ్ సిరీస్ తెరకెక్కింది. శ్రద్ధా శ్రీనాథ్ ఇందులో ప్రధానపాత్రలో నటించారు. కావ్య అనే పాత్రలో ఆమె కనిపించనున్నారు. రాజేష్ ఎం సెల్వ ఈ సిరీస్‌కి దర్శకత్వం వహించారు. అక్టోబర్ 2 నుండి నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. తాజాగా ఈ సిరీస్ ట్రైలర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది.

కోర్టుని ఆశ్రయించిన నాగార్జున

'**కొం**త మంది తన ఫొటో, పేరును వాడుకుంటున్నారని.. తన అనుమతి లేకుండా తన పేరు గాని, ఫొటోలు గాని వాడకుండా ఆదేశాలు ఇవ్వాల'ని నాగార్జున ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. సినీ నటుల అనుమతి లేకుండా వారి పేరును వాడుకోవద్దని గతంలో ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. పిటిషన్‌లో నాగార్జున పేర్కొన్న ప్రకారం, అనధికారికంగా అతని పేరుతో అనేక వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ప్రచారం అవుతున్నాయి. అలాగే, అతని లైక్నెస్‌తో ఏఐ ఆధారంగా వీడియోలు, కంటెంట్ రూపొందించడం, అనధికారిక వాణిజ్య ప్రకటనల్లో ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవలి సందర్భాలలో బాలీవుడ్ నటులు ఐశ్వర్య రాయ్ బచ్చన్, అభిషేక్ బచ్చన్‌లకు కూడా వ్యక్తిత్వ హక్కుల రక్షణ కోసం కోర్టుని ఆశ్రయించారు.

టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్

- కరుణ్ నాయర్‌పై వేటు.. పడిక్కల్‌కు చోటు
- వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌కు జట్టు ప్రకటన

ముంబయి: వెస్టిండీస్‌తో స్వదేశంలో జరిగే టెస్టు సిరీస్‌కు భారత జట్టును ప్రకటించారు. ఇంగ్లండ్ పర్యటనకు ఎంపికైన అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్‌పై వేటు వేసిన సెలెక్షన్ కమిటీ.. దేవదత్ పడిక్కల్‌కు చోటు కల్పించింది. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలెక్షన్ కమిటీ.. ఇండియా-ఎ తరపున ఆస్ట్రేలియా-ఎపై రాణిస్తున్న పడిక్కల్ ఎంపిక సరైన నిర్ణయమేనని పేర్కొన్నాడు. 'ఇంగ్లండ్ పర్యటనలో కరుణ్ నాయర్ నుంచి మేము చాలా ఆశించాం. కానీ, అతడు మా నమ్మకాన్ని వమ్ము చేశాడు. అందుకే.. వెస్టిండీస్ సిరీస్‌కు పడిక్కల్‌ను తీసుకున్నాం. ఆస్ట్రేలియా-ఎపై పడిక్కల్ సెంచరీతో చెలరేగాడు. సో.. నాయర్ కంటే ప్రస్తుతం అతడే మాకు మంచి ఛాయిస్ అనిపించాడు. ఇక జట్టులోని వాళ్లకు 15-20మ్యాచ్‌లు ఆడే అవకాశమిస్తాం. అప్పటికీ వాళ్లు రాణించకుంటే వేటు వేయడానికి ఆలోచించం' అని అగార్కర్ వెల్లడించాడు. ఓపెనర్‌గా అభిమన్యు ఈశ్వరన్‌ను తీసుకోకపోవడంపై కూడా చీఫ్ సెలెక్టర్ స్పష్టత నిచ్చాడు. ఓపెనింగ్ కోటాలో యశస్వీ జైస్వాల్, కెఎల్ రాహుల్ జోడి రాణిస్తున్నందున మూడో ఓపెనర్ అవసరం లేదని అగార్కర్ తెలిపాడు. ఒకవేళ ఇద్దరిలో ఎవరైనా గాయపడితే అప్పుడు ఈశ్వరన్ గురించి ఆలోచిస్తామన్నాడు. ఇక షమీని ఎంపిక చేయడంపై స్పందిస్తూ.. అతడు గత మూడేళ్లలో పెద్దగా క్రికెట్ ఆడింది లేదని, అందుకే పక్కన పెట్టేశామన్నాడు. డబ్ల్యూటిసి 2025-26లో భారత జట్టు స్వదేశంలో తొలి సిరీస్ ఆడనుంది. వెస్టిండీస్‌తో అక్టోబర్ 2న తొలి టెస్టు, అక్టోబర్ 10న రెండో టెస్టు ఆడనుంది.

భారత జట్టు : శుభ్‌మన్(కెప్టెన్), జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, పడిక్కల్, ధృవ్ జురెల్(వికెట్ కీపర్), జడేజా(వైస్ కెప్టెన్), సుందర్, బుమ్రా, అక్షర్, నితీశ్ రెడ్డి, జగదీశన్, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, కుల్దీప్.

ఫైనల్‌కు పాకిస్తాన్

- స్వల్ప ఛేదనలో తడబడ్డ బంగ్లా
- 11పరుగుల తేడాతో గెలుపు
- 28న భారత్, పాక్ జట్ల మధ్య టైటిల్ పోరు

దుబాయ్: ఆసియా కప్ క్రికెట్ టోర్నీ ఫైనల్లోకి పాకిస్తాన్ జట్టు దూసుకొచ్చింది. గురువారం జరిగిన సూపర్-4 కీలక మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు 11 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌పై సంచలన విజయం సాధించింది. తొలుత బంగ్లా బౌలర్లు సమిష్టిగా రాణించడంతో పాక్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 135 పరుగులే చేసింది. ఆ స్వల్ప లక్ష్యాన్ని కాపాడుకుంటూ బంగ్లాదేశ్‌ను నిర్ణీత ఓవర్లు ముగిసేసరికి 9వికెట్లు నష్టానికి 124పరుగులకే కట్టడి చేసింది. పాకిస్తాన్ బౌలర్లు షాహిన్ షా(3/17), రవూఫ్(3/33), అయూబ్ (2/16) సమిష్టిగా రాణించి జట్టును గెలిపించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ షాహిన్ షా అఫ్రిదికి లభించింది. ఆదివారం జరిగే ఫైనల్లో భారత్, పాకిస్తాన్ జట్లు తలపడనున్నాయి. భారత, శ్రీలంక జట్ల మధ్య నామమాత్రపు లీగ్ మ్యాచ్ శుక్రవారం జరగనుంది.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్‌ను బంగ్లాదేశ్ బౌలర్లు కట్టడి చేశారు. స్పిన్నర్ రిషద్ హొసేన్(2/18), పేసర్ తస్కిన్ అహ్మద్(3/28)ల విజృంభణతో పాక్ బ్యాటర్లు వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. దీంతో పాక్ జట్టు పవర్ ప్లే 6 ఓవర్లలో 27 పరుగులే చేసింది. 49 పరుగులకే సగం వికెట్లు కోల్పోయిన జట్టును మొహమ్మద్ హారిస్(31), నవాజ్ (25) ఆదుకున్నారు. వీరిద్దరి కీలక ఇన్నింగ్స్‌తో కోలుకున్న పాక్ నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 135 పరుగులు చేసింది. తస్కిన్ తొలి ఓవర్లోనే ఓపెనర్ ఫర్హాన్(4)ను ఔట్ చేసి వికెట్ల వేటకు తెరతీశాడు. ఆ తర్వాత హసన్ వేసిన ఓవర్లో సయీం ఆయూబ్ డకౌట్‌గా ఔటయ్యాడు. దాంతో.. ఆ జట్టు పవర్ ప్లేలో 2 వికెట్ల నష్టానికి 27 పరుగులు చేసింది. కెప్టెన్ సల్మాన్ అఘా(19)తో కలిసి జట్టును ఆదుకోవాలనుకున్న ఫఖర్ జమాన్(13)ను రిషద్ హొసేన్ ఔట్ చేసి పాకిస్థాన్‌ను మరింత కష్టాల్లోకి నెట్టాడు. 49కే సగం వికెట్లు కోల్పోయిన దశలో అఫ్రిది(19) రెండు సిక్సర్లతో జట్టు స్కోర్ వేగం అందుకుంది. అయితే.. తస్కిన్ ఓవర్లో మరో పెద్ద షాట్‌కు ఆడి టైమింగ్ కుదరక కీపర్ అలీ చేతికి దొరికాడు. దాంతో, ఆరో వికెట్ 38 రన్స్ భాగస్వామ్యానికి తెరపడింది. అనంతరం మొహమ్మద్ హ్యారిస్(31), నవాజ్(25)లు చకచకా డబుల్స్ తీస్తూ.. వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలతో స్కోర్ వంద దాటించారు. కానీ.. హసన్ రిటర్న్ క్యాచ్‌తో హ్యారిస్‌ను వెనక్కి పంపాడు. ఆ తర్వాత లోయర్ ఆర్డర్లో ఫర్హాన్(14) ఒక్కడే రాణించడంతో పాక్ 135కు పరిమితమైంది. బంగ్లాదేశ్ బౌలర్లు తస్కిన్‌కు మూడు, మెహిదీ మసన్‌కు రెండు వికెట్లు దక్కాయి.

స్కోర్‌బోర్డు (సంక్షిప్తంగా)..

పాకిస్తాన్ : 135/8 (20 ఓవర్లలో)
హ్యారీస్ 31, నవాజ్ 25; తస్కిన్ అహ్మద్ (3/28), రిషాద్ హొసైన్ (2/18)
బంగ్లాదేశ్ : 124/9 (20 ఓవర్లలో)
షమీమ్ హొసైన్ 30, సైఫ్ హసన్ 18
షాహిన్ షా (3/17), రవూఫ్ (3/33)

రెండో అనధికారిక టెస్ట్‌లో ఇండియా-ఎ ఓటమి

- సిరీస్ 1-0తో ఆస్ట్రేలియా-ఎ గెలుపు



అహ్మదాబాద్: రెండో, చివరి అనధికారిక టెస్ట్‌లో ఆస్ట్రేలియా-ఎ విజయం సాధించింది. నరేంద్ర మోడీ స్టేడియంలో చివరి రోజైన ఇండియా-ఎ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 229పరుగులకు ఆలౌటైంది. దీంతో ఆస్ట్రేలియా ముందు కేవలం 169పరుగుల లక్ష్యాన్ని మాత్రమే ఉంచగల్గింది. అనంతరం ఆస్ట్రేలియా-ఎ 47.5ఓవర్లలో 4వికెట్లు కోల్పోయి 169పరుగులు చేసి గెలిచింది. ఇండియా-ఎ జట్టులో ధృవ్ జురెల్(68), నితీశ్ రెడ్డి(38), తనుష్ కోటియన్(44), ప్రసిధ్ కృష్ణ(29) బ్యాటింగ్‌లో రాణించారు. ఆసీస్ బౌలర్లు రొచ్చికొల్లికి నాలుగు, వెబ్‌స్టర్‌కు మూడు, ఆండ్రూకు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం ఆస్ట్రేలియా జట్టు ఓపెనర్, కెప్టెన్ స్వీనే(25) రాణించినా.. హ్యారీస్(0), బెన్‌క్రాఫ్(0) నిరాశపరిచారు. ఆ తర్వాత కోన్‌స్టస్(73నాటౌట్) అజేయంగా క్రీజ్‌లో నిలిచి మ్యాచ్‌ను ముగించాడు.

డేవిస్(21), వెబ్‌స్టర్(46నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించారు. ప్రసిధ్ కృష్ణకు రెండు, ముఖేష్ కుమార్, తనుష్ కోటియన్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఇరుజట్ల మధ్య జరిగిన తొలి అనధికారిక టెస్ట్ డ్రా అయిన సంగతి తెలిసిందే.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68